షాడో!

18/-



MB PUBLICATIONS

మధుబాబు

గొంతులోకి పోయిన రమ్ గుండెల్ని మండిస్తూ, వెచ్చటి అనుభూతిని వంటినిండా వ్యాపింపచేస్తుండగా ఆ పిల్ల చేతుల్లోని ఉడెన్ ట్రే వంక చూశాడు షాడో.

కరాచీ పట్టణంలో తయారయ్యే చీప్ సిగరెట్ పేపర్‌ని, ఆలీబందర్ పట్టణం చుట్టుపట్ల పండించబడే మధ్యరకపు టుబాకోని కలిపి సాధ్యమయినంత అందంగా తయారు చేసిన హెండ్ మేడ్ సిగరెట్లు వున్నాయి ఆ ట్రేలో. ఆర్డినరీ కార్డ్ బోర్డ్‌తో ప్రిపేర్ చేసిన ఖాళీ పెట్టెలు కూడా దొంతర్లు దొంతర్లుగా పేర్చి వున్నాయి.

ఊరు పేరు లేని ఆస్కార్స్‌ని ఉపయోగిస్తే, నోరంతా ఖరాబు అవటమే కాకుండా లేనిపోని ఇబ్బందులు ఇంకేమైనా ఎదురవుతాయేమోనన్న అనుమానంతో తల అర్థం తిప్పాడు షాడో. అవతలికి వెళ్ళిపొమ్మని సైగ చేశాడు.

"చీకటి పడిన దగ్గర్నుంచి రాత్రి పది గంటల దాకా ఇక్కడ సిగరెట్లు అమ్ముకున్నందుకు నాలుగు పాకెట్ల ఖరీదును అడ్డె కింద ఈ రెస్టారెంట్ యజమానికి ఇచ్చుకోవాలి. వచ్చి రెండు గంటలయినా ఒక్క సిగరెట్ కూడా అమ్ముడు కాలేదు. దయ చేసి ఒక్క పెట్టె తీసుకొండి సాబ్..." అవతలికి పోయే ప్రయత్నం చేయకుండా అలాగే నిలబడి దీనంగా అడిగిందా పిల్ల.

ఆలీబందర్ పట్టణంలోకి అడుగు పెట్టీ పెట్టగానే ఖరీదు చేసిన కాస్ట్లీ సిగరెట్ పాకెట్‌నొకదాన్ని పాంటు జేబులో నుంచి బయటికి తీసి ఆ పిల్లకు చూపించాడు షాడో.

దీనంగా చూడటం మానుకొని, అతనికి అర్థం కాని ఏదో ఒక భాషలో నోటికి వచ్చిన తిట్లన్నిటినీ తిడుతూ విసురుగా వెళ్ళిపోవాలామె-అతని లెక్క ప్రకారం. అక్కడికి ఆరడుగుల

దూరంలోని ఓపెన్ విండో దగ్గరికి పోయి ఖాంద్రించి ఉమ్మేయాలి.

అటువంటి పనులు ఏవీ చేయలేదా పిల్ల. ఉలికి పడ్డున్న కన్నీటిని అణుచుకోవటానికి విశ్వప్రయత్నం చేస్తూ, అప్పుడే వచ్చిన ఇంకో కస్టమర్ దగ్గరికి పోయింది.

రమ్ బాటిల్‌లో నుంచి మరో రెండు చుక్కలు పుచ్చుకుని సిగరెట్ వెలిగించుకున్నాడు షాడో. పాగను గుండెల నిండా పీల్చుకొంటూ, చుట్టూవున్న కస్టమర్స్‌ని పరిశీలించటంలో మునిగి పోయాడు.

నీతిగా నిజాయితీగా సంపాదించుకున్న సొమ్మును ఖర్చు చేయటానికి వచ్చిన వాళ్ళు ఒక్కళ్ళు కూడా కనిపించటం లేదక్కడ.

కన్ను మలిపితే చాలు, కట్టుకున్న బట్టల్ని సైతం మటుమాయం చేయగల మోసగాళ్ళు, ఎటువంటి జేబులనైనా క్షణంలో కత్తిరించి పారేయగల పిక్‌పాకెటర్స్, టన్నులకు టన్నులు బరువుండే బాంక్ వాల్టుల్ని కూడా చిటికెలో ఓపెన్ చేసే ఘరానా నైట్ వాకర్స్ ఎందరో గుమికూడి వున్నారక్కడ.

వారిలో ఒకడిగా నటిస్తూ, వారెవరికీ అనుమానం రాకుండా సంచరిస్తూ వుంటాడు ఇండియన్ స్పెషల్ బ్రాంచి ఏజెంట్ దేవధర్. డబ్బు కోసం ఎటువంటి దురాగతాన్నయినా చేయగల రౌడీ మాదిరి పోజు ఇస్తూ వుంటాడు.

అతన్ని కలుసుకోవాలి తను... అతనితో మాట్లాడాలి... ఎలా??

"మిమ్మల్ని ఈ చుట్టుపట్ల ఎక్కడా చూసిన జ్ఞాపకం లేదు... పొరుగూరి నుంచి వచ్చారా సాబ్?"

పది నిముషాల తరువాత మరోసారి షాడో దగ్గరికి వస్తూ అడిగాడు వెయిటర్.

రమ్ బాటిల్‌ని చేతుల్లోకి తీసుకుంటూ తల ఊపాడు షాడో.

కలియచూశాడు కజూరీభాన్. రెస్టారెంట్ యజమాని స్వయంగా ఇవతలికి జరిపి పట్టుకున్న కుర్చీలో కూర్చోబోతుండగా అతని దృష్టిలో పడింది దూరంగా ఒక గోడకు ఆనుకుని నిలుచున్న సిగరెట్స్ పాప.

కారణం ఏదీ లేకుండానే, నోటిలోని సిగార్‌ని క్రింద పడవేసి పెద్దగా నవ్వారు కజూరీభాన్. రెండు చేతుల్నీ ముందుకు చాచి ఆ పిల్లను తన దగ్గరికి ఆహ్వానించారు. ఛెంగున ఒక గెంతు వేసి అతని దగ్గిరికిపరిగెత్తాలి సిగరెట్స్ పాప--పాడో అంచనా ప్రకారం. తన ట్రేలో వున్న సిగరెట్స్ నన్నిటినీ ఖాళీ పాకెట్లతో సహా అతనికి, అతని ఫ్రెండ్స్‌కి అంటగట్టాలి.

రెండు క్షణాలు కాదు - రెండు నిముషాలు గడిచినా ఆ పిల్ల అడుగు ముందుకు వేయకపోయేసరికి ఒకింత ఆశ్చర్యానికి గురైనాడతను.

"వట్టాట్టి మాటలే తప్ప వీడు ఆ సిగరెట్లను తీసుకోడు సాబ్... అందరూ చూస్తుండగా ఆ పిల్లను వేడిపించటం వీడికి మహా ఇష్టం. ఆ పిల్ల ఏడ్చి రాగాలు తీస్తుంటే చూసి సంతోషించటం వీడి హాబీ..." నిలుచున్న చోటినించి వెనక్కి వెనక్కి జరుగుతున్న సిగరెట్స్ పాప వంక జాలిగా చూస్తూ అసలు విషయాన్ని పాడోకి వెల్లడించాడు వెయిటర్.

అతని మాటలు పూర్తి అవుతూ వుండగానే రెస్టారెంట్ యజమానికి సైగ చేశాడు కజూరీ భాన్. "చుట్టలు కాల్చి కాల్చి వాళ్ళ నోరు చెడిపోయింది. ఆ పిల్లను పిలిచి ఒక సిగరెట్ పాకెట్ తీసుకో..." అని ఆర్డర్ జారీ చేశాడు.

"కజూరీభాన్ సాబ్ అంతటివాడు సిగరెట్లు కావాలని

అడుగుతుంటే గోడని వదిలి ముందుకు రాలేవా? వస్తావా రావా?" కనుబొమలు ముడివేసి చూస్తూ కోపంగా ఆ పిల్లని పిలిచాడు రెస్టారెంట్ యజమాని.

బేలగా చూస్తూ ముందుకు కదిలిందా పిల్ల. అల్లంత దూరంలో నిలబడి ఒక పాకెట్‌ని కజూరీభాన్ వైపు చాచింది.

కంటికి కనిపించనంత వేగంతో కదిలాయి అతని చేతులు. ఆ పిల్ల చేతిని వడిసి పట్టుకుని ముందుకు లాగాయి.

ఎడమ చేతి మీద బాలెన్స్ చేసి వుంచిన ఉడెన్ ట్రే గాలిలోకి ఎగిరి, అందులోని సిగరెట్స్ అన్నీ చెల్లా చెదరు అయిపోతున్నా లెక్క చేయకుండా, ముక్కును గట్టిగా ఎగ బీల్చింది సిగరెట్స్ పాప. ఎడమ చేతినే పైకెత్తి పెడిమని కొట్టింది అతని చెంపమీద.

వెర్రిగా అరిచాడు కజూరీభాన్. విసురుగా లేచి నిలబడ్డాడు కుర్చీలోనుంచి.

"వరనం కాస్తా విరసమై పరిస్థితి పరమ ఛండాలంగా మారిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. బిల్లు డబ్బులు నాకు ఇచ్చేసి వెనుక గుమ్మం గుండా మీరు వెళ్ళిపండి సాబ్. కావాలంటే కాస్సేపు ఆగి, ఆ తరువాత రావచ్చు... అర్జంటుగా వెళ్ళిపండి..." చటుక్కున పాడో భుజం తట్టి సలహా ఇచ్చాడు వెయిటర్.

అతని సలహాను ఆచరణలో పెట్టటమే మంచి దనిపించింది పాడోకి.

తను వచ్చింది అక్కడి గొడవల్లో తల దూర్చటానికి గాని, ఆ అపహ్యకర పరిస్థితుల్లో ఇన్‌వాల్వ్ అవటానికిగాని కాదు.

టేబిల్ మీద వున్న రమ్ బాటిల్‌ని ఎడమ చేతిలోకి తీసుకుని,

కాళ్ళను మరింత బలంగా పట్టుకుంటూ పాదో ముఖంలోకి చూసి బావురుమన్నదా పిల్ల.

తనను తాను మరిచిపోయాడు పాదో.

తనెందుకు అక్కడికి వచ్చాడో మరిచిపోయాడు. ఎడమ చేతిలోనే వున్న రమ్ బాటిల్‌ని గిర్రున గాలిలోకి తిప్పి, పెడీమని కొట్టాడు కజూరీఖాన్ తలమీద.

భళ్ళున శబ్దం చేస్తూ పగిలి పోయింది బాటిల్.

అంగుళం లోతున, అరంగుళాల పొడుగున ప్రత్యక్షం అయింది అతని తల మీద పెద్ద గాయం. ఎర్రటి రక్తం వెల్లువలా బయటికి వచ్చి అతని ముఖాన్ని, దుస్తుల్ని మలిన పరచటం మొదలు పెట్టింది.

గావురుమని అరిచి సిగరెట్స్ పావని పదిలేశాడతను. ఎడమ చేత్తో తలను అదుముకుంటూ, కుడి చేత్తో బయటికి లాగాడు తొమ్మిది అంగుళాల పొడవుండే కరాచీ పేష్కబ్‌ని.

తన పాదాల్ని బలంగా వాటేసుకుని వున్న సిగరెట్స్ పావ భుజాలు తట్టి వెనక్కి నెట్టేశాడు పాదో.

"పారిపో బేబీ...పారిపోయి ప్రాణాలు దక్కించుకో..." అని హెచ్చరిస్తూ కజూరీఖాన్ ఎటాక్‌ని ఎదుర్కోవటానికి సిద్ధమయ్యాడు.

"నీ అంతు చూస్తాను...నిన్ను నరికి ముక్కలు చేస్తాను..." దారుణమైన ఆగ్రహంతో కంపించి పోతూ అరిచాడు కజూరీఖాన్. అరుస్తూనే పాదో మీదికి లంఘించాడు.

నిలుచున్న చోటినించి ఒక్క అంగుళం కూడా వెనక్కి జర్గలేదు పాదో తన గుండెల మీదికి రాబోయిన ఆ

మారణాయుధాన్ని కుడిచేత్తో పక్కకి నెట్టాడు. శరీరంలోని శక్తినంతా ఎడమ చేతిలోకి ప్రతిక్షేపించుకుంటూ ప్రయోగించాడు భయంకరమైన పంచ్ నొకదాన్ని.

రెండున్నర టన్నుల బరువుండే కొండరాయి ఏదో వచ్చి ముఖానికి తగిలినట్టు గావురుమన్నాడు కజూరీఖాన్. తల మీది గాయాన్ని మరిచిపోయి, ముఖాన్ని చేతులతో అదుముకుంటూ వెనక్కిపడిపోయాడు.

పైకి లేచి మరోసారి ఎటాక్ చేసే అవకాశాన్ని అతనికి ఇవ్వలేదు పాదో. అతనితోపాటు కదిలి కుడి పాదాన్ని గాలిలోకి ఎత్తాడు. పక్కటెముకలు విరిగిపోయేటట్లు ఒకదానివెనుక మరొకటిగా మూడు కిక్‌లు ఇచ్చి, చుట్టూ చూశాడు.

కన్నుమూసి కన్ను తెరచేటంతలో జరిగిపోయిన ఆ సంఘటనను అర్థం చేసుకోలేక అయోమయంగా చూస్తున్నారు కజూరీఖాన్ స్నేహితులు. ధైర్యాలు దిగజారి వారందరూ తలలు పంచుకుంటే ఏగొడవా వుండదు. ఆవేశం అతిశయించి పార్టీగా రియాక్ట్ అయితే మాత్రం--

ఆ మాట పాదో మనసులో మెదలుతూ వుండగానే పార్టీగా రియాక్ట్ అవనే అయ్యారు వాళ్ళు.

ఎవరికీ కనిపించకుండా తమ దుస్తుల్లో దాచుకున్న సైకిల్ చైన్లను, బార్ రాడ్స్‌ని, ఒకటి రెండుగంత్ర గొడ్డళ్ళని బయటికి తీస్తూ వచ్చి పాదోని కమ్ముకున్నారు.

వెల్లికిలా పడిపోయి గిలగిలా కొట్టుకుంటున్నాడు కజూరీఖాన్. పైకి లేచేందుకు శక్తి చాలకపోవడంతో దెబ్బతిన్న పెద్ద పులిలా గాండ్రిస్తున్నాడు. అత... పక్కటెముకలు విరిగిపోయేటట్లు మరో

పట్టణంలో అతి పెద్దదని పేరుపొందిన త్రీటవున్ స్లమ్ ఏరియాను చేరుకున్నాడు.

2

ముంచుకు వస్తున్న నిద్రను దూరం చేసుకోవటానికి, విసురుగా వళ్ళు విరుచుకుంటూ కూర్చున్న చోటినించి లేచాడు బాల్బన్‌మియా. ఇవ్వాళో రేపో పగిలిపోవటానికి సిద్ధంగా వున్న పాత కుండలోనుంచి ఒక గ్లాసు నీటిని తీసుకుని ముఖం కడుక్కున్నాడు. అరగ్లాసు నీటిని పుక్కిలించి ఉమ్మేశాడు.

అంతలోనే అయింది అటుగా ఎవరో వస్తున్న అలికిడి.

"రండి బాబూ రండి...రండి..." తను కూర్చునే స్థలంలోకి ఒక్క గంతువేసి గొంతును విప్పాడతను.

పెద్ద పెద్ద అడుగులు వేస్తూ వచ్చారు త్రీటవున్ ఏరియా పౌరులు ఇద్దరు.

"వేడి వేడి పకోడీలున్నాయి. వెచ్చటి చాయ్ నీళ్ళున్నాయి...రండి సార్...రండి..." రాగయుక్తంగా వారిని ఆహ్వానించాడు బాల్బన్‌మియా.

"వాలుగు కాలాలపాటు బ్రతికి వుండాలని అనుకుంటున్నాము మేము...నీ దగ్గర పకోడీలు తిని, నీ నీళ్ళ చాయ్ తాగితే రేపిపాటికి ఖతమ్ అయిపోతాం" అతని వంక, అతని ముందున్న పకోడీల పళ్ళెం వంక అసహ్యంగా చూస్తూ అన్నారు. వాళ్ళు అక్కడ ఆగకుండా ముందుకు వెళ్ళిపోయారు.

వాళ్ళని, వాళ్ళని కన్న వాళ్ళని, వాళ్ళు కాపురముంటున్న

త్రీటవున్ ఏరియాని నోటికి వచ్చిన ఘాటయిన పదాలతో ఇష్టం వచ్చినట్టు దుమ్మెత్తి పోశాడు బాల్బన్‌మియా.

అరిచి అరిచి గొంతు ఎండుకు పోయినట్టు అనిపించటంతో మరోసారి నీళ్ళకుండ దగ్గరికి బయలు దేరబోతుండగా కనిపించాడతనికి ఆ యువకుడు.

ఎప్పుడు వచ్చాడోగాని, నీళ్ళకుండకు వాలుగు అడుగుల దూరంలో వుండే రాతి చప్టామీద కూర్చుని సిగరెట్ వెలిగించుకుంటున్నాడు.

ఆ చుట్టుపట్ల అరఫర్లాంగు వరకూ చీమ చిటుక్కుమన్నా చటుక్కున కనిపెట్టేయగల తను అతని రాకను గమనించలేకపోయినందుకు అమితంగా ఆశ్చర్యపడ్డాడు బాల్బన్‌మియా.

"ఎవరు బాబూ నువ్వు? ఏం కావాలి నీకు? పకోడీలు కావాలా?" మంచినీళ్ళు తాగే ఆలోచనను వాయిదా వేసేసుకుంటూ మృదువుగా అడిగాడతన్ని.

అనవసరమైన మాటలతో సమయాన్ని వృధా చేయలేదా యువకుడు.

"పకోడీలు వద్దు. పడుకోవటానికి చోటు కావాలి" సిగరెట్ పొగను రింగులు రింగులుగా గాలిలోకి వదులుతూ అన్నాడు.

పెట్రోమాక్స్ లైటు మాదిరి గప్పున వెలిగింది బాల్బన్‌మియా వదనం. ఆ విషయం ఆ యువకుడికి తెలియకుండా వెంటనే జాగ్రత్తలు తీసుకున్నాడతను.

అర్ధరాత్రి దాటేవరకు అలాగే కూర్చుని పకోడీలు అమ్మటం అతని వ్యాపారంలో అతి చిన్న భాగం మాత్రమే.

అడిగినంత డబ్బు చెల్లించగలిగితే ఎటువంటి వారికైనా ఒక నీడ చూపించటం అతని స్పెషాలిటీ. రెండో కంటివాడికి తెలియకుండా ఎన్నిరోజులైనా పోషించటం అతని ప్రత్యేకత.

"ముక్కూ మొగం తెలియని వాళ్ళకు చోటు చూపించటం చాలా ఇబ్బందితో కూడుకున్న విషయం. గుట్టు రట్టయితే మీతోపాటు నేను కూడా ఫట్టికొట్టుకు పోవాల్సి వస్తుంది..." బెట్టు చెడకుండా, గట్టిగా కాదని అనకుండా తన మనసులోని మాటను చూచాయగా బయట పెట్టాడతను.

అక్కడికి వచ్చే అనేక మంది మాదిరి బేరాలు ఆడలేదా యువకుడు. మారు మాట్లాడకుండా పాంటు జేబులోనుంచి పెళపెళలాడే కొన్ని నోట్లను వాలుగింటిని తీసి అతని మీదికి విసిరాడు.

పట్టరాని సంతోషంతో పరవశించిపోతూ పకోడీల పళ్ళేరాన్ని, పగిలిపోవటానికి సిద్ధంగా వున్న పాత కుండని, చాయ్ నీళ్ళు పోసివున్న పురాతన కాలపు ఫ్లాస్కుని పట్టుకుని దూరంలోవున్న పెద్ద చెట్ల తోపులోకి దారి తీశాడు బాల్వన్‌మియా. ఒక మర్రిచెట్టుక్రింద నేర్పుగా వేయబడిన గుడిసెవంటి ఈతాకుల కట్టడాన్ని ఆ యువకుడికి చూపించాడు.

"నువ్వు ఇచ్చిన డబ్బు నాలుగు పకోడీలు, రెండు గ్లాసుల చాయ్ నీళ్ళకు. రేపు సాయంత్రం దాకా ఇక్కడ తల దాచుకోడానికి సరిపోతుంది" పళ్ళేరంలోని పకోడీలను ఏరి ఒక కాగితంలో పొట్లం కట్టడానికి సిద్ధం అవుతూ అన్నాడు.

నగం కూడా కాలని సిగరెట్‌ని అవతలకు విసిరి ఇంకో సిగరెట్‌ని వెలిగించుకుంటూ మరో కొన్ని నోటును అతనికి

అందించాడా యువకుడు.

"పది రోజుల క్రితం తయారు చేసిన ఆ పకోడీలను హరాయించుకునే శక్తి నాకు లేదుగాని, కాస్త శుభ్రమైన తిండిని ఏర్పాటుచేయి" అంటూ గుడిసెవంటి ఆ ఈతాకుల కట్టడంలోకి అడుగుపెట్టాడు.

"డబ్బు సంపాదించుకోవటానికి ఎటువంటి పనైనా సరే చేయటానికి సిద్ధపడే ఈ కట్టపామును నమ్మి ఇక్కడ ఆగిపోవటం మంచిదా మిస్టర్ షాడో? శుభ్రమైన తిండిని తీసుకు రావటానికని వెళ్ళి, పోలీసుల్నివెంటబెట్టుకువస్తే ఏం చేస్తావ్?" వెంటనే ఆ యువకుడిని ప్రశ్నించింది అతని అంతరాత్మ.

అప్పుడే వెలిగించుకున్న ఆ సిగరెట్ ఎందుకనో చేదుగా వున్నట్లు అనిపించి అవతలికి విసిరేశాడు షాడో.

అవసీతిలో కూడా ఎంతో కొంత నీతి వుండాలనే మాటను నమ్మే మనిషి ఈ బాల్వన్‌మియా. ఎంతో మంది నేరస్థులు ఎంతోకాలంగా అతని సేవల్ని ఉపయోగించుకుంటున్నారు. ఒకటిరెండు రోజులపాటు అతని సేఫ్ హౌసెస్‌లో తలదాచుకుని తమ దారిన తాము వెళ్ళిపోతూ వుంటారు.

అతని మూలకంగా పోలీసులకు చిక్కిన వాళ్ళు గాని, అతనివల్ల మోసపోయినవాళ్ళుగాని ఇంతవరకూ ఎవరూ లేరని పాకిస్తాన్ అండర్ వరల్డ్‌లో పెద్ద టాక్.

కజూరీఖాన్‌తో తలపట్లు పట్టి స్పెషల్ బ్రాంచి ఏజెంట్ దేవధర్‌ని కలుసుకునే అవకాశాన్ని పోగొట్టుకున్నాడు తను...తిరిగి అతన్ని కంటాక్ట్ చేసేటంత వరకూ ఎక్కడో ఒక చోట తలదాచుకోవాలి కదా! పెద్ద పెద్దహోటళ్ళకు పోయి పది మంది

దృష్టినీ ఆకర్షించటంకంటె బాల్కన్‌మియా దగ్గర మకాం వేయటం మంచిది కదూ!

కట్టడం మధ్యలో పరిచివున్న తుంగచాపమీద పడుకుంటూ తన పరిస్థితిని అంచనా వేసుకుంటున్న షాడో ఆలోచనలు అప్రయత్నంగా ఆరు రోజులు వెనక్కి వెళ్ళిపోయాయి. ఢిల్లీ నగరంలో ప్రధానమంత్రి నివాసం దగ్గర జరిగిన ఒక రహస్య సమావేశపు వివరాలు అతని కనుల ముందు ప్రత్యక్షం కాసాగాయి.

* * * * *

"పాకిస్తాన్ దేశంలో సింధ్ రాష్ట్రంలోని ఫయాజీ కొండలను గురించి ఇక్కడవున్న సి.ఐ.బి. ఆపరేటర్‌కి ఎంతవరకూ తెలుసో కనుక్కోవటం చాలా ముఖ్యం."

ప్రధానమంత్రి నివాసంలోని ఒక ఎయిర్ కండిషన్డ్ మీటింగ్ హాల్లో కూర్చుని సదస్సుగా సంభాషణ ప్రారంభించారు డిఫెన్స్ మినిస్టర్‌గారు.

తనెవరో, తను చేసే పనులు ఎటువంటివో తెలిసికూడా అయన అంత తేలికమాటల్ని ఉపయోగించటాన్ని గమనించి ఇబ్బందిగా కదిలాడు షాడో.

రాజస్థాన్ రాష్ట్రంలో ప్రారంభమై పాకిస్తాన్ దేశంలోకి చొచ్చుకు పోయే థార్ ఎడారి అంచుల మీద వుంటుంది ఆయన చెపుతున్న సింధ్ రాష్ట్రం. ఆ రాష్ట్రానికి మధ్య భాగంలో ఆకాశాన్ని అంటుకునేటంత ఎత్తుగా కనిపిస్తాయి ఫయాజీ కొండలు.

పోలీసుల ఎద్దడిని తట్టుకోవటానికి పిక్కబలం చూపించే నేరస్థులకు భూతల స్వర్గం ఆ ఏరియా. ఫయాజీ గుట్టల్లోకి పారిపోయిన మనిషినీ, పాకుడు పట్టిన నీటిలోని జలగనూ

పట్టుకోవటం అసాధ్యమనే మాట బాగా ప్రచారంలో వుంటుంది సింధ్ రాష్ట్రంలో.

ఎడారి మధ్యలో వుండటంవలనా, ఎత్తయిన ఫయాజీ కొండలు కోటగోడల్లా రక్షణ కల్పిస్తూ వుండటంవలనా, ఆ చుట్టపట్ల సంచరిస్తూ వుంటాడు బంధో అనబడే బందిపోటు.

సాధారణమైన బంది పోటుకాదతను. రక్తం తాగే రాక్షసుడని పేరుపొందిన కసాయి మనిషి.

గ్రామాల మీదపడి దోపిడీలు చేయటం, అడ్డుపడిన వారిని నిలువునా నరికి ఉప్పుపాతర వేయటం అతని హాబీలు. తనను పట్టుకోవటానికి ప్రయత్నించే పోలీస్ ఆఫీసర్లను సజీవంగా మంటల్లోనికి నెట్టి చిత్రహింసలు పెట్టటం అతనికి అలవాటు.

రోజు రోజుకీ అధికమైపోతున్న అతని ఆగడాలను అడ్డుకోవటం ఆర్మినరీ పోలీస్ అధికారులకు అసాధ్యమని గ్రహించి, అటువంటి విషయాల్లో అపరిమితమైన తెగువను చూపించే మిలటరీ కమాండోలను రంగంలోకి దింపింది పాకిస్తాన్ ప్రభుత్వం.

వెంటనే ఎత్తుకు పై ఎత్తు వేశాడు బంధో.

గిరిల్లా పోరాటాల్లో సహజసిద్ధమైన చొరవ కలిగిన ఇండియన్ క్రిమినల్స్‌ని తన గాంగ్‌లో చేర్చు కోవటం మొదలుపెట్టాడు.

తెలివి తేటల్లోను, ముంచుకు వస్తున్న ప్రమాదాన్ని ముందుగానే పసిగట్టి సురక్షిత స్థానాలకు పారిపోవటంలోను అసాధారణమైన ప్రతిభ కలిగినటువంటి ఆ మాస్టర్ క్రిమినల్స్‌ని పదగొట్టటం చేతకాక -- తప్పంతా భారతదేశం మీద రుద్దే ప్రయత్నాలు ప్రారంభించింది పాకిస్తాన్ ప్రభుత్వం.

అనలు బంధోని సృష్టించి సింధ్ రాష్ట్రంలోకి పంపింది

భారతీయులేనని, అతను చేసే అల్లర్లవల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితుల్ని ఆసరాగా చేసుకుని పాకిస్తాన్ మీద దండెత్తటమే భారతీయుల పన్నాగమని ప్రచారం ప్రారంభించింది.

పాకిస్తాన్ బోర్డర్ని అనుకుని వుండే రాజస్థాన్ గుజరాత్ రాష్ట్రాలలోని పోలీస్ ఆఫీసర్లకే కాదు- పోలీస్ స్టేషన్లకు చాయ్ సప్లయి చేసే కాకాహోటళ్ళ యజమానులకు కూడా తెలిసిన ఈ విషయాలు సి.ఐ.బి.కి, సి.ఐ.బి. ఏజెంట్స్‌కి తెలిసి వుండవని అనుకోవటం డిఫెన్స్ మినిస్టర్‌గారి అమాయకత్వం కాక మరేమిటనిపించుకుంటుంది?

డిఫెన్స్ మినిస్టర్‌గారి ప్రశ్నకు ఎటువంటి సమాధానం చెప్పుతాడోనని అతని ముఖంలోకే చూస్తున్నారు కులకర్ణిగారు. అతని మనసులోని ఆలోచనల్ని అర్థం చేసుకున్న మరుక్షణం హడావుడిగా తన బూటు కాలితో అతని చీలమండ మీద బలంగా నొక్కారు.

అదిరిపడబోయి ఆఖరి క్షణంలో నేర్పుగా తమాయించుకున్నాడు పాడే. తన ముఖంలోని భావాలు అక్కడి వారెవరికీ అగుపించకుండా తలవంచుకున్నాడు.

జరిగింది ఏమిటో డిఫెన్స్ మినిస్టర్ గారికి అవగతం కాలేదుగాని, వెంటనే అర్థం చేసుకుని చిన్నగా నవ్వేశారు ప్రధానమంత్రి.

"బంధీని గురించి నీకు తెలిసిన విషయాలన్నీ సెంటిపర్సెంట్ కరెక్ట్ రాజా..." అంటూ సంభాషణ ప్రారంభించారు.

సిగరెట్ వెలిగించుకోవాలన్న కోరిక తీవ్రంగా కలిగినా, కులకర్ణిగారు మరోసారి బలప్రయోగం చేస్తారేమోనన్న భయంతో బుద్ధిగా నర్మకు కూర్చున్నాడు పాడే.

"బంధీని సృష్టించింది మనమేనని, పాకిస్తాన్‌లో అలజడులు రేకెత్తించటమే మన ధ్యేయమని పాకిస్తాన్ పాలకులు చేస్తున్న అనత్య ప్రచారాన్ని ఏదో ఒకవిధంగా వెంటనే అడ్డుకోవాలి మనం. అలా చేయలేకపోతే అంతర్జాతీయంగా మన పలుకుబడి దెబ్బతినిపోతుంది. దొరల్ని ప్రోత్సహించి, ఇతరుల మీదికి పంపకం చేసే దేశంగా ముద్రపడి, అగ్రరాజ్యాల ఆంక్షలకు గురి కావల్సి వస్తుంది." ఒక్కొక్క మాటను నొక్కి వక్కాణిస్తూ పరిస్థితుల్ని వివరించడం మొదలుపెట్టారు ప్రధానమంత్రి.

"సిగరెట్ కాల్చుకోదలుచుకుంటే నిరభ్యంతరంగా కాల్చుకోరాజా.. ఉయ్ డోన్ట్ హేవ్ ఎనీ అబ్జక్షన్..." ఉన్నట్టుండి మాటల్ని ఆపి పర్మిషన్ ఇచ్చారు.

ఊరిమి చూస్తున్న కులకర్ణి గారిని గమనించనట్లు నటిస్తూ పాంటు జేబులో నుంచి పనామా పాకెట్‌ని బయటికి తీశాడు పాడే. ప్రక్కనే వున్న డిఫెన్స్ మినిస్టర్ గారికి సిగరెట్ వాసన సరిపడదని తెలిసి కూడా నిర్మొహమాటంగా వెలిగించుకున్నాడు.

"బంధీకి మనకు ఎటువంటి సంబంధం లేదని ఎంతగా చెప్పినా వినిపించుకోవటానికి సిద్ధంగా లేని పాకిస్తాన్ పాలకుల మనసుల్ని మార్చటానికి సిద్ధంగా ఒకే ఒక మార్గం వున్నది మనకి..." పదిక్షణాలు ఆగి తమ మనసులోని మాటల్ని అతనికి వినిపించడం స్టార్ట్ చేశారు ప్రధానమంత్రి.

"పాకిస్తాన్ కమాండోలను ఎదుర్కోవటానికి మనదేశంలో

వున్న మాస్టర్ క్రిమినల్స్‌ని తన దగ్గరికి రప్పించుకుంటున్నారు ఆ బంధో... అదే పద్ధతిలో దారుణమైన నేరాలు చేసి పోలీసులకు దొరకకుండా పారిపోతున్న నేరస్థుడి మాదిరిగా నువ్వు పరిహద్దులు దాటాలి. నీ శక్తియుక్తులన్నిటినీ ఉపయోగించి బంధో గాంగ్‌లో చేరాలి... అదను చూసుకుని అతన్ని పోలీసులకు గాని, మిలటరీ కమాండోలకు గాని పట్టివ్వాలి.." షాడో చేయవలసిన పనిని నూటిగా సింపుల్‌గా చెప్పి, అతని సమాధానం కోసం ఎదురుచూడడం మొదలు పెట్టారు.

అవలీస్తే ప్రేపులు లెక్కబెట్టగల అసామాన్యమైన తెలివితేటలు కలవాడిగా పేరు తెచ్చుకున్న బంధో కళ్ళు గప్పి, పోలీసులకు, మిలటరీ కమాండోలకు కూడా తెలియని అతని గాంగ్ స్థావరాన్ని కనిపెట్టి, అప్పగించిన పనిని పూర్తి చేయటం మాటల్లో చెప్పినంత తేలిక కాదని షాడోకి తెలుసు.

ఎక్కడ ఏ విధమైన పొరపాటు జరిగినా మొదటికే మోసం వచ్చేస్తుంది... తనెవరో గ్రహించిన మరుక్షణం బంధోని వదిలి తన వెంట పడుతుంది పాకిస్తాన్ మిలటరీ.

ఈసారి కూడా అతని ఆలోచనల్ని తేలికగానే పాలో అయ్యారు ప్రధానమంత్రి.

"బంధో తెలివితేటల్ని, పాకిస్తాన్ కమాండో దళాల సామర్థ్యాన్ని దృష్టిలో పెట్టుకున్న తరువాత మేమందరమూ కలిసి ఏకగ్రీవంగా ఆమోదించిన పథకం ఇది... ఇంతకంటే మంచిమార్గం మరొకటి వుండదనే మేము అనుకుంటున్నాము. వాట్ రాజా? కెన్ యూ డూ ఇట్?" అతని ముఖంలోకి నూటిగా చూస్తూ అడిగాడు.

చేతి వేళ్ళను చురుక్కుమనిపించటానికి సిద్ధంగా వున్న

సిగరెట్‌ని యాష్‌ట్రేలోకి నెడుతూ తల వూపాడు షాడో.

గుండెల మీది నుంచి కొండంత బరువు దిగిపోయిన ఫీలింగ్ ఒకటి వెంటనే డిఫెన్స్ మినిస్టర్‌గారి ముఖంలో కనిపించింది.

ఆ విషయాన్ని గురించి అతిగా ఆలోచించే అవకాశం షాడోకి గాని, కులకర్ణిగారికి గాని ఇవ్వలేదు ప్రధానమంత్రి.

"మన దేశంలో నుంచి బయలుదేరిన మాస్టర్ క్రిమినల్స్‌ని కంటాక్ట్ చేసి, వారిలో సర్వ సమర్థుల్ని బంధో దగ్గరికి అమ్మీదాదా అనబడే వ్యక్తి ఒకతను డైరెక్ట్ చేస్తున్నట్లు మనకు సమాచారం అందింది. ఆలీబందర్ పట్టణం అతని ప్రధాన స్థావరమని కూడా తెలిసింది" అంటూ నీలి రంగు సోల్డర్ నొకదాన్ని షాడోకి అందించారు.

భారత దేశానికి తెలిసిన ఆ విషయం పాకిస్తాన్ పాలకులకు కూడా తెలిసి వుందదా? అమ్మీ దాదాను అరెస్టు చేసి ఏ కీలుకాకీలు తొలగించేసి బంధో జాడల్ని తెలుసుకునే ప్రయత్నాలు వాళ్ళు ప్రారంభించి వుండరా??

తాచుపాము మాదిరి ఛటుమని తలఎత్తిన ఆ సందేహాల్ని తనలోనే అదుముకొని ఫోల్డర్‌ని ఓపెన్ చేశాడు షాడో.

వెంటనే లభించింది అతనిలో తలఎత్తిన సందేహాలకు సమాధానం.

బంధో దగ్గిరికి ఇండియన్ క్రిమినల్స్‌ని పంపిస్తున్నాడన్న అనుమానంతో అమ్మీదాదాని అరెస్ట్ చేశారు పాకిస్తాన్ పోలీసులు. ఆలీబందర్ సెంట్రల్ స్టేషనులో నిర్భంధించి మక్కెలు విరగదీస్తున్నారు.

ఆ వివరాల క్రింద సీట్‌గా టైప్ చేయబడి వున్న మరికొన్ని

డీటెయిల్స్‌ని కూడా చదివేసరికి చలిజ్వరం ఎచ్చిన అనుభూతి వెంటనే ఆవరించుకున్నది షాడోని.

భారతదేశపు వరుపు ప్రతిష్టలకు సంబంధించిన ఆ ఎస్సైన్‌మెంట్‌లో అతను ఒక్కడే పనిచేయడంలేదు. ఇండియన్ స్పెషల్ బ్రాంచికి చెందిన ఏజెంట్లు ఆల్రెడీ ఇన్‌వాల్వ్ అయి వున్నారు.

ఆలీబందర్ పట్టణానికి పోయి ఆ ఏజెంట్స్‌లో దేవధర్ అనబడే వ్యక్తిని కలుసుకోవాలి అతను.. అతని సలహా సంప్రతింపులతో వర్క్ ప్రారంభించాలి.

ఎస్సైన్‌మెంట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు నప్లయి చేయకుండా ముందుగానే మాట పుచ్చుకోవటం, మాట ఇచ్చిన మరుక్షణం డిఫెన్స్ మినిస్టర్ గారి ముఖంలో రిలీఫ్ కనిపించడం - స్పెషల్ బ్రాంచితో కలిసి పనిచేయటానికి తాను నిరాకరించటం జరుగుతుందేమోనన్న అనుమానంతోనే...

"మనలో మనకున్న మిస్ అండర్‌స్టాండింగ్స్‌ని అడ్డుపెట్టుకుని అనవసరమైన పట్టుదలతో టైమ్‌ని వేస్ట్ చేసుకునే పరిస్థితి కాదు రాజా ఇది..." షాడో ముఖంలోని భావాలను గమనించి వెంటనే అన్నారు ప్రధానమంత్రి.

"ఆలీబందర్ పట్టణంలోకి అడుగుపెట్టిన స్పెషల్ బ్రాంచి ఏజెంట్లలో ఒకరు ఇవ్వటికే అడ్రసు తెలియకుండా మాయమైపోవడం జరిగింది... అమ్మీదాదా అరెస్ట్ కావడంతో అడుగు ముందుకు వేయలేక అసిస్టెన్స్ కోసం రెండో ఏజెంట్ మనకు వర్తమానం పంపటం కూడా జరిగింది..." ఫోల్డర్‌లో టైక్ చేయబడి వున్న వివరాలనే మరోసారి వివరించడం ప్రారంభించారు.

"మనలో మనకేమైనా విభేదాలుంటే వాటిని మనలోనే పరిష్కరించుకోవడం సబబుగా వుంటుంది కాని, అత్యవసర సమయంలో మంకుపట్టు పట్టి పరిస్థితుల్ని మరింతగా క్లిష్టంచేయడం మంచిదని అనిపించుకోదు. ఆలీబందర్ వెళ్ళి మన్వు దేవధర్‌ని కలుసుకోవాలి. ఆ తరువాత నీకు తోచిన పద్ధతిలో ఎస్సైన్‌మెంట్‌ని క్లోజ్ చేయాలి... ప్లీజ్ రాజా... దిసీజ్ మై రిక్వెస్ట్..." సముదాయించే పద్ధతిలోనే వినిపించినా, ఖచ్చితమైన ఆర్డర్స్ ఇమిడివున్న ఆ మాటలకు సమాధానం చెప్పలేక కులకర్ణిగారి వంక చూశాడు షాడో.

తనకు కూడా తెలియకుండా తన ఏజెంట్‌ని ఇరకాటంలో పెట్టినందుకు పట్టరాని ఆగ్రహంతో పళ్ళు బిగిస్తున్నారాయన... ప్రధానమంత్రి మాటలు ఆయన చేతుల్ని కూడా కట్టిపడేయడంతో తల ఊపక తప్పలేదు.

"స్పెషల్ బ్రాంచి వారికి మాకు వున్న సిద్ధాంతపరమైన విభేదాలు, సిద్ధాంతాల రూపాన్ని దాటి కక్ష సాధింపు చర్యల వరకూ గతంలో ఎన్నోసార్లు వెళ్ళిన పంగతి ఇక్కడ వున్నవారందరికీ తెలుసు. ఈసారి అటువంటి అవాంఛనీయ పరిస్థితులు ఏవీ తల ఎత్తకుండా స్పెషల్ బ్రాంచి వారిని జాగ్రత్తలు తీసుకోమని చెప్పండి..." అంటూ కుర్చీలోంచి లేచి ప్రధానమంత్రికి విష్ చేశారు.

ప్రక్కనే వున్న డిఫెన్స్ మినిస్టర్ గారు, అయనకు అల్లంత దూరంలో కూర్చుని వున్న స్పెషల్ బ్రాంచి డైరెక్టరూ ఒకరి వంక ఒకరు చూసుకుని చిరునవ్వులు చిందించటాన్ని కనుచివరల

నుంచి గమనిస్తూ కులకర్ణిగారితో ఆ ప్రదేశం నుంచి నిష్క్రమించారు షాడో.

"ఎప్పుడూ లేనిది ప్రధానమంత్రి కూడా వీళ్ళమాటలకు వంత పాడడం నాకు బాధనీ కలిగిస్తోంది... ఏది ఏమయినా అప్పగించబడిన పనిని సజావుగా పూర్తిచేయించటం మన ప్రిన్సిపల్... ఆలీ బందర్ పట్టణంలో నువ్వు అతి జాగ్రత్తగా వుండాలి. వేసే ప్రతి అడుగు ఆచి తూచి వేయాలి... బీ కేర్‌ఫుల్ రాజా... బీ వెరీ కేర్‌ఫుల్..."

ప్రధానమంత్రి నివాసం నుంచి బయటికి వస్తున్న సమయంలో ఒకటికి పదిసార్లు నొక్కి నొక్కి చెప్పారు కులకర్ణి... ఆలీ బందర్‌లో అడుగుపెట్టిన మరుక్షణం అందుకు భిన్నంగా కజూరీ ఖాన్‌తో పాటూటు పెట్టుకొని అనవసరమైన చికాకుల్ని కొని తెచ్చుకున్నాడు తాను...

కులకర్ణిగారు చేసిన హెచ్చరికలు అదేపనిగా చెవుల్లో ప్రతిధ్వనిస్తుండగా, తన ఆలోచనల నుంచి బయటపడి, తుంగచాప మీది నుంచి లేచాడు షాడో. సిగరెట్ పాకెట్‌ని బయటికి తీసి సిగరెట్ వెలిగించుకోబోతుండగా, ఈతాకుల కట్టడం ముందు భాగంలో అయిందొక సన్నపాటి అలికిడి.

చేతిలోని పాకెట్‌ని క్రిందికి వదిలేశాడతను. మెరుపులా కుదిమోకాలి మీదికి వంగి బూటుకు అడ్డంగా బిగించి వున్న డాగర్‌ని బయటికి లాగాడు.

"శత్రువును కాదు... స్నేహితుడినే... నీకు ఆతిథ్యం ఇస్తున్న బాల్సన్ మియాని..." కీచు కంఠంతో బిగ్గరగా అరిచాడు కట్టడం చాటున నిలబడి లోపలికి తొంగి చూడడానికి ప్రయత్నించిన బాల్సన్‌మియా...

బిగపట్టిన ఊపిరిని తేలికగా బయటికి వదులుతూ డాగర్‌ని యథాస్థానంలోకి నెట్టాడు షాడో. కనుబొమలు ముడివేసి కోపంగా చూస్తూ, అతన్ని లోపలికి రమ్మని సైగ చేశాడు.

"నువ్వు నా దగ్గిర వుండగా దేవుడు కూడా ఇక్కడికి వచ్చి నీకు హాని చేయలేడు. నాకు తెలియకుండా ఈ చుట్టుపట్ల ఒక్క పిట్ట కూడా కదలాడలేదు... నిర్భయంగా కూర్చుని హాయిగా ఆరగించు..." తప్పును కప్పిపెట్టుకోవటానికి తన గొప్పతనాన్ని తనకు తానే చెప్పుకుంటూ, చక్కటి సువాసనలు వెదజల్లే బిర్యానీని, చపలూరించే కాపుసారా బాటిల్‌ని లోపలికి తీసుకుని వచ్చారు బాల్సన్‌మియా.

అధికంగా మాట్లాడలేదు షాడో. అతను వెళ్ళిపోయిన తర్వాత కాపుసారా బాటిల్‌ని కొంతవరకూ ఖాళీ చేసి, బిర్యానీని రుచి చూశాడు. తుంగచాప మీద పడుకుని గాఢ నిద్రలో మునిగిపోయాడు.

3

ఏరు అడుగుల నాలుగు అంగుళాల ఎత్తుంటే కిల్లర్స్ గాంగ్ వస్తాడు ఒకతను తన మీదికి లంఘించినట్లు కలగన్నారు షాడో.

"యువ్వార్ పినిష్డ్ మై డియర్ షాడో... యువ్వార్ గోయింగ్ టు డై..." అంటూ అతను తన గొంతు మీద కాలు వేసి నేలకేసి అదుముతున్నట్లు అనిపించి, హఠాత్తుగా కనులు తెరిచాడు.

చెదిరిపోయింది కల. మాయమైపోయాడు కిల్లర్స్ గాంగ్ వస్తాడు.

ముఖం మీద ప్రత్యక్షం అయిన స్వేద బిందువుల్ని షర్ట భుజానికి అద్దుకుంటూ తుంగ చాప మీదినుంచి లేచాడు పాడో.

ఉదయం ఏడుగంటలు దాటి పదో, పదిహేనో నిముషాలు అయినట్లు సూచిస్తున్నాడు. చెట్ల కొమ్మల మధ్య నుంచి అగుపిస్తున్న సూర్యుడు.

బాల్బన్ మియాను పిలిచి వేడి వేడి చాయ్‌ని తెప్పించుకోవాలనే కోరికతో ఈతాకుల కట్టడంలో నుంచి బయటికి వస్తూ, సడన్‌గా ఆగిపోయాడు పాడో.

ఆలీబందర్ పట్టణానికి ఒక చివరగా వుంటుంది మురికివాడలకు నిలయమైన త్రీటవున్ ఏరియా... ఆ ప్రదేశానికి ఇంకా కాస్త వెడంగా వుండడం వల్ల ప్రశాంతమైన వాతావరణంలో నిండి వుంటుంది బాల్బన్‌మియా మెయింటైన్‌చేసే ఆ చెట్ల తోపు.

చెట్లు వున్నచోట ఎన్నో కొన్ని పక్షులంటూ గుమిగూడి తిరగాయి .... కొమ్మల మీద చేరి గోల గోల చేస్తూ వుంటాయి.

అడవిలో వుండే వృక్షాల మాదిరి ఆకాశాన్ని అంటుకునేటంత ఎత్తుగా ఎదిగి వున్న అక్కడి చెట్ల మీద మచ్చుకి కూడా కనిపించడంలేదు అవి .... తమ గోలతో చెవుల్ని చిల్లులు పడవేయడం లేదు.

బాల్బన్ మియాని పిలిచి చాయ్ తెప్పించుకోవాలన్న కోరికను అర్ధంటుగా మనసులో నుంచి తుడిచి వేసుకుని ఈతాకుల కట్టడంలోకి జంప్ చేశారు పాడో. తుంగ చాప మీద పెట్టిన సిగరెట్ పాకెట్‌ని, లైటర్‌ని పాంటు జేబులోకి వెట్టుకుంటూ. మీ కట్టడం వెనుక భాగంలో ఆర్డుగా వున్న ఆకుల గోడను మెల్లగా వెనక్కి వంచి, అవతలి వైపుకు చేరుకున్నాడు. క్రింది వున్నబిండు ప్రక్కలా ఎదిగివున్న పొదల్లో నుంచి ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్.

ఎండుటాకుల మీద అడుగులు పడి సవ్వడి కాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ చెట్ల తోపు వెనుక భాగంవైపు పోతుండగా కనిపించాడతనికి బాల్బన్ మియా.

చిటికెన వ్రేలంత లావుగా వుండే నైలాన్ తాడుతో కాళ్ళు చేతులు కట్టివేయబడడం వల్ల కదలలేక గిలగిల కొట్టుకుంటున్నాడతను. శబ్దం బయటికి రాకుండా వోటిలో కాటన్ వేస్ట్ కుక్కబడడం వల్ల వన్నపాటి శబ్దాలు చేస్తున్నాడు.

తనకు ఆతిధ్యం ఇవ్వటం వల్లనే అతనికి ఆ గతి పట్టిందేమోనన్న ఆలోచన వడన్‌గా వచ్చేసరికి చలిగాలి వీచినట్లు బలవరించింది పాడో శరీరం. మాదుల మాదిరి లేచి నిలుచున్నాయి అతని మెడమీది వెంట్రుకలు.

జాగ్రత్తలన్నిటినీ గాలికి వదిలేసి ఒక్కసారిగా పరుగు ప్రారంభించాడతను. అడ్డువచ్చిన చిన్న చిన్న పొదల మీది నించి ఎగిరెగిరి దూకుతూ చెట్ల తోపు వెనుక భాగంలో వుండే ఒక మట్టి రోడ్డును చేరుకోబోతుండగా--

గింగిరాలు తిరుగుతూ వచ్చి అతని పాదాలకు అడ్డుపడింది ఒక పోలీసు లాటీ ...

బాలెన్స్ నిలుపుకోవడం చేతకాక బోర్లా పడిపోయిన అతని మెడ మీద పడిందొక బలమైన బూటుకాలు.

"నీలాంటి దొంగరాస్కెల్స్ మా దేశంలో అడుగుపెడితే చూస్తూ వూరుకుంటామనుకుంటున్నావా? నీ ఎముకలు విరిచి మీ దేశానికి పార్శిల్ చేయకుండా అగుతామని భ్రమ పడుతున్నావా?" అంటూ ముందుకు వచ్చాడు మట్టి రోడ్డుకు అడ్డంగా వున్న పొదల్లో నుంచి ఒక పోలీస్ ఇన్‌స్పెక్టర్.

మెద మీద పడిన బూటు కాలుని ప్రక్కకు నెట్టే ప్రయత్నం చేశాడు షాడో. ఒక్క ఉదుటున పైకి లేచి పిక్క బలం చూపిద్దామని ఆశపడ్డాడు.

ఫలించలేదు అతని ప్రయత్నం.

ఒకరి తరువాత ఒకరుగా వచ్చేశారక్కడికి చెట్ల తోపును పూర్తిగా చుట్టుముట్టి వున్న పందమంది పోలీస్ కానిస్టేబిల్స్. ఇనుపరాడ్లవంటి తమ లాఠీలతో విరగబాదడం మొదలుపెట్టారు.

తనను కాచ్ చేయటం కోసమే వాళ్ళు అక్కడికి వచ్చారో, ఇంకెవరి కోసమో వచ్చి తనను గమనించటం జరిగిందో అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తూ స్పృహ తప్పి తలవాల్చేశాడు షాడో.

పన్నెండు అడుగుల పాడవు, పది అడుగుల వెడల్పు వుండే ఇనుప పెట్టెలాంటి గదిలోకి షాడోని నెట్టి తలుపులు మూశారు కానిస్టేబుల్స్. తలుపుల కున్న కటకటాల్లో నుంచి ఒక గ్లాసెడునీళ్ళను అతని తల మీద కుమ్మరించారు. పది నిముషాల తరువాత తేరుకున్నాడు షాడో. పాటెత్తిపోతున్న అవయవాలను స్వాధీనం లోకి తెచ్చుకోవటానికి ప్రయత్నంచేస్తూ చుట్టూ చూశాడు.

యావరేజి లాకప్ గదులన్నిటి కంటె కాస్తంత పెద్దదిగా వున్న ఆ సెల్ లో వంటరిగా లేడతను. చలి జ్వరం వచ్చినట్లు వణికిపోతున్న ఇంకో పెద్ద మనిషి తోడుగా వున్నాడు.

ఒక్కటంటే ఒక్క సిగరెట్ కాల్చుకోగలిగితే ఎంత బాగుంటుందని తలపోస్తూ మెల్లగా అతని దగ్గరికి చేరాడు షాడో.

"సిగరెట్‌గాని, బీడీ గాని ఏదయినా దొరుకుతుందా బాయ్ సాబ్ ...." బయట వుండే కాపలా వారికి వినిపించకుండా రహస్యంగా రిక్వెస్ట్ చేశాడు.

"ఇవాళ రేపో భతమైపోయేవాడి దగ్గర అటువంటి సరుకు ఎలా వుంటుంది ?" హీనస్వరంతో ఎదురు ప్రశ్న వేశాడు ఆ పెద్ద మనిషి.

అతని కంఠంలో ప్రతిధ్వనిస్తున్న నిరాసాన్ని గమనించాడు షాడో. చటుక్కున చేతిని జాచి నుదుటిని తాకాడు.

లాకప్ గదిలో చల్లదనం ఎక్కువై వణకటం లేదతను. పోలీసుల దెబ్బల్ని తట్టుకోలేక నీరసించిపోలేదు.

నిజంగానే ఆవరించి వున్నది అతన్ని దారుణమైన జ్వరం.

క్షణం కూడా ఆలస్యం చేయలేదు షాడో. కటకటాల దగ్గరికి వచ్చి, అక్కడికి పది అడుగుల దూరంలో వున్న కానిస్టేబుల్ ఒకతన్ని దగ్గరికి పిలిచాడు. గజగజలాడిపోతున్న తన సెలమేట్ వంక చేయి చూపించి పరిస్థితి వివరించాడు.

"ఇప్పుడు ఏం చేయమంటావ్ నన్ను?" ఓపికగా విని పెదవి విరుస్తూ అడిగాడు ఆ కానిస్టేబుల్.

"తీసుకుపోయి ఎవరైనా డాక్టర్‌కి చూపించండి సాబ్ ... అది కుదరకపోతే ఏదైనా మందు తెచ్చివ్వండి .... జ్వరంతో బాధ పడుతున్న మనిషిని ఇలా గాలికి వదిలేయటం మానవత్వం అనిపించు కోదు .." సీరియస్‌గా ముఖం పెట్టి చాలా డైలాగులు రెండింటిని వదిలాడు షాడో.

"మందులు మాకులు ఇవ్వటానికి ఇది ఆసుపత్రి కాదు. వళ్ళు వెచ్చబడగానే వెంటవెట్టుకుని డాక్టర్ దగ్గరికి తీసుకుపోవటానికి ఇది మీ మామగారి ఇల్లు కాదు. నోరు

మూసుకుని కూర్చోకపోతే నడుములు జారిపోతాయి...." ఉన్నట్టుండి సీరియస్ అయిపోతూ చేతిలోని తుపాకిని వెనక్కి తిప్పి షాడో ముఖం మీద పాడిచాడు ఆ కానిస్టేబుల్.

అదిరిపడి తలను వెనక్కి లాక్కున్నాడు షాడో. అక్కడే నిలబడితే అతను మరో ప్రయత్నం చేస్తాడన్న భయంతో వెనక్కి వచ్చేశాడు.

"నాకోసం అనవసరమైన బాధల్ని నెత్తిమీదికి తెచ్చుకోకు బాయి ... ఇక్కడి వాళ్ళు మనుషులు కాదు... రాక్షసులు...!" హీనస్వరంతో హెచ్చరిస్తూ కాంక్రీట్‌తో నిర్మించబడిన బంక్ మీద పరుకున్నాడు అతని సెల్‌మేట్.

షాడో ఊహించినట్లే క్షణక్షణానికి అధికం కాసాగింది అతని ఫీవర్. మరో అరగంట కూడా పూర్తిగా గడవకముందే ఫిట్స్ వచ్చినట్లు గిలగిలా కొట్టుకోవడం మొదలుపెట్టాడు.

ముఖం పగిలిపోయే ప్రమాదం ఎదురు కావచ్చని తెలిసి కూడా, ఇంకోసారి కటకటాల దగ్గరికి పోయి కానిస్టేబుల్‌ని కేకవేయకుండా వుండలేకపోయాడు షాడో.

"ఏదో ఒకటి చేసి అతన్ని ఆదుకోండి సాబ్... ఏదో ఒకటి చేయండి..." అవసరం అయితే చటుక్కున వెనక్కి గెంతటానికి సర్వసన్నద్ధంగా నిలబడుతూ అభ్యర్థించాడు.

"ఏదైనా మందు తెచ్చిస్తే తగ్గుతుందా జ్వరం?" సెల్‌లోకి చూస్తూ సాలోచనగా అడిగాడు కానిస్టేబుల్.

ఏదో ఒక విధంగా అతని మనసు కరిగినందుకు సంతోషిస్తూ తల వూపాడు షాడో.

"మందు తీసుకు రావాలంటే డబ్బులు వుండాలి. నీ దగ్గర ఏమైనా వున్నాయా?"

పట్టుబడిన మరుక్షణం కాలి బూట్లు, పాంటు బెల్టులతో సహా తన జేబులన్నీ ఖాళీ చేయబడిన సంగతి తెలిసి వుండి కూడా అతను అలా అడగడంలోని పరమార్థం ఏమిటో అర్థం చేసుకోవటానికి ప్రయత్నం మొదలుపెట్టాడు షాడో.

ఎందుకనో ప్రత్యక్షం అయింది కానిస్టేబుల్ పెదవుల మీద చిన్న చిరునవ్వు. క్షణక్షణానికి పెరిగి పెద్దదై అతని ముఖమంతా వ్యాపించింది.

"ఎందుకు సాబ్ ఆ నవ్వు?" తన అసహాయతకు నిజంగానే బాధపడుతూ కాస్తంత కోపంగానే అడిగాడు షాడో.

"దోపిడీలు దుర్మార్గాలు చేసి చేసి రాటుదేలిన మొండి ఘటానివి నువ్వు... అవునా?" నవ్వుతూనే అడిగాడు ఆ కానిస్టేబుల్.

అయోమయంగా చూస్తూ తల ఊపాడు షాడో.

"పదిహేను సంవత్సరాల నుంచి ఇక్కడ పని చేస్తున్నాను. ఇక్కడికి వచ్చే నేరస్థుల మనస్తత్వాలు ఎలా వుంటాయో నాకు బాగా తెలుసు" ఉన్నట్టుండి సీరియస్‌గా అన్నాడు ఆ కానిస్టేబుల్.

"పోలీసులకు పట్టుబడితే వంటి మీద వున్నవన్నీ వాళ్ళు వలుచుకుంటారనే సంగతి నీవంటి చోర లబ్ధాషికి తెలుసు. అందుకే దుర్మార్గాలు చేసి సంపాదించినదంతా వంటి మీద పెట్టుకుని తిరగరు మీరు... రెండో కంటివాడికి తెలియకుండా ఎక్కడెక్కడో పాతిపెట్టి వుంచుతారు. ... మా దేశంలోకి రాగానే నువ్వు కూడా అదే పనిచేసి వుంటావ్. ఎంతో కొంత ఈ చుట్టువల్ల ఎక్కడో ఒకచోట దాచిపెట్టే వుంటావ్ ..."

ఎదురుచూడని విధంగా కానిస్టేబుల్ నోటి వెంట వెలువడిన మాటల్ని ఆలకించేసరికి చిరునవ్వుల్ని చిందించాల్సిన వంతు షాదీదయింది.

దారుణమైన నేరాలు చేసే నేరస్థుడి మాదిరిగానే సరిహద్దులు దాటాడు అతను. కానిస్టేబుల్ చెప్పినట్లే తన దగ్గిర వున్న సొత్తులో చాలా భాగాన్ని ఆలీ బందర్ పాలిమేరల్లో నిక్షిప్తం చేసి సిటీలోకి ఎంటర్ అయ్యాడు.

బాధాకరమైన మాటలు చెవుల పడినట్లు రెండు క్షణాల పాటు తీవ్రంగా ఆలోచించి తలవూపాడు షాదీ.

"ఇక్కడికి తూర్పు దిశలో వున్న పటాన్ రైల్వే బ్రిడ్జి క్రింద పన్నెండువేలు ఖరీదు చేసే బంగారు నగలు పాతిపెట్టాను..." అంటూ ఖచ్చితమైన గుర్తులు కొన్నింటిని అతనికి వినిపించాడు.

కుతూహలంగా విని, తల కూడా పూపకుండా తన స్థానంలోకి తాను వెళ్ళిపోయాడు ఆ కానిస్టేబుల్. రాతితో చెక్కిన విగ్రహం మాదిరి డ్రైయిట్‌గా నిలబడి తన విధిని తాను నిర్వర్తించటం మొదలుపెట్టాడు.

గిలగిలా కొట్టుకొంటున్న సెల్‌మేట్‌ని సరిగా పడుకోబెట్టి ప్రక్కనే కూర్చున్నాడు షాదీ. గోడకు తల ఆనించి కనులు మూసుకున్నాడు.

* * * * *

"నీ పేరు ఏమిటి?"

"రాజా మియా"

"మా దేశంలోకి ఎందుకు వచ్చావ్?"

ప్రధానమంత్రిగారి సమావేశంలో ప్రిపేర్ చేయబడిన వివరాలన్నిటినీ టేప్ రికార్డర్‌లా వల్లె వేశాడు షాదీ. రథన్‌పూర్ స్టేట్ బేంక్‌ని కొల్లగొట్టి, గుజరాత్ రాష్ట్రం నుంచి రాజస్థాన్‌లోకి పారిపోయినట్లు చెప్పాడు. రాజస్థాన్ పోలీసులు కూడా వెంటపడేసరికి చిధిలేని పరిస్థితుల్లో పాకిస్తాన్‌కి పరిగెత్తుకు వచ్చినట్లు వివరించాడు.

"పాకిస్తాన్ పోలీసులు చేతగాని వాళ్ళని, నీ గురించి పట్టించుకోరని నీ వుద్దేశ్యమా?"

సడన్‌గా వినవచ్చిన ఆ ప్రశ్నను ఆలకించగానే, పళ్ళు బిగపట్టి రెడీ అయిపోయాడు షాదీ.

అతను ఊహించినట్లుగానే సమాధానం కోసం ఎదురు చూడలేదు ఇంటరాగేషన్ గదిలోకి అతన్ని పిలిపించిన ఆ పోలీస్ అధికారి. ఇనుప రేకులు తాపడం చేసి వున్న హేండ్ స్టిక్‌ని ఎత్తి రెచ్చిపోయాడు.

తలకు చేతులు అడ్డం పెట్టుకుని కుర్చీలో నుంచి జారిపోయాడు షాదీ. బాధాసూచకమైన శబ్దాలు చేస్తూ ఇంటరాగేషన్ గదిలో పార్లిగింతలు ప్రారంభించాడు.

అతనితో పాటు గదినంతా కలియతిరుగుతో విరగబాది వదిలాడు ఆ అధికారి. ఆయాసం అధికమైన తరువాత వెనక్కి తగ్గి గుమ్మంలో వున్న కానిస్టేబుల్స్‌ని పిలిచాడు.

కాళ్ళు చేతులు విరిగిపోయినంత బాధతో విలవిల లాడిపోతున్న షాదీ జుట్టుపట్టుకుని బయటికి ఈడ్చారు వాళ్ళు. ఈడ్చుకుంటూనే తీసుకుపోయి సెల్‌లోకి దొర్లించారు.

కటకటాల్లో నుంచి వాళ్ళు ముఖం మీదికి విరజిమ్మిన నీళ్ళ

మూలకంగా తేరుకోలేదు పాడో... అశ్వదిశ్వంగా పడి వున్న తన పాదాలను ఎవరో గట్టిగా గుంజుతున్న సెన్సేషన్ క్షణక్షణానికి అధికం అయ్యేసరికి తెలివి వచ్చి కనులు తెరిచాడు.

వెంటనే ఆగుపించాయతనికి కుక్క పిల్లల పైజామా లో వున్న రెండు ఎలుకలు. అడిగేవాళ్ళు, అడుపు చేసేవాళ్ళు లేకపోవడం వల్ల కాబోలు- పట్టపగలే మనుషుల్ని ఎటాక్ చేసే ధైర్యాన్ని పెంపొందించుకున్నాయవి.

తన సెల్‌మేట్ అనారోగ్యానికి కారణం అవేనేమోనన్న అనుమానం చట్‌మని తలెత్తేసరికి అదిరిపడి పాదాలను విదిలించాడు పాడో.

వివరీతంగా లావెక్కివుండడం వల్ల వేగంగా కదల లేకపోయాయవి. హేండ్ బాల్స్ మాదిరి దొర్లుకుంటూ కాంక్రీట్‌తో నిర్మించబడిన బంక్స్ దాటుకుపోయి అదృశ్యం అయ్యాయి.

* * * * *

రాత్రి ఎనిమిది గంటల సమయంలో మళ్ళీ డ్యూటీ ఎక్కాడు ఇంటరాగేషన్ గదిలోకి తీసుకుపోబడకముందు పాడోతో మాట్లాడిన కానిస్టేబుల్.

"త్వరగా రావాలి... ఇన్‌స్పెక్టర్ సాబ్ చూస్తే నా కొంప మునుగుతుంది..." డ్యూటీ ఎక్కిన పది నిముషాలకు కటకటాల ముందు ప్రత్యక్షం అవుతూ లోగొంతుకతో పాడోని పిలిచాడు.

ఇనుప కడ్డీలు తొడిగినట్లు బరువెక్కిపోయిన అవయవాలను అతిప్రయత్నం మీద కదిలిస్తూ అతన్ని సమీపించాడు పాడో.

వాలుగు రకాల టాబ్‌లెట్స్‌ని, ఒక ఆయింట్‌మెంట్ ట్యూబ్‌ని అతని చేతిలో పెట్టి ఎందుకైనా మంచిదని కాబోలు చుట్టూ చూసుకున్నాడతను.

"తడవకు రెండు చొప్పున రాత్రంతా వేయాలట...జ్వరం దిగిపోగానే ఆపివేయాలట... వంటి మీద గాయాలేవైనా వుంటే ఆయింట్‌మెంట్‌ని పూయాలట..." అంటూ సీట్లలు పడిన ఒక సత్తు లోటా నిండా నీళ్ళు నింపి అతనికి అందించాడు.

అందులోని నీళ్ళన్నిటినీ తనే తాగాలని పాడోకి అనిపించింది. సెల్‌మేట్‌కి ఇవ్వవలసిన టాబ్‌లెట్స్‌ని చూసేసరికి బలవంతంగా ఆ కోరికను అదుముకోవాల్సి వచ్చింది.

"నాతో మంచిగా వుంటే నిన్ను ఇక్కడ నుంచి విడుదల చేయించలేకపోయినా, ఇక్కడ వున్నంతకాలం ఏదో ఒక విధంగా ఆదుకుంటాను. బాగా ఆలోచించుకో... తెల్లవారుఝామున డ్యూటీ దిగిపోతాను నేను..." సాభిప్రాయంగా హెచ్చరిస్తూ యూనిఫాం జేబులో నుంచి ఇంకో బహుమతిని బయటికి తీసి కటకటాల్లోకి జారాడు కానిస్టేబుల్.

పాకిస్తాన్‌లో తయారుకాబడే లిక్కర్ సీసా అది. రెండు గుటకలు వేస్తే చాలు బాధలు, బరువులు తెలియని లోకానికి మనిషిని తీసుకుపోయే శక్తివంతమైన పానీయం.

పాటన్ రైల్వే బ్రిడ్జి దగ్గరికి పోయి తను చెప్పిన పాత్రను స్వాధీనం చేసుకోవటం వల్లనే తనకు అటువంటి రాజభోగం పట్టిందని అర్థమై ఆ బాటిల్‌ని అర్థంటుగా తీసుకున్నాడు పాడో.

అస్తవ్యస్తంగా పడి వున్న సెల్‌మేట్‌ని బలవంతంగా పైకి లేపి మొదటి బేచ్ మాత్రల్ని గొంతులోకి నెట్టాడు. సత్తులోటా లోని

నీళ్ళను కొద్ది కొద్దిగా గొంతులోకి పంపాడు.

అరగంట తరువాత కనిపించింది రిజల్ట్.. ఎగిరెగిరి పడటాన్ని మానుకుని ప్రశాంతంగా బంక్ మీదికి వరిగిపోయాడా వ్యక్తి.

మరో గంటసేపు వెయిట్ చేసి ఇంకో రెండు టాబ్‌లెట్లను అతని చేత మింగించారు షాడో. కొద్దిసేపటి సీటిని తాగించి, ఆయింట్‌మెంట్ ట్యూబ్‌ని చేతుల్లోకి తీసుకుంటుండగా కటకటాల ముందు ప్రత్యక్షం అయ్యారు అతని ఫ్రెండ్.

"ఇన్‌స్పెక్టర్‌గారొస్తున్నారు... దాచెయ్.. మాత్రల్ని, ముందుని దాచెయ్..." కంగారు నిండిన కంఠంతో హెచ్చరించి హడావుడిగా వెళ్ళిపోయాడు తన స్థానంలోకి.

మాత్రల్ని, మందుసీసాని తన బంక్‌మీద పెట్టి వాటిమీద వరిగిపోయారు షాడో. ఇంటరాగేషన్ గదిలో తగిలిన దెబ్బలన్నీ బరువు చేసినట్లు చిన్న చిన్నగా శబ్దాలుచేస్తూ, కాళ్ళు చేతుల్ని విదిలించడం మొదలు పెట్టాడు.

పోలీస్ బూట్లను టకటకలాడిస్తూ సెల్ ముందుకు వచ్చి లోపలికి తొంగి చూశాడు ఇంటరాగేషన్ గదిలో అతన్ని చింతకాయ కొట్టుడు కొట్టిన అధికారి.

"వాళ్ళిద్దరూ ఏమైనా మాట్లాడుకున్నారా?" చూసి చూసి సెంట్రీ డ్యూటీ చేస్తున్న షాడో ఫ్రెండ్‌ని అడిగా

తన సెల్‌మేట్ కోపం షాడో చేసిన పనుల్ని [illegible] అతనికి చెప్పలేదు ఆ కానిస్టేబుల్.

"వచ్చిన దగ్గర్నుంచి వంటిమీద దెబ్బల్ని చూసుకొని గోల చేయటం తప్ప ఇంకో పని ఏమీ వున్నట్లు క[illegible]టం లేదు సార్..... తల తిప్పి సెల్‌మేట్ వంక చూడను కూడా చూడ

లేదు....." అటెన్షన్‌లో నిలబడి వినయంగా సమాధానం ఇచ్చాడతను.

"జాగ్రత్తగా వాచ్ చేస్తూ వుండు... వాళ్ళు మాట్లాడుకుంటే జాగ్రత్తగా విని వెంటనే నాకు రిపోర్ట్ చెయ్యి ..." లోగొంతుకతో ఆర్డర్ ఇచ్చి ఎంత హఠాత్తుగా వచ్చాడో అంతే హఠాత్తుగా వెళ్ళిపోయారు ఆ అధికారి.

చలి జ్వరంతో సతమతమైపోతున్న సెల్‌మేట్‌తో తను మాట్లాడే విషయాలేమున్నాయో షాడోకి అర్థం కాలేదు... తామిద్దరూ కుమ్మక్కయి అక్కడి నుంచి జెండా పీకేయకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారేమోనని భావించి, పదినిముషాల తరువాత బంక్ మీది నుంచి దిగాడతను.

కానిస్టేబుల్ తెచ్చిచ్చిన మందు బాటిల్ మూత తీసి, అందులోని దారుణమైన లిక్కర్ వాసనలు సెల్ నిండా వ్యాపించకముందే గటగటా వుచ్చేసుకుంటూ వుండగా- కనిపించాయతనికి బంక్‌ల చాటు నుండి తలలు బయటపెడుతున్న ఎలుకలు రెండూ.

విపరీతమైన అసహ్యం ముఖంలో తాండవిస్తుండగా వాటిని పాదాలతో అణగదొక్కి హతమార్చే ప్రయత్నం చేయబోయాడు షాడో.

"వాటిని చంపటం నీ వల్ల కాదు బాయీ... అలికిడి అయిన మరుక్షణం బొరియల్లోకి పారిపోతాయి... ఇక్కడినుంచి ఈ స్టేషన్ వెనుక భాగంలో వుండే చేపల మార్కెట్ వరకూ వ్యాపించి వున్నాయి ఆ బొరియలు..."

జ్వరం పూర్తిగా కంట్రోల్ అయిపోయింది కాబోలు మెల్లిగా కనులు తెరిచి అతన్ని హెచ్చరించాడు సెల్‌మేట్.

ఎలుకల్ని గురించి మరిచిపోయి అతని దగ్గిరికి జంప్ చేశాడు షాడో... వొంటిని తాకి, ముఖాన్ని తడిమి తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు.

"నేనెవరినో తెలియకపోయినా వా కోసం ఎంతో పెద్ద రిస్కు తీసుకున్న నీ మంచితనానికి మారు ఏం చేయగలనో అర్థం కావటం లేదు..." అతని చేతుల్ని పట్టుకుని గద్గదమౌతున్న స్వరంతో అన్నారు ఆ వ్యక్తి.

సత్తు లోటాలో వున్న నీటినంతటినీ అతని చేత తాగించాడు షాడో.... అతని వంటి మీద అగుపిస్తున్న లాఠీ దెబ్బలన్నిటికీ కానిస్టేబుల్ తెచ్చిచ్చిన ఆయింట్‌మెంట్‌ని పూశాడు.

"నిద్రపో భాయీ ... హాయిగా పడుకుని ఆనందంగా నిద్రపో... నీరసం తగ్గి సరయిన శక్తి వచ్చే ఏర్పాట్లు రేపే చేస్తాను..." అంటూ తను కూడా తన బంకమీదికి చేరుకుని కనులు మూసుకున్నాడు.

తూర్పు దిక్కు తెల్లబడిన రెండు గంటలకు వచ్చింది పిలుపు షాడోకి. హెండ్ స్విక్‌ని పట్టుకున్న అధికారే స్వయంగా వచ్చి ఇంటరాగేషన్‌గదిలోకి తీసుకుపోయాడతన్ని.

గదిలోకి అడుగుపెట్టటం వరకే గుర్తున్నది షాడోకి...

మూడు మూరల పొడుగుండే పోలీస్ లాటీలను పట్టుకొని సిద్ధంగా వున్నారక్కడ మరో ఇద్దరు పోలీసు ఇన్‌స్పెక్టర్లు. అతన్ని లోపలికి వచ్చిన మరుక్షణం మర్దన కార్యక్రమాన్ని మహావేగంగా మొదలుపెట్టారు.

తలపగిలి ఎర్రటి రక్తపు ధారలు ముఖం మీదికి జారుతున్న సమయంలో సడన్‌గా లాటీలన్నీ క్రిందికి దించారు వాళ్ళు.

"నువ్వు భారతదేశం నుంచి ఎందుకు వచ్చావ్?" ముందుకు వంగి చటుక్కున ప్రశ్నించారు గదిలోకి తీసుకు వచ్చిన పోలీస్ అధికారి.

కదిలించడానికి వీలుకానంత భయంకరంగా వాచిపోయిన పెదవుల్ని ఎంతో కష్టం మీద స్వాధీనంలోకి తెచ్చుకుంటూ సమాధానం ఇచ్చాడు షాడో.

"రాజస్థాన్ పోలీసుల ఎద్దడి తీవ్రతరం అయింది. గుజరాత్ పోలీసులు వా మీద పెద్ద పెద్ద బహుమతులు ప్రకటించారు. ప్రాణాలు దక్కించుకోవడానికి పారిపోయి వచ్చాను"

"ప్రాణాలు దక్కించుకోవడానికి వచ్చావా లేక బంధా గాంగ్‌లో చేరి ఇక్కడ దోపిడీలు చేయడానికి వచ్చావా ?"

కరెంట్ షాక్ కొట్టినట్టయింది షాడోకి. ఆ విషయం బయట పడకుండా నేర్పుగా కప్పి పెట్టుకున్నాడు.

తను బంధాగాంగ్‌లో చేరటానికి వచ్చినట్లు ఎలా తెలిసింది వీళ్ళకి ? తనంతట తాను బయటపెడితే తప్ప ఎవరికీ తెలియని ఆ మాటను వీళ్ళు తమంతట తామే పూహించుకున్నారా లేక ఇంకెవరి ద్వారానయినా తెలుసుకున్నారా ?"

"చెప్పరా బద్మాష్... త్వరగా చెప్పు." ముఖంలో ముఖం పెట్టి కర్కశంగా అరుస్తున్న పోలీస్ అధికారి మాటలకు తల అర్థంగా తిప్పారు షాడో.

"పట్టివట్టి మాటలతో దారికిరాడు వీడు.. వేసేయండి.." పెదిమిలి బిగించి షాడో వోటిమీద పారుస్తూ మిగిలిన వారికి ఆర్డర్ ఇచ్చాడు ఆ అధికారి.

మరోసారి ప్రారంభం అయింది మర్దన కార్యక్రమం.

పదినిముషాలు కూడా పూర్తిగా గడవక ముందే ఎందుకూ పనికిరాని విధంగా చచ్చుబడినట్లు వ్రేలాడబడిపోయాయి షాదో చేతులు. వలుగులు పెట్టి పడిచినట్లు వివరీతమైన పెయిన్స్‌ని క్రియేట్ చేయసాగాయి పాదాలు.

తిరిగి రక్తాన్ని వెలువరించటం మొదలుపెట్టాయి తలమీది గాయాలు. ముఖంమీది నుంచి భుజాల మీదికి, అక్కడినుంచి బొట్లుబొట్లుగా క్రిందవున్న గచ్చు మీదికి జారి మడుగు కట్టసాగింది ఆ రక్తం.

బాధ... భరించరాని బాధ. ప్రాణాలు పోతే బాగుండునన్న అనుభూతి మనసును కలిచి వేస్తుండగా రక్తపు మడుగులో తల ఆనించి మగతగా పుండిపోయాడు షాదో.

"తీనుకు పొండి...తీనుకుపోయి సెల్‌లోకి వెట్టేయండి.." ఖంగుమంటున్న కంఠంతో ఆర్డర్ ఇస్తూ కక్షతీరకపోవడం వల్ల బూటుకాలిని వెనక్కి లాగి బలంగా తన్నాడు పోలీస్ అధికారి షాదో పక్కటెముకల మీద.

అదృష్టం కలిసి వచ్చింది షాదోకి. వ్రక్కటెముకలు విరిగిపోయినంత పెయిన్ మెదడును మెలిపెట్టటం ప్రారంభించేనరికి పూర్తిగా స్పృహను కోల్పోయాడు.

4

"నువ్వు బంధీ గాంగ్‌లో చేరటానికి వచ్చావని అనుమానం ఈ పోలీస్ నాయాళ్ళకు? చాలా బలంగా కలిగినట్లు తెలుస్తోంది... ఇక నిన్ను బ్రతకనీయరు వీళ్ళు. ఏదో ఒక విధంగా ఇక్కడి నుంచి పారిపోయే ప్రయత్నం చేయటం చాలా మంచిది !"

సాయంత్రం నాలుగు గంటల సమయంలో కాస్తంత తేరుకుని తల పైకి ఎత్తిన షాదోతో అన్నాడు అతని సెల్‌మేట్.

తను పలుకరిస్తే తప్ప తనంతటతానుగా సంభాషణ ప్రారంభించే అలవాటులేని అతని నోటివెంట అటువంటి మాటలు వినరావటం ఆశ్చర్యాన్ని కలిగించింది షాదోకి.

"దారుణమైన జ్వరంతో తల్లడిల్లిపోతున్న నాకు రెండోకంటివాడికి తెలియకుండా ట్రీటిమెంట్ ఇప్పించిన మనుషివి నువ్వు. గట్టిగా తలుచుకుంటే చిటికెలో ఇక్కడి నుంచి తప్పించుకోగలవు ? పారిపో భాయీ... పారిపోయి ప్రాణాలు దక్కించుకో!" మరి కొంచెం ముందుకు వంగి ఇంకోసారి హెచ్చరించాడు అతని సెల్‌మేట్.

పది క్షణాల పాటు తీవ్రంగా ఆలోచించి తన పరిస్థితిని అతనికి విడమరిచి చెప్పాడు షాదో.

వెనక్కిపోయే మార్గం ఎప్పుడో మూసుకుపోయింది. కాదుకూడదని అటుకేసి మొండిగా పోతే పరిహద్దు దగ్గిరే బంధించేస్తారు భారతీయులు. ఊచల వెనక్కి నెట్టి మక్కెలు విరిచేస్తారు. ఇక్కడి నుంచి తప్పించుకున్న మరుక్షణం అదే పని చేయటానికి పట్టుదలగా ప్రయత్నిస్తారు పాకిస్తాన్ పోలీసులు. పట్టుబడిన వెంటనే ఉరికంబం ఎక్కిస్తారు.

"ఎక్కడికని పోను భాయీ? ఎవరికీ కన్పించకుండా ఎక్కడ తల దాచుకోవాలి?" ప్రపంచంలోని నిస్సహాయతనంతా తన కంఠంలోకి రప్పించుకుంటూ ఆడిగాడు.

"ఇక్కడి నుంచి తప్పించుకున్న తరువాత ఈ పోలీసులు నిన్ను సమీపించలేని ఒక చోటును గురించి చెప్పనా?... చెప్పినట్లు

చేస్తావా?" లో గొంతుకతో అడిగాడు సెల్‌మేట్.

అతని మాటలు అర్థంకాకపోయినా అలాగేనని తలవూపాడు షాదో.

"నువ్వు ఎవ్వరినైతే కలుసుకోవాలని ఈ దేశంలోకి వచ్చావని అనుకుంటున్నారో, ఆ బంధీ దగ్గిరికే పంపిస్తాను.... అతని గాంగ్‌లో చేరితే వీళ్ళు నిన్నేమీ చేయలేరు?"

చాచిపెట్టి చెంప మీద ఎవరో కొట్టిన అనుభూతి కలిగింది షాదోకి. ఇంటరాగేషన్ గదిలో తగిలిన దెబ్బల వల్ల...మందగించిన మాటలు అలా వినబడుతున్నాయోమోనని కూడా అనిపించింది.

"ముక్కుమొహం తెలియని అపరిచిత వ్యక్తి నోటివెంట బంధీని గురించిన మాటలు వినబడడం నీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని నాకు తెలుసు. నీవెవరినో తెలియదు నీకు... అమ్మీ దాదాని నేను" ఇంకా కొంచెం ముందుకు వంగి లోగొంతుకతో చెప్పాడు సెల్‌మేట్.

కళ్ళు గిర్రున తిరుగుతున్న సెన్సేషన్ కలిగి ప్రక్కనే వున్న బంక్‌ని గట్టిగా పట్టుకున్నాడు షాదో.

అమ్మీదాదా! అలీబందర్ పట్టణంలో స్థావరం ఏర్పాటు చేసుకుని భారతదేశం నుంచి వచ్చే క్రిమినల్స్‌ని బంధీ దగ్గిరికి పంపించే మనిషి!! బంధీ జాడల్ని తెలుసుకోనేటందుకు పాకిస్తాన్ పోలీసులు ఆరెస్టు చేసిన మాస్టర్ బ్రెయిన్!!!

షాదో ముఖంలో ప్రతిఫలిస్తున్న భావాలను గురించి పట్టించుకోలేదు అమ్మీదాదా. తాము మాట్లాడుకుంటున్నదృశ్యం బయట వుండే గార్డు గమనించకుండా జాగ్రత్తలు తీసుకుంటూ. అక్కడినుండి తప్పించుకున్న తరువాత షాదో అనుసరించవలసిన

మార్గాన్ని అతిజాగ్రత్తగా వివరించాడు. అక్కడినుంచి తప్పించుకునే విధానం మీద సలహాలు మాత్రం ఇవ్వలేదు.

అగ్ని పర్వతంలా దుకదుకలాడుతున్న ఆలోచనలతో ఓపిక లేకపోయినా కాలుగాలిన పిల్లిలా పచార్లు ప్రారంభించాడు షాదో.

"బాగున్నావా భాయీ? పొద్దుట తగిలిన దెబ్బలు బరువు చేసి బాధపెడుతున్నాయా?" యథాప్రకారం రాత్రి ఎనిమిది గంటలకు డ్యూటీ ఎక్కుతూ షాదోని పలుకరించాడు అతనికి పరిచయం అయిన ఖానీస్థేబుల్.

వట్టి చేతులతో రాలేదతను. మీగడ అద్దిన ఎండు రొట్టెల్ని పట్టం కట్టించుకుని వచ్చాడు. మీడియం సైజులో వున్న ఒక సారా పాకెట్‌ని కూడా తీసుకువచ్చాడు.

"ఖాళీ అయిన వెంటనే నీ బంక్ ప్రక్కనే వున్న బొరియలోకి నెట్టేయ్. దాచి పెట్టటం కష్టమవుతుందని చెప్పి సీసా తీసుకురాలేదు" గుట్టు రట్టు అవకుండా వుండేందుకు మార్గాన్ని సూచిస్తూ తన స్థానంలోకి వెళ్ళిపోయాడు.

ఆ మాటల్ని ఆలకించిన మరుక్షణం పవర్‌ఫుల్ టార్చిలైటు మాదిరి ఫ్లష్ అయింది షాదో మనసులో ఒక ఆలోచన.

రొట్టెల పట్టాల్ని సెల్‌మేట్‌కి అందించి, సారా పాకెట్‌ని తాను ఖాళీ చేసేశాడు. ఖాళీ అయిన తరువాత కూడా దారుణమైన వాసనలు వెదజల్లుతున్న మైనపు సంచిని వుండగా చుట్టి బంక్ ప్రక్కనేవున్న బొరియలోకి నెట్టబోతుండగా కనిపించాయతనికి ఆ మూషిక రాజులు.

సారా వాసనకు ఆకర్షించబడ్డాయో లేక మీగడ పూసిన

రొట్టెల్ని వసిగట్టి బయలుదేరేయోగాని అంతకుముందు రొ
అతను తమ మార్గానికి అడ్డుగా పెట్టిన సారా సీసాను బయటి
నెట్టుకుంటూ సెల్‌లోకి వచ్చేశాయి.

"మీ రాకకోసమే ఎదురుచూస్తున్నా మైడియర్ ఫ్రండ్స్... మీ
సహాయంతోనే ఇక్కడి నుంచి తప్పించుకోవాలని అను
కుంటున్నా" అంటూ బయటికి వచ్చేసిన ఖాళీ సీసాను చేతుల్లో
తీసుకుని బంక్ అంచుకేసి బలంగా అదిమాడు షాడో.

ఫట్‌మని శబ్దం చేస్తూ నిట్టనిలువుగా విచ్చుకున్నది ఆ సీసా
పదునైన డాగర్ మాదిరి పొరుగాటి గాజు పెంకు ఒకటి షాడో
చేతుల్లో మిగిలి పోయింది.

అతని ఆలోచన ఏమిటో అర్థంకాక అలాగే గుడ్లు
అప్పగించి చూస్తున్నాడు అమ్మిదాదా?

అతని చేతుల్లో వున్న రొట్టెల కేసి ఆత్రంగా చూపులు
పంపిస్తున్న ఒక మూషికం మీద దాడి చేశాడు షాడో హఠాత్తుగా
పాదంతో బలంగా అదిమి, చేతిలోని గాజు పెంకుతో కుత్తుకను
కత్తిరించేశాడు.

భయంతో వణికిపోతూ బొరియ దగ్గరికి పారిపోవాలి రెండు
ఎలుక.ఆ చుట్టు పట్ల ఎక్కడా అగుపించకుండా మటుమాయం
అయిపోవాలి.

అటువంటి పనులు ఏవీ చేయకుండా, నిర్మొహమాటంగా
ఎగబడింది అది ప్రాణాలు కోల్పోయిన తన జోడీ శరీరం మీదికి.

గాజు పెంకు సహాయంతో మరింతగా చిన్నాభిన్నం చేశాడు
షాడో ప్రాణాలు పొగొట్టుకున్న ఎలుక శరీరాన్ని. రక్తం ఓడుతున్న
ఆ అవశేషాల్ని బొరియ దగ్గరికి జరిపి ఊపిరి బిగపట్టాడు.

స్టేషన్ వెనుక భాగంలో వున్న చేపల మార్కెట్ దాకా ఆ
బొరియ విస్తరించి వున్నదని అమ్మిదాదా చెప్పిన మాటలు
యదార్థమే అయితే, మరో నిముషంలోనో రెండు నిముషాల్లోనే
కనిపించి తిరుతుంది రిజల్ట్. రెండో నిముషం గడిచి నాలుగు
సెకండ్లు కూడా పూర్తి కాకముందే ఎగురుకుంటూ బొరియలో
నుంచి బయటికి వచ్చాయి మరొరెండు మూషికాలు.

గాజుపెంకును బలంగా విసిరి వాటిలో ఒక జీవాన్ని
శపేమనిపించాడు షాడో. రక్తసిక్తమైన ఆ శరీరాన్ని బొరియ దగ్గరే
పొక్కిపట్టి వుంచాడు.

రక్తపు వాసన పూర్తిగా వ్యాపించింది కాబోలు - ఒక దాని
తరువాత ఒకటిగా బయటికి రావటం మొదలెట్టాయి. మార్కెట్
బొరియలో వున్న మూషికాలు అన్ని. కిచకిచమని శబ్దాలు చేస్తూ
ఆక్రమించుకోవటం మొదలుపెట్టాయి.

"ఎలుకలు బాబోయ్ ఎలుకలు..కాపాడండి బాబోయ్..
మమ్మల్ని కాపాడండి" అని గావుకేకలు ప్రారంభించాడు షాడో.
పొరికిన మూషికాన్ని పొరికినట్లే కటకటాల బయటికి తన్నుతూ
పంతులు మొదలుపెట్టాడు.

గుంపులు గుంపులుగా ప్రత్యక్ష్యం అయిన ఆ క్రూర జీవుల్ని
గమనించే సరికి మతిపోయినంత పని అయింది కానిస్టేబుల్‌కి.
షాడో కంటే బిగ్గరగా అరుస్తూ కారిడర్‌ని వదిలి స్టేషన్ ముందు
భాగంలోకి పరుగు తీశాడతను.

క్షణం కూడా ఆలస్యం చేయకుండా కటకటాల దగ్గరికి
పరుగుని షర్ట్ కాలర్ క్రింద తదుముకున్నాడు షాడో.

అతని ఆస్తిపాస్తులన్నింటినీ వశపరుచుకో గలిగారు కాని,

కాలర్ క్రింద నిక్షిప్తమై వుండే సూది వంటి లాక్ పించ్‌ని మాత్రం గమనించలేకపోయారు అక్కడి పోలీసులు.

గతంలో ఎన్నో సమయాల్లో, ఎన్నెన్నో విధాలుగా తనకు సహాయపడిన ఆ సాధనాన్ని బయటికి తీసి కటకటాలకు బిగించి వున్న తాళంలోకి జొనిపాడు షాడో. మీదికి పాకే ప్రయత్నాలు చేస్తున్న మూషికాలన్నిటినీ కారిడార్‌లో పడేటట్లు విదిలించి కొడుతూ రెండే రెండు క్షణాల్లో తాళాన్ని తెరిచేశాడు.

తన కనుల్ని తనే నమ్మలేనట్లు చూస్తున్న అమ్మీదాదాకి అర్థంటుగా సైగచేసి కారిడార్‌లోకి పాతుండగా ఎదురైనారు అరడజనుమంది కానిస్టేబుల్స్.

వారిని చూసి భయపడలేదు షాడో. వెనుతిరిగి సెల్‌లోకి పారిపోయి రాలేదు.

"రక్షించండి... ఈ ఎలుకల బారినుంచి మమ్మల్ని కాపాడండి..." అని గావుకేకలు పెడుతూ వారికి ఎదురుపోయాడు.

గుంపులు గుంపులుగా కారిడార్‌లోకి వచ్చేస్తున్న మూషికసైన్యాన్ని చూసి అదిరిపోయారు ఆ కానిస్టేబిల్స్.

సెల్‌లో వుండాల్సిన బందీలు బయటికి ఎలా వచ్చారో తెలుసుకోవాలన్న ఆలోచన వారికి అసలు రాలేదు.

బూట్లచప్పళ్ళతో స్టేషన్‌ని దద్దరిల్లజేస్తూ వెనక్కి పరుగుతీశారు...

అడుగు తీసి అడుగు వేయటానికి ఎంతగానో కష్టపడుతూ అమ్మీదాదా చేయి పట్టుకుని స్టేషన్ వెనుక భాగంలోకి దారితీసే సైడ్ ఎంట్రన్స్ నొకదాన్ని ఎంచుకున్నాడు షాడో.

ఆయుధాలు పట్టుకొని రౌండ్ ది క్లాక్ డ్యూటీ చేసే సెంట్రీలు

అక్కడ తనకు ఎదురుపడరని అతనికి నమ్మకం.

సెంట్రీలను గురించే ఆలోచించాడుగాని, అక్కడ వుండే టాయిలెట్స్‌ని గురించి వూహించలేకపోయాడతను.

చిన్న పిల్లలు ఆడుకునే గోరుంబిళ్ళ సైజులో వుండే పెద్ద నాటుపాగాకు చుట్ట నొకదాన్ని నోటిలో పెట్టుకుని అప్పుడే ఇవతలికి వస్తున్నాడు సివిల్ డ్రస్‌లో వున్న కానిస్టేబిల్ ఒకతను.

వెనుతిరిగే అవకాశం లేకుండా పోయింది షాడోకి. ప్రక్కగా దూకి ఎక్కడయినా శల దాచుకుందామనే ఆలోచన చేయటానికి కూడా లేదు వ్యవధి.

అతను అరిచి కేకలు పెట్టటం అంటూ జరిగితే అంతవరకూ పడిన కష్టం అంతా మట్టి కొట్టుకుపోవటం గ్యారంటీ అని అర్థం అవుతూనే ఉన్నా, అలాగే వెళ్ళిపోయాడు ముందుకి.

"హేయ్... ఎవరు నువ్వు? ఎవరు?" నోటిలోని చుట్టను బయటికి తీయకుండానే ప్రశ్నించాడు కానిస్టేబిల్ ఆశ్చర్యంగా చూస్తూ.

"నేనే సార్... నేనే... రాజూ మియాని..." అతనికి తనకి మధ్యన వున్న దూరాన్ని కనులతోనే అంచనా వేసుకుంటూ సమాధానం ఇచ్చాడు షాడో.

మరో పది అడుగుల దూరం వెళ్ళగలిగితే ....

వెండిగజ్జెలు కట్టుకుని గంతులు వేస్తున్న షాడో అదృష్టదేవత సరిగ్గా అప్పుడే ఆసేసింది తన గంతుల్ని.

షాడోతో సరిసమానంగా అడుగులు వేయటానికి విల్ పవర్‌నంతా కూడగట్టుకుంటున్న అమ్మీదాదాని చూడనే చూశాడు ఆ కానిస్టేబిల్.

"ఖడ్‌జావ్.. ఖడ్‌జావ్.." అని అరుస్తూ ఎగిరి దూకాడు ముందుకి.

జాగ్రత్తలన్నిటినీ గాలికి వదిలేసి, అమాంతంగా పైకిలేచాడు షాడో.

శరీరంలో వున్న శక్తివంతా ఎడమ పాదంలోకి ప్రతిక్షేపించుకుంటూ డెలివరీ చేశాడు ఒక ఫ్రంట్ కిక్‌ని.

రెండు టన్నుల బరువుంటే బండరాయి వచ్చి గుండెలకు గుద్దుకున్నట్లు బాధపడుతూ వెనక్కి దొర్లాడు కానిస్టేబిల్.

అతని మీదినుంచి జంప్ చేశాడు షాడో. అమ్మీదాదాని హెచ్చరిస్తూ అక్కడికి యాభై అడుగుల దూరంలో వున్న ప్రహరీ గోడకేసి దూసుకుపోయాడు.

"ఇంత తేలికగా ఈ నరకంలోనుంచి బయటపడగలవని నేను కలలో కూడా అనుకోలేదు భాయీ ....నువ్వు మామూలు మనిషివి కాదు....." ఆయానంతో వుక్కిరి బిక్కిరి అవుతున్న అతన్ని మెచ్చుకోకుండా వుండలేకపోయాడు అమ్మీదాదా.

ఈ నరకంలోనుంచి బయటపడటం ఇంకా పూర్తికాలేదనే విషయాన్ని అతనికి చెప్పలేదు షాడో.

పది అడుగుల ఎత్తుకు కాస్తంత ఎక్కువే వున్నట్లుఅగుపిస్తోంది ప్రహరీగోడ. దాన్ని అధిగమించి అవతలిప్రక్కకు చేరుకునే లోపల -

ఆపైన ఆలోచించటానికి మనస్కరించలేదతనికి. ఖర్మకాలి మళ్ళీ పట్టుబడటం అంటూ జరిగితే తన పరిస్థితి ఎలా తయారవుతుందో వూహించుకునేసరికి ఫ్రెషగా ప్రత్యక్షం అయ్యాయి అతని ముఖం మీద మరికొన్ని స్వేదబిందువులు.

ప్రహరీగోడ అల్లంత దూరంలో వుండగానే అడుగుల వేగాన్ని పెంచేశాడతను. ఉపిరి బిగపట్టి అమాంతంగా గాలిలోకి ఎగిరాడు.

ప్రహరీ అంచుల్ని అందుకుని అతను పైకి చేరుకుంటున్న సమయంలోనే ముంచుకు వచ్చింది అతని భయపడుతున్న ప్రమాదం.

గుండెలమీద తగిలిన దెబ్బనుంచి తేరుకున్నాడు క్రిందపడిన కానిస్టేబిల్. మోచేతుల్ని నేలకు ఆనించి తల ఎత్తుతూ సైరన్ మాదిరి గొంతును విప్పాడు.

ప్రహరీ గోడ పై భాగంలో పట్టును గట్టిగా చిక్కించుకొని, అమ్మీదాదా కోసం క్రిందికి వంగాడు షాడో. పళ్ళు బిగపట్టి అతన్ని పైకి చేరుకోబోతుండగా, ఫలితాన్ని చూపించటం మొదలుపెట్టాయి కానిస్టేబిల్ అరుపులు.

బరువైన రైఫిల్స్‌ని పట్టుకుని బిలబిలలాడుతూ వచ్చేశారు, ఎలుకల్నిచూసి స్టేషన్ ముందు భాగంలోకి పారిపోయిన కానిస్టేబిల్స్.

ప్రహరీ దగ్గరి దృశ్యాన్ని గమనించగానే నిర్మొహమాటంగా ఓపెన్ చేశారు ఫైరింగ్‌ని.

పట్టుజారి తనకూడా క్రింద పడిపోకుండా జాగ్రత్తపడుతూ అమ్మీదాదాని పైకి లాగేశాడు షాడో. పిచ్చుకల మాదిరి రివ్వు రివ్వున వస్తున్న రైఫిల్ బుల్లెట్లకు దొరకకుండా అవతలి ప్రక్కకు దూకేశాడు.

5

"హెచ్చరిక... ఆలీబందర్ పౌరులకు పోలీస్ వారి హెచ్చరిక ..."

చెవులు చిల్లులు పడేటట్లు ఎనౌన్స్ చేస్తూ దూసుకువచ్చిన పోలీస్ వ్యాన్‌ని గమనించి ఎక్కడి వారక్కడ ఆగిపోయారు టూలవున్ ఏరియాలో వుండే తైంతీస్ చౌరాస్తాలోని పౌరులు.

"కదలండి అందరూ... కదిలిరండి. పెంట్రల్ స్టేషన్ నుంచి తప్పించుకున్న బందీలను పట్టుకోవడంలో మాకు సహాయం చేయండి... కదలండి..."

చౌరాస్తా మధ్యలో ఆగినట్లే ఆగి అందర్నీ హెచ్చరించిందా వ్యాన్. బ్రేక్‌నెక్ స్పీడ్‌తో ముందుకు దూసుకుపోయింది.

కర్రలు, కత్తులు, పవర్‌పుల్ టార్చిలైట్లను పట్టుకుని పోలీస్‌వ్యాన్ వెనుకే ప్రత్యక్షం అయిందొక పెద్దగుంపు.

విపరీతమైన ఎగ్జాయిట్‌మెంట్‌తో వణికిపోతూ ఆ గుంపును అనుసరించారు తైంతీస్ చౌరాస్తా పౌరులు.అరుపులతో, కేకలతో దారుణమైన హడావుడిని క్రియేట్‌చేస్తూ, సందుల్ని గొందుల్ని గాలించటం మొదలుపెట్టారు.

"మనం ఇటుగా రావటం పెద్ద పొరపాటయి పోయినట్లు కనిపిస్తోంది భాయీ... ఈ బటాచోర్లు గమనించటం అంటూ జరిగితే మన పని అయిపోయినట్లే..." తడి ఆరిపోయిన పెదవుల్ని నాలుకతో తడుపుకుంటూ షాడో చెవిలో అన్నాడు జమ్మిదాదా.

చౌరాస్తాకు పాతిక గజాల దూరంలో వున్న ఒక కాఫీహోటల్ ప్రక్కనే పేవ్‌మెంట్ మీద ముడుచుకు కూర్చునివున్నారు షాడో.

మాట్లాడవద్దని కనులతోనే సైగచేశారు.

పారిపోయివచ్చిన బందీలు అలా పబ్లిక్‌గా నడిరోడ్డుమీదే బైటాయించి వుంటారని అనుకోకపోవటం వల్ల, సందులు గొందుల మీదే కాన్‌సన్‌ట్రేట్ చేస్తున్నారు వారికోసం వెతుకుతున్న పౌరులు...

అనవసరమైన సంభాషణలతో వారి దృష్టిని తమకేసి ఆకర్షించుకోవటం దేనికి??

అయిదు నిమిషాల పాటు అదుముకోగలిగాడు అమ్మిదాదా. ఆరో నిమిషంలో తిరిగి షాడో చెవి దగ్గిరికి జరిగాడు.

మోచేతిని వెనక్కి జరిపి అతని గుండెల మీద గట్టిగా పొడవాలని అనుకున్నాడు షాడో. నోటిని తెరిస్తే మర్యాద దక్కదని గట్టిగా వార్నింగ్ ఇవ్వాలని కూడా అనుకున్నాడు.

ఆరెండు పనుల్లో ఒక్కటి కూడా చేయటం చేతకాలేదతనికి.

అమ్మిదాదా గుండెలకు బలంగా తాకబోతున్న అతని మోచేయి కరెంట్ షాక్ కొట్టినట్లు మధ్యలోనే వెనక్కివచ్చేసింది. నోటిలోని మాట నోటిలోనే ఆగిపోయింది.

"ఏమయింది భాయీ నీకు? ఆర్ యూ ఆల్ రైట్??" లోగొంతుకతో ఆదుగుతూ ప్రక్కకు తిరిగి అమ్మిదాదా ముఖంలోకి చూశాడు.

అతని చెవిలో గుసగుసలాడే ప్రయత్నాన్ని విరమించుకుంటూ చిన్నగా నవ్వి తల విదిలించాడు అమ్మిదాదా.

"నా పని అయిపోయింది భాయీ... ఇంకో నాలుగైదు నిమిషాల్లో ఈ బాధలు, బరువుల నుంచి శాశ్వతంగా విముక్తి లించబోతున్నది" అంటూ అతి నెమ్మదిగా క్రిందికి వాలిపోయాడు.

అదిరిపడి అతని మీదికి వంగాడు పాడో.

అమ్మిదాదా కాలర్ బోన్‌కి కొంచెం వెడంగా తగిలింది ప్రహ్లాద్ దగ్గిర కానిస్టేబిల్స్ ప్రయోగించిన బుల్లెట్ ఒకటి...

వాటర్ టాప్‌లోనుంచి వచ్చినట్లు వేగంగా బయటికి వస్తోంది రక్తం... అతని శక్తిని అతి స్పీడ్‌గా హరించివేస్తోంది.

అంత పెద్దదెబ్బ తగిలిన తరువాత కూడా అతను తనలో నరినరానంగా ఎలా వరుగులు పెట్టగలిగాడో అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తూ, నిస్సహాయంగా చుట్టూ చూశాడు పాడో.

"నా కోసం అనవసరమైన చిక్కులు తెత్తిమీదికి తెచ్చుకోవద్దు దోస్త్... నాగురించి బాధపడి నీ మనసును పాడుచేసుకోవద్దు..." క్షణక్షణానికి బలహీనమైపోతున్న కంఠంతో అతి నెమ్మదిగా హెచ్చరించాడతన్ని అమ్మిదాదా.

ఆ మాటలతో వదిలిపోయింది పాడోని ఆవరించుకున్న అసందిగ్ధ స్థితి.

"డాక్టర్ దగ్గిరికి తీసుకు పోతాను భాయీ.. కాస్తంత ఓపిక పట్టవంటే నీకు చక్కటి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తాను..." అంటూ అతని భుజాలు పట్టుకుని పైకి లేపటానికి ప్రయత్నించాడు.

నడుములు విరిగిపోయిన రబ్బరు బొమ్మలా బ్రేలారబడిపోయింది అమ్మిదాదా శరీరం... మాట్లాడుతూ మాట్లాడుతూ వుండగానే అనంత విశ్వంలోకి ఎగిరిపోయాయి అతని ప్రాణవాయువులు.

ఎంతవద్దని అనుకున్నా కనుకొలకల చివర్లకు పరిగెత్తుకు వస్తున్న రెండు కన్నీటి బిందువుల్ని ఎంతో ప్రయత్నం మీద కనులలోనే ఆపుకున్నాడు పాడో.

"నా పని పూర్తి చేసుకోవటానికి నిన్ను తెచ్చుకొన్నాను... నీ అంగీకారంతో నిమిత్తం లేకుండా బయటికి లాక్కువచ్చి నీ మరణానికి కారకుడిని అయ్యాను... నన్ను క్షమించు భాయీ... నా తప్పును మన్నించు..." అనుకుంటూ అతన్ని సరిగ్గా పడుకోబెట్టే ప్రయత్నం చేస్తుండగా, మరోసారి దూసుకువచ్చింది అంతకుముందు ఆటుగా పాయిన పోలీస్‌వ్యాన్.

ఏకకాలంలో పేవ్‌మెంట్స్‌ని ఆశ్రయించుకునే అనామకుల నందర్నీ వాన్‌లోకి నెట్టించి స్టేషన్‌కి తీసుకుపోయే అలవాటు వున్నది కాబోలు సడన్ బ్రేక్‌తో వాన్‌ని ఆపించి విండోలో నుంచి తలబయటికి పెట్టాడు ముందు సీట్లో కూర్చుని వున్న ఇన్‌స్పెక్టర్.

"ఎవరు బే నువ్వు? ఏం చేస్తున్నావక్కడ??" ఖంగుమంటున్న కంఠంతో పాడోని అడిగాడు.

అమ్మిదాదా గాయంలోనుంచి బయటికి వచ్చిన రక్తం, అతని కంటపడకుండా అడ్డుగా నిలబడుతూ వంగి వంగి సలాం చేశాడు పాడో.

"రెక్కాడితేగాని డొక్క నిండని కష్టజీవులం సార్... రిక్షాలు లాక్కుకుని బ్రతికేందుకు ఈ రోజే ఇక్కడికి వచ్చిన గ్రామస్థులం" వినయాతి వినయంగా తన గోడును వెళ్ళబోసుకున్నాడు.

"నడిరోడ్డు మీద విచారాలు పరిచి మాప్రాణాలు తోడేస్తున్నారు మీరు. ఇంకోసారి ఈ చిట్టు పట్ల కనిపించారంటే మక్కెలు ఎరగదీసి లాకప్‌లోకి నెట్టిస్తాను..." కోపంగా అంటూ సీటుకు కూర్చున్నాడు ఆ ఇన్‌స్పెక్టర్.

పారిపోయిన బండిలను గురించే అతను ఆలోచిస్తూ

వుండటం వల్ల, అలా మాటలతోనే సరిపెట్టటం జరిగిందని గ్రహించి,తేలికగా నిట్టూర్చాడు పాడో. అవకాశం వుండగానే అక్కడినించి అవతలికి పోవటం మంచిదనే ఆలోచన అతని మనస్సులోకి ఎంటర్ అవుతూ వుండగానే – ముంచుకు వచ్చింది ప్రమాదం మరో యాంగిల్‌లో నుంచి.

పోలీస్‌వాన్ ఆగటాన్ని గమనించగానే నాలుగు గ్లాసుల నిండా వేడివేడి చాయ్‌ని నింపుకొని రోడ్డు మీదికి బయలుదేరాడు కాకా హోటల్ యజమాని.

వాలుగు అడుగులే వేశాడతను. అయితో అడుగు వేయబోతుండగా అతని కంటపడింది అమ్మీదాదా శరీరం మీదినుంచి సేవ్‌మెంట్ మీదికి జారి మడుగు కట్టిన రక్తం.

"అయ్యబాబోయ్... రక్తం...రక్తం..."ఎక్కడివాడక్కడే ఆగిపోతూ అందోళన నిండిన కంఠంతో అరిచాడు బిగ్గరగా.

"అయిపోయింది బ్రదర్ నాపని... నీ శరీరాన్ని అవతలికి తీసుకుపోయి మర్యాదపూర్వకమైన ప్రదేశంలో వదిలి పెడదామని అనుకున్నాను.... అందుకు కావల్సిన వ్యవధి లేకుండా పోయింది ఇప్పుడు..."జీవం లేని అమ్మీదాదాని వుద్దేశించి తనలో తాను అనుకుంటూ అవతలకు జంపచేశాడు పాడో.

"పట్టుకో... ఆ బద్మాష్‌ని పట్టుకో.."గొంతు చినిగి పోయే శృతిలో హోటల్ యజమానికి ఆర్డర్ ఇస్తూ వాన్‌లోనుంచి క్రిందికి దూకేశాడు ఇన్‌స్పెక్టర్.

సందులు, గొందులు గాలిస్తున్న గుంపులన్నీ మెయిన్ రోడ్డు మీదికి రావటం జరిగితే తను సూపర్‌లో పడటం గారెంటీ అని గ్రహించి శరీరంలోని శక్తినంతా పాదాల్లోకి తెచ్చుకున్నాడు పాడో.

వంద గజాల దూరం పోయిన తరువాత అగుపించిన ఒక చీకటి సందులోకి ఎంటర్ అయినాడు.

మరో వంద గజాల దూరం కూడా పోకముందే అగుపించిందతనికి విశాలమైన మైదానంలా వున్న ఒక పెద్ద ఖాళీ స్థలం.

పయాజీ గుట్టలకు కొంచెం దక్షిణంగా వుండే క్వారీల నుంచి అరుదైన చలువరాళ్ళను సేకరించే బంజారీ తండా ఒకటి విశ్రాంతి తీసుకుంటోంది అక్కడ.

ముందు కాళ్ళకు బంధాలు వేయటం వల్ల ఇష్టం వచ్చినట్లు కదిలేందుకు వీలు కుదరక అనహనంగా విదిలిస్తున్నాయి, చలువరాళ్ళను మోసేటందుకు ఆ తండా వుపయోగించే గార్ధభాలు.

వాటికి అల్లంత దూరంలో కటిక నేలమీద చిరిగి చాపలు పరుచుకుని నిద్రలు పోతున్నారు తండా మెంబర్లు.

పగలంతా వీధుల వెంట తిరిగి అమితంగా కష్టపడటం వల్ల, తమ చుట్టూ జరుగుతున్న గొడవగాని, గోలగాని వారి చెవులకు చేరటంలేదు.

వారి ప్రక్కనుంచి దూసుకుపోయే ఆలోచనను అర్థంటుగా విరమించేసుకొని చింకి చాపలన్నిటినీ నిశితంగా పరిశీలించి చూశాడు పాడో.

మెంబర్లందరికీ ఒకింత వెడంగా కాస్తంత మంచి ప్రదేశంలో నిద్రించి వున్న ఒక ఆకారాన్ని గమనించి వేగంగా దగ్గిరికి వంటిమీద చేయి పడగానే తలగడ క్రింద దాచుకున్న

తల్వార్ నొకదాన్ని అందుకోబోతున్న ఆ ఆకారపు చేతి
అడ్డుకుంటూ, తను చిక్కపడిన పరిస్థితిని మూడు ముక్కల
వివరించి చెప్పేశాడు.

"పట్టుబడితే గాలిలో కలిసిపోతాయి నా ప్రాణాలు
పట్టుబడకుండా నన్ను రక్షించగలిగితే నువ్వు కోరినంత డబ్బు
ఇస్తాను..." సందు మొగదలకు చూస్తూ మంచి ప్రపోజల్
వినిపించాడు.

"ఎవరినైనా పాడిచేసి వస్తున్నావా?" అడిగాడు ఆ వ్యక్తి, తన
అడ్డం తిప్పాడు షాడో.

"ఎక్కడయినా దొంగతనం చేసి వస్తున్నావా?"

అనవసరమైన ప్రశ్నలతో కాలహరణం చేస్తే పోలీసులు
సందులోకి వచ్చేస్తారని తెలుస్తూనే వున్నా తొందరపడలేదు
షాడో... అవునన్నట్లు తల వూపాడు రెండో ప్రశ్నకు.

చిన్నగా నవ్వి అతని చేతిని పట్టుకున్నాడు ఆ వ్యక్తి. పక్కకు
అడుగులు అవతలికి తీసుకుపోయి, గార్బాలకు దగ్గరగా
పడుకొని వున్న ఆకారాన్ని చూపించాడు.

ఆ పైన అతని సూచనల కోసం ఎదురుచూడలేదు షాడో.
కన్నుమూసి కన్ను తెరిచేటంతలో ఆ ఆకారం కప్పుకుని వున్న
కంబళిలోకి దూరిపోయాడు.

పాతిక అంకెలు పూర్తిగా లెక్కపెట్టకముందే సందులోకి
వచ్చేసింది గుంపు... పవర్‌ఫుల్ టార్చిలైట్లను ఫోకస్ చేసి
తండానంతా నిద్ర లేపేసింది.

కంబళికి వున్న ఒక చిన్న చిరుగులోనుంచి ఆ గోలనంతా
గమనిస్తూనే వున్నాడు షాడో. తండా మెంబర్లందరూ లేచి

కూర్చుంటూ వుండగా, తనొక్కడే పడుకొని వుండటం అనుమానానికి దారి తీస్తుందేమోనని అనుకుంటూ వుండగా- జరగనే జరిగింది అతను అనుకున్నంతా...

"అతనెవరు? అతన్ని కూడా నిద్ర లేపు..." భంగుమంటున్న కంఠంతో తండా పెద్దను హెచ్చరించాడు గుంపును లీడ్ చేసి తీసుకువచ్చిన ఇన్‌స్పెక్టర్.

చల్లబడిపోయాయి షాడో అరిచేతులు.

పత్తువకొద్దీ పరుగులు తీయకుండా, అక్కడ ఆగిపోవటానికి నిర్ణయించుకున్న తన బుద్ధితక్కువ తనాన్ని నిందించుకుంటూ, పక్కబలం చూపించే మార్గం ఏదైనా వున్నదేమో అన్వేషించటానికి తలను తిప్పబోతుండగా, అతని మెదచుట్టూ చేతిని చుట్టింది పక్కనే వున్న ఆకారం.

వయసులో వున్న ఆడపిల్లకు సంబంధించిన చేయి అది, అని గ్రహించి ఖంగారుగా వదిలించుకోబోయాడు షాడో.

వదలలేదా ఆకారం... రెండో చేతిని కూడా తీసుకువచ్చేసింది వుపయోగంలోకి. అంతటితో ఆగకుండా చటుక్కున మీదికి దొర్లి వూపిరి తీసుకోవటం కష్టమయ్యేటంత గాఢంగా కౌగలించుకున్నది.

"ఏం జరుగుతున్నదక్కడ? ఆకంబళిలో వున్నది ఎవరు?" మరింత గట్టిగా అడుగుతూ, ప్రక్కన వున్న పొరుడి చేతిలో నుంచి టార్చిలైటును తను తీసుకున్నాడు పోలీస్ ఇన్‌స్పెక్టర్.

కొంపలన్నీ అంటుకు పోయినట్లు గొంతెత్తి అరిచాడు తండా పెద్ద.

"కొత్తగా పెళ్ళయిన జంట మీదికి లైటు వేయటం భావ్యంగా

వుండా తీసేయండి. ముందా లైటును తీసేయండి..."" గద్దిస్తూ ఇన్‌స్పెక్టర్ దారికి అడ్డు నిలుచున్నాడు.

"ఇళ్ళూ వాకిళ్ళూ లేని వాళ్ళం మేము. ఈ భూమి తల్లి నమ్ముకుని బతుకుతున్న వాళ్ళం. డబ్బులున్న మారాజుల మాడి పట్టే మంచాలు, పడక గదులు మాకు ఎక్కడినించి వస్తాయి. ఎక్కడవీలయితే అక్కడే కాపరాలు చేసుకోవాలి మేము.. అటువంటి పరిస్థితుల్ని అంతకు ముందు ఎన్నింటినో ఫేస్ చేసి వున్నది కాబోలు - వెంటనే అందుకున్నది నడివయస్సున్న ఒకర్తె.

చటుక్కున టార్చిని ఆఫ్ చేసేసి తన వెనుక నిలబడి పొరుల వంక చూశాడు ఇన్‌స్పెక్టర్.

"ఇప్పటికి నాలుగు రోజుల నుంచీ ఇక్కడ వుంటున్నారీళ్ళు..." వెంటనే అన్నాడు ఒక పొరుడు.

ముందుకు వచ్చి కంబళిలోకి తొంగి చూసే ఆలోచనని విరమించుకున్నాడు ఇన్‌స్పెక్టర్. తమకు కావల్సిన బద్మాష్ అటుకేసి రావడం జరిగితే వెంటనే పట్టుకోవాలని అర్థర్ ఇచ్చి నందు చివరి భాగం వైపు దారి తీశాడు.

పందులోని సందడి తగ్గుముఖం పట్టగానే నిద్రలు లేచి తండా మెంబర్లందరూ తన దగ్గరికి వస్తారని అనుకున్న షాడో ఆశాభంగమే ఎదురయింది.

ఎవరి పడకల మీద వాళ్ళు కామ్‌గా పడుకుని క్షణాల మీద నిద్రలలోకి జారిపోయారు వాళ్ళు. తండా పెద్దకూతుర్ని అవతలకి నెట్టి, చినుగుల చాప మీది నుంచి లేవటానికి ట్రై చేశాడు షాడో.

లేవనీయలేదా పిల్ల.

శివమెత్తిన నాగినిలా నిట్టూర్పులు విడుస్తూ అతన్ని పూర్తిగా ఆక్రమించుకున్నది.

6

"ఆగండి... అక్కడే ఆగండి!!"

ఖంగుమంటున్న కంఠంతో అర్థర్ ఇచ్చాడు ఆలీ బందర్ పట్టణం నుంచి పీలూ నగరానికి పోయే మెటల్ రోడ్డు మీద మకాం పెట్టిన హెడ్ కానిస్టేబిల్ ఒకతను.

బరువైన రైఫిల్స్‌ని భుజాలకు తగిలించుకుని, రోడ్డు ప్రక్కన నిలబడివున్నారు మరో పది మంది కానిస్టేబుల్స్.

వచ్చిన దారినే పట్టణంలోకి పారిపోవడం మంచిదనే ఆలోచనను అతి ప్రయత్నం మీద మనసులో నుంచి నెట్టివేస్తూ, ప్రక్కకు చూశాడు షాడో.

పందేలు వేయటానికి పనికివచ్చే కోడి పుంజుల్ని పెద్ద గంపలో పెట్టి, నెత్తికి ఎత్తుకుని వున్నది బంజారా పిల్ల. వయ్యారంగా అడుగులు వేస్తూ అతని ప్రక్కనే నడుస్తోంది.

"తల ఎత్తకుండా నిలబడితే నిన్ను ఎవరూ గుర్తుపట్టలేరు. ఎవరికైనా అనుమానం వస్తే నర్మిచెప్పటానికి సిద్ధంగానే వున్నాడు మా నాన్న... భయపడవలసిన అవసరం లేదు" లో గొంతుకతో హెచ్చరిస్తూ, కాస్తంత దగ్గిరికి జరిగింది.

తన అవతారం కేసి ఒకసారి చూసుకున్నాడు షాడో. ఆ రోజు ఉదయం జరిగిన సంఘటనల్ని మననం చేసుకున్నాడు.

తూర్పు దిక్కు తెల్లబడకముందే అతన్ని కంబళిలో నుంచి బయటికి లాగాడు తండా పెద్ద.

గత రాత్రి తాము చేసుకున్న ఒప్పందాన్ని గుర్తు చేశాడు.

పటాన్‌రైల్వే బ్రిడ్జి దగ్గరికి అతన్ని కూడా వెళ్ళమన్నారు షాడో.

పెంట్రల్ స్టేషన్‌లోని కానిస్టేబిల్‌కి చెప్పినట్లు మరో కొండ గుర్తును వినిపించాడు.

"పాతిక వేలు ఖరీదు చేసే బంగారు గాజులు నాలుగు వుంటాయి...తెచ్చుకో"

అప్పటికప్పుడు బయలు దేరాడు రైల్వే బ్రిడ్జి దగ్గరికి తండా పెద్ద.

ముప్పావు గంట కూడా పూర్తిగా గడవకముందే పరుగులాంటి నడకతో వచ్చేసాడు. ఉరుములాంటి కంఠంతో అందర్ని హెచ్చరించి, ప్రయాణానికి సంసిద్ధుల్ని చేశాడు.

"నిన్ను పట్టుకుని మక్కెలు విరగదీయండే నిద్రపట్టదంట పోలీసులకి. నీ కోసం సిటీనంతా గాలించటానికి జట్లు జట్లుగా బయలుదేరుతున్నారు..." అంటూ పాడో అవతారాన్ని మార్చే ప్రయత్నాలు మొదలుపెట్టారు.

పాంటు పర్సుల్ని తీసేయించి, చింకి పాతల్ని కట్టబెట్టారు.

రొట్టెలు కాల్చుకోనేటందుకు కావల్సిన సరంజామానంతా పెద్దగోనె సంచిలో నర్సి అతని వీపుకు వ్రేలాడదీశాడు. తండాలోని వారంధరూ కప్పుకోవటానికి ఉపయోగించే కంబళిలను మూటగా కట్టి నెత్తికి ఎత్తాడు.

ఆ బరువు సరిపోదని అనిపించింది కాబోలు--కొజ్జా పిల్లల్ని పెంచేటందుకు పనికి వచ్చే వెదురు పంజరాలను రెండింటిని ఆ మూట మీద నిలబెట్టాడు.

సాక్షాత్తు కులకర్ణిగారే స్వయంగా ఎదురు వచ్చినా తనను గుర్తుపట్టడం అసాధ్యమని తెలుస్తూనేవున్నా ఎందుకో అనీజీగా ఫీలవకుండా వుండలేకపోయాడు పాడో.

తన కూతుర్ని అతని ప్రక్కనే నడవమని ఆజ్ఞ ఇచ్చి, అందరికంటే ముందుగా అడుగులు వేశాడు తండా పెద్ద... సిటీ లిమిట్స్ దగ్గర ఎదురయిన పోలీసుల్ని చూడగానే మిలటరీ కమాండర్ మాదిరి చేతిని పైకెత్తి ఉరుము లాంటి కంఠంతో లిగ్గరగా అరిచాడు. అందర్నీ ఆపేశాడు.

తనను గురించి, తన తండాని గురించి సవివరంగా పోలీసులకి చెప్పి, సలాం మీద సలాం చేశాడు.

అందరి తలల మీదా వున్న బరువుల్ని, వారి వెనకాల వస్తున్న గార్డబాల్ని, వాటి నడుముల మీద పాక్ చేయబడిన చలువరాతి దిమ్మల్ని పరీక్షగా చూసి తలవూపాడు హెడ్‌కానిస్టేబిల్.

గుండెల మీది నుంచి కొండంత బరువు దిగిపోయినట్లు శేలికగా నిట్టూరుస్తూ అడుగులు వేశాడు పాడో. తండా పెద్దను చేరుకుని కనుసైగ చేశాడు.

"నువ్వు చెప్పినట్లే బంగారు గాజుల్ని తీసుకువచ్చాను..." వెంటనే చెప్పాడు తండా పెద్ద.

"మీరు చేసిన సహాయానికి ఇంకో నాలుగు గాజుల్ని ఇచ్చినా చాలా తక్కువే అవుతుంది. నాకు అనుమతి ఇస్తే నా దారి నేను చూసుకుంటాను... " తల మీది బరువును అతనికి అందించేందుకు రెడీ అవుతూ అన్నాడు పాడో.

"మా మధ్యకు వచ్చిన తరువాత నీ దారి నువ్వు చూసుకోవడం ఏమంత శేలికకాదు" అదోమాదిరి కంఠంతో అన్నారు తండా పెద్ద.

వినిపించకూడని అర్థాలు కొన్ని ఆ మాటల్లో వినిపించేనరికి ఝల్లుమన్నది పాడో శరీరం.

ఒంటి చేత్తో ఒక బీడీని వెలిగించుకుంటూ విలాసంగా నవ్వాడు తండా పెద్ద.

"సామాన్యమైన దొంగతనాలు చేసే నీ కోసం ఆలీ బందర్ పోలీసులు ఇంత పట్టుదలగా, పకడ్బందీగా ప్రయత్నాలు చేస్తున్నారంటే - నువ్వు చేసిన దొంగతనం ఏదో చాలా పెద్దదే అయివుంటుంది..."

"నువ్వు దొంగిలించిన సొత్తులో సగం వాటా నాకు ఇచ్చి తీరాల్సిందే..."

"ఇవ్వకపోతే ఏం చేస్తావ్?" అడిగాడు షాదో.

"ఇప్పుడు చెప్పను. ఇంకో గంటలో ఈ రోడ్డును వదిలి పెద్ద చెట్ల తోపును చేరుకుంటాం. అక్కడ చెప్తాను" తన మనసులోని మాటను బయల్పరచి, వేగంగా ముందుకు వెళ్ళిపోయాడతను.

తల మీది బరువుల్ని నేలకేసి బాది అప్పటికప్పుడు పిక్కబలం చూపించాలనే ఆలోచన వెంటనే అడుగుపెట్టింది షాదో మనసులోకి. అప్పటికి ఆ ఆలోచనను బలవంతంగా అణుచుకున్నాడు.

అడుగుల వేగాన్ని తగ్గించేసి, వెనుకగా వస్తున్న తన ప్యారీ బహార్‌ని కలుసుకున్నాడు. భుజానికి భుజం ఆనించి తాపీగా నడిచాడు.

* * * * *

"మా నాన్న... తన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోతే నిన్ను ప్రాణాలతో వుండనీయడు..." రోడ్డును వదిలి చెట్ల తోపులోకి అడుగుపెట్టిన ఆరగంటకు, వేడి వేడి రొట్టెలు వాలుగింటిని ఒక సత్తు పళ్ళెంలో పెట్టి అందిస్తూ, లో గొంతుకతో షాదోని హెచ్చరించింది అతని ప్యారీ బహార్.

"అతను కొట్టే దెబ్బలకు భయపడి అడిగిన ప్రశ్నలకన్నిటికీ జవాబు చెప్పేయమంటావా?"

"వంకర టింకర మాటలు మన బుర్రకి ఎక్కవు... చెప్పదలుచుకున్నదేదో సూటిగా చెప్పు" కన్ను మూసి కన్ను తెరిచేటంతలో రెండు రొట్టెల్ని లాగించేసి, మూడో రొట్టెను మధ్యకు విరుస్తూ అన్నారు షాదో.

"నన్ను కట్టుకొన్న వాడికి తన ఆస్తి మొత్తం ఇచ్చేస్తారు మా నాన్న. నెత్తిమీద పెట్టుకుని పూజ చేస్తారు. నాన్న అడిగిందేదో ఎదురు చెప్పకుండా ఇచ్చేయ్... నన్ను పెళ్ళి చేసుకున్న మరుక్షణం అంతకి అంత వడ్డీతో సహా వసూలుచేసుకో..."

పాలమరినంత పని కాగా నెత్తి మీద అరిచేత్తో బవటపా చరుచుకున్నాడు షాదో.

"నా మాటలు నీకు వెక్కిరింపు మాటల మాదిరిగా వినబడుతున్నాయా?" కోపంగా అడిగింది ప్యారీ బహార్.

"నాలుగు దెబ్బలు నెత్తి మీద పడితే తప్ప నీకు మంచి చెడు అర్థం కాదు... తగిలిన దెబ్బలకి కావడం పెట్టేటప్పుడు చెప్తాను నీ పని..." అంటూ చివ్వున లేచి అవతలికి వెళ్ళిపోయింది.

అందుకోనమే వెయిట్ చేస్తున్నట్లు అనహనంగా నిలబడివున్న తండా పెద్దలో వెంటనే వచ్చింది చలనం.

తన ప్యారీ బహార్ శపించినట్లు నెత్తి మీద నాలుగు దెబ్బలు వేయించుకునే ఆలోచన షాదోకి లేదు.

సత్తు పళ్ళెంలో మిగిలిపోయిన ఆఖరి రొట్టెను వుండగా చుట్టి నోటిలో పెట్టుకుంటూ చుట్టూ చూశాడతను.

పది అడుగుల దూరంలో కూర్చుని రొట్టెల్ని కాల్చుకుంటోంది ఒక తండా మెంబర్. లావుపాటి ఎండుకొమ్మల్ని మంటలోకి నెట్టి గట్టిగా వూదుతోంది.

చేతిలోని నత్తు పళ్ళెరాన్ని గాలిలోకి విసిరి రెండే రెండు అంగల్లో ఆ ప్రదేశాన్ని చేరుకున్నాడు షాడో. భగభగలాడుతున్న ఒక కొమ్మను అందుకుని అవతలికి దూకాడు.

"పట్టుకోండి రోయ్... వాడిని పట్టుకోండి..." అతను అటువంటి పని ఏదో చేస్తాడని అనుకుంటూనే వున్నాడు కాబోలు - చెట్ల తోపు దద్దరిల్లిపోయేటట్లు అరుస్తూ వేగంగా వచ్చేశాడు తండా పెద్ద.

చేతిలోని కొమ్మను గిరగిరా తిప్పి అతని భుజం మీద కొట్టాడు షాడో.

విరిగిపోయినట్లు వ్రేలాడబడిన చేతిని గుండెలకు అదుముకుంటూ మరింత బిగ్గరగా అరిచాడు తండా పెద్ద.

రొట్టెల్ని కాలుస్తున్న ఆడవారితో సహా తండా మొత్తం తనకేసి కదిలే సూచనలు అగుపించడంతో, గంతులు వేయటాన్ని ఆపి, చెట్ల తోపు ముందు భాగంలోకి పరిగెత్తాడు షాడో.

నీటిపూల మీది బరువుల్ని తొలగించడం వల్ల హాయిగా నిలబడి తోకల్ని విదిలిస్తున్నాయి తండాకి సంబంధించిన గార్దభాలు. చేతిలోని నిప్పు మొద్దును వాటి ముఖాల కేసి విసిరాడు షాడో... నరుములు విరిగి పోయేటట్టు నాలుగు కిక్కిని దెలివర్ చేశాడు.

విపరీతమైన భయంతో బెంబేలెత్తిపోతూ ముందుకు దూకాయి సెగ తగిలి చిత్తరపోయిన గార్దభాలు. గుండెలు ఆవిసిపోయేటట్టు ఓంద్ర పెడుతూ వాటిని అనుసరించాయి దెబ్బలు తగిలిన జీవాలు.

ఆ గడబిడ మధ్య రోడ్డుకు రెండో ప్రక్కన వున్న ముళ్ళపొదలలోకి పారిపోయాడు షాడో.

* * * * *

చీకటి పడడానికి మరో అరగంట మాత్రమే వ్యవధి వున్నదనగా పీలూ నగరానికి నలభై మైళ్ళ దూరంలో వుండే మిటువా గ్రామాన్ని చేరుకున్నాడు షాడో.

దుమ్ము ధూళితో నిండి అనహ్యకరంగా తయారయి వున్నది అతని అవతారం.

"వేళాపాళా లేకుండా వచ్చిన వాళ్ళందరికీ రొట్టెలు కాల్చి వడ్డించడానికి మేము లక్షాధికారులం కాదు... వెళ్ళు... వెళ్ళు... అవతలికి వెళ్ళు...." గుమ్మంలో అరుగు పెట్టి పెట్టగానే గంయ్‌మని అతని మీద విరుచుకుపడింది ఒక మహా ఇల్లాలు.

పట్టాపట్టి మాటలతోనే వదిలిపెట్టిందా మహాఇల్లాలు. ఇంకెవరయినా అయివుంటే పిల్లల్ని ఎత్తుకుపోవటానికి వచ్చిన చోర బద్మాష్‌గా భ్రమపడి వళ్ళు హూనం చేసివుండేవాళ్ళు.

అప్పటికప్పుడు వెనుతిరిగి గ్రామం బయటికి వెళ్ళిపోవాలనే కోరికను బలవంతంగా అదుముకుంటూ ముందుకు వేశాడు షాడో అడుగుల్ని.

వధ్నాలుగు రోజులకు ఒకసారి మిటువా గ్రామాన్ని అనుకొనివుండే చిట్టి పాదల్లోకి వస్తారట బందిపోటు బంధో అనుచరులు !

ఆలీ బందర్ పట్టణం నుంచి తమ శ్రేయోభిలాషులు అక్కడికి చేర్చి సిద్ధం చేసిన ఆహార పదార్థాల్ని గుర్రాలమీద ఎక్కించుకొని తమ స్థావరానికి తీసుకుపోతారట !!

ఆహార పదార్థాల్ని అక్కడికి చేర్చేవారి పేర్లు చెప్పలేదుగాని, వాటికోసం వచ్చే బంధో అనుచరుడి పేరు మాత్రం చెప్పాడు ఆమ్మీదాదా.

ఆరడుగుల ఎత్తు, యాభై నాలుగు అంగుళాల ఛాతీని కలిగివుంటాడట అతను... మర్రిచెట్టు మొదళ్ళ వంటి చేతులతో బ్రహ్మరాక్షసుడిలా కనిపిస్తూ వుంటాడట ఆ కఫియా పహిల్వాన్...

మిటువా గ్రామం మధ్య భాగంలో వున్న రచ్చబండ వంటి వేదిక వైపు నడుస్తూ ఆ మాటల్ని గుర్తుకు తెచ్చుకున్నాడు పాడో.

"గ్రామానికి ఉత్తర దిశలో ఒక చిన్న కొండ వున్నది. ఆ కొండమీది నయామ్ బాబా దర్గాని దర్శించుకోవడానికి వచ్చిపోతూ వుంటారు అనేకమంది భక్తులు. వారిలో ఒకడిగా నటిస్తూ గ్రామంలో మకాం పెడితే నిన్ను ఎవరూ అనుమానించరు..." ఎవరికీ అనుమానం రాకుండా గ్రామంలో వెయిట్ చేసేందుకు మార్గాన్ని సూచించారు అమ్మీదాదా.

రచ్చబండ వంటి వేదికకు సమీపంలోనే వున్నది నయామ్ బాబా సమాధిని దర్శించుకోవటానికి వచ్చేశారికోసం మిటువా గ్రామస్థుడు ఒకతను మెయిన్‌టెయిన్ చేస్తున్న హోటల్ వంటి పూటకూళ్ళ ఇల్లు.

అందులోనుంచి వీధిలోకి వ్యాపిస్తున్న తినుబండారాల వాసనను ఆఘ్రాణించగానే నిద్ర లేచింది అంతవరకూ మగతగా పడుకుని వున్న పాడో ఆకలి.....

ఆకలితో పాటు వచ్చేసింది అమోఘమయిన ఆలోచన ఒకటి.

క్షణం కూడా ఆలస్యం చేయకుండా వెళ్ళిపోయాడు అటుకేసి. కిచెన్‌లో పనిచేస్తున్న తన భార్య మీద కారాలు మిరియాలు నూరుతున్న ఓనర్‌కి వంగి వంగి సలామ్ చేశాడు.

గ్రామంలోకి అడుగుపెట్టగానే కనురుకున్న మహా ఇల్లాలు కంటె నాలుగింతలు ఎక్కువగానే కేకలు పెట్టాడా ఓనర్.

"తిండికోసం రాలేదు సాబ్ నేను... పనికోసం వచ్చాను.... ఏదైనా పని చూపిస్తే పళ్ళు వంచి కష్టపడటానికి వచ్చాను...." ఆనబోయాడు పాడో.

మాటలు పూర్తిగా బయటికి రాకముందే వటపటమని పళ్ళు కొరుకుతూ, చేతికి దగ్గిర్లో వున్న పొడుగాటి కర్రముక్కను అందుకున్నాడు ఆ ఓనర్.

ఆ అవమాన భారాన్ని భరించేకంటె, ఆత్మహత్య చేసుకోవటమే మంచిదని అనుకుంటున్న వాడి మాదిరిగా విసురుగా రచ్చబండ దగ్గిరికి వస్తూ వుండగా, పాడోని పలుకరించింది -- గ్రామాన్ని అనుకుని వుండే చిట్టిపాదల్లో లీడీలు చుట్టటానికి పనికివచ్చే ఆకుల్ని ఏరుకొచ్చుకుంటున్న సిగరెట్ల పాప...

ఎక్కడో ఆలీబందర్ పట్టణంలో వుండాల్సిన ఆ పిల్ల ఎలా వచ్చింది ఇక్కడికి??

"అడుక్కుతినేవారి మాదిరిగా కనిపించేవాళ్ళను చూస్తే మహా కోపం మా బాబాయికి. నీ అదృష్టం బాగుండబట్టి తిట్టిపోయటంతోటే ఆగాడు... వెంటపడి తరమలేదు..." తలమీది బరువును రచ్చబండమీదికి దించుతూ మృదువైన మాటలతో అన్నది. పెదవి విప్పితే గొంతును గుర్తుపడుతుందన్న భయంతో మూగగా తలవూపాడు పాడో.

"మొన్న మొన్నటివరకూ ఆలీబందర్ పట్టణంలో వుండే వాళ్ళం మేము. అక్కడి రౌడీలతో తగాదా రావడంతో విధిలేక ఈ

గ్రామానికి వచ్చేశాం..." అతమ అడగకుండానే తన గురించి చెప్పింది.

ఆ మాటలకు కూడా తలవూపాడు పాడో.

"వీడి ఆకుల కోసం పగలంతా పాదల్లో తిరగాల్సి వస్తోంది. మా అమ్మ ఒక్కతే వీడిల్ని తయారు చేయటానికి చాల కష్టపడుతోంది..."

ఆ పిల్ల మాటలు ఎటుకేసి మరలబోతున్నాయో అర్థం అయ్యేసరికి, ఎగిరి గంతులు వేయాలన్నంత ఆనందం పాడో ఆవరించుకున్నది.

దిక్కూ మొక్కూ లేని ఆ గ్రామంలో దేవతలా ప్రత్యక్షమయింది పాప!

నీటిలో పిండిని జారవిడిస్తే, రొట్టెగా మారి చేతికి వస్తుందని నిరూపిస్తోంది!!

"పాదల్లోకి పోయి మాకు కావాల్సిన ఆకుల్ని తెచ్చిపెట్టటం నీకు ఇష్టమయితే నాతోపాటు మా ఇంటికి తీసుకుపోతాను. మేము కూడా పేదవాళ్ళమే..... కడుపునిండా తిండి పెట్టగలం గాని జీతం ఇచ్చుకోలేము....." జీవితాన్ని కాచి వడపోసిన అరిందా మాదిరి పెద్ద పెద్ద మాటల్ని వుపయోగిస్తూ చెప్పింది సిగరెట్ పాప.

కుడిచేతి చూపుడు వ్రేలిని, మధ్య వేలిని కలిపి పెదవుల దగ్గిర పట్టుకుంటూ ప్రశ్నార్థకంగా వొసలు ఎగురవేశాడు పాడో.

అర్థం చేసుకుని కిలా కిలా నవ్వింది సిగరెట్ పాప.

"నీకు కావల్సినన్ని వీడిల్ని నువ్వే తయారుచేసుకోవచ్చు..." అంటూ రచ్చలండమీద దించిన మూటను తిరిగి తలకు

ఎత్తుకోబోతుండగా, తను లాగేసుకుని భుజం మీద వేసుకున్నాడు పాడో. ఆ పిల్ల వెనుకనే అడుగులు వేశాడు.

* * * * *

"హేయ్... ఎవరక్కడ ? ఎవరా పాదల దగ్గిర?"

ఉరుములాంటి కంఠం ఒకటి సడన్‌గా వినబడేసరికి ఉలికిపాటును కప్పి పెట్టుకోవడానికి ప్రయత్నిస్తూ తల ఎత్తి చూశాడు పాడో.

పాతిక అడుగుల దూరంలో వున్న ఒక పెద్ద కొండరాయి చాటునుంచి ఇవతలకు వస్తూ కనిపించాడతనికి ఒక భారీ పర్వతాలిటీ....

బుర్రమీసాలతో, భుజాలమీదికి పరుచుకుంటున్న శిరోజాలతో భయం కలిగించే విధంగా వున్న ఆ పర్వతాలిటీని గుర్తుపట్టేసరికి కౌంట్ షాక్ కొట్టినట్లయింది అతనికి.

కజూరీ ఖాన్ !

ఫకీ రెస్టారెంట్‌లో తన చేతిలో చావుదెబ్బలు తిన్న ఆ పెద్దమనిషి చోటుగాని ఆ చోటులో ప్రత్యక్షం అవటం ఏమిటి ?

"ఎవడివి బే నువ్వు ? ఏం చేస్తున్నావ్ బే ఇక్కడ?" పెద్ద పెద్ద అరుగులతో అతనికి సమీపంలోకి వస్తూ క్రూరాతి క్రూరంగా ప్రశ్నించాడు కజూరీఖాన్.

"వీడీ ఆకులు ఏరుకోవటానికి వచ్చాను సాబ్... మిటువా గ్రామంలో నివశిస్తూ వుంటాను" అంటూ తను చేస్తున్న పనిని వివరించాడు పాడో.

"రుసుము చెల్లించకుండా, గవర్నమెంటుకు చెందిన ఆస్తిని

అనుభవించటానికి చూస్తున్న ఈ బద్మాష్‌ని పట్టుకోండి. ఆర్నెల్లు జైలుశిక్ష విధిస్తున్నాను...ఆరువందలు జరిమానా వేస్తున్నాను" వెనుతిరిగి కొండరాయిడేసి చూస్తూ లిగ్గరగా అరిచాడు కజూరీఖాన్.

అటువంటి సిచ్యూయేషన్స్‌లో చిక్కబడినప్పుడు అమాయకపు గ్రామీణులు ఎలా ప్రవర్తిస్తారో అలాగే ప్రవర్తించాడు పాడో.

పగలంతా కష్టపడి ఏరిన బీడీ ఆకుల్ని అక్కడే వదిలేసి పిక్కబలం చూపించాడు.

"పట్టు కోండి... బద్మాష్‌ని పారిపోనీయకండి..." అని కేకలు పెడుతూ వెంటబడ్డారు కజూరీఖాన్ అనుచరులు. పది నిముషాలపాటు తరిమి తరిమి అలసట వచ్చినట్లు మెల్లిగా వెనుదిరిగారు.

కన్విన్సింగ్‌గా వుండటానికి మరికొద్ది సేపు పరుగులు తీశాడు పాడో. వాళ్ళు తన కదలికల్ని గమనించకుండా జాగ్రత్తపడుతూ వెనక్కి వచ్చాడు.

కొండరాయి చాటున నిలబెట్టబడివున్న జీప్‌ని, అందులో పేర్చివున్నగోవె సంచుల్ని చూసేసరికి అప్రయత్నంగా ముడిపడ్డాయి అతని కనుబొమలు.

తాము ఆ పాదల్లోకి వచ్చిన సమయంలో మిటువా గ్రామస్తులు ఎవరైనా ఆ చుట్టుపట్ల కనిపించడం సంభవిస్తే, గవర్నమెంట్ పేరు చెప్పి హడలగొట్టటాన్ని బాగా ప్రాక్టీసు చేశాడు కజూరీ ఖాన్. బండీపాటు బండోకి ఆహార పదార్థాల్ని సప్లయి చేసే ఆపరేషన్ నిగురించి ఎవరికీ అనుమానం రాకుండా చాలా తెలివిగా పని పూర్తి చేసుకుంటున్నాడు.

అమ్మిదాదా చెప్పినట్లు కఫియా పహిల్వాన్ అక్కడికి రాగానే

అతని ఎదుటవడి తనను తాను పరిచయం చేసుకోవటం... ఇప్పుడు సాధ్యపడుతుందా తనకి? కజూరీఖాన్ కల్పించుకొని తన గుట్టును రట్టు చేయకుండా వూరుకుంటాడా ??

ఇద్దరు మనుష్యులు కూడా మోయలేనన్ని బీడీ ఆకుల్ని భుజం మీద వేసుకుని, చీకటి పడటానికి ఇంకో గంట వ్యవధి వుండగానే ఇంటికి చేరుకోవటాన్ని ప్రాక్టీస్ చేశాడు పాడో సిగరెట్స్ పావ దగ్గిర పనిలో చేరినప్పటి నుంచీ.

చీకట్లు బాగా ముసురుకున్న తర్వాత ఎవరికీ కనిపించకుండా ఆ పాదల్లోకి రావటం, కఫియా పహిల్వాన్ ఆగమనం కోసం ఎదురు చూడడం అలవాటు చేసుకున్నాడు.

ఏ రోజు లేనిది ఆ రోజు రొటీన్‌కి విరుద్ధంగా నడుచుకోవటం ప్రమాదకారి అవుతుందని మాత్రం అతను ఊహించకపోవటంతో వచ్చింది ఆ చిక్కు.

సూర్యుడు పడమటి దిశలో పడి మటుమాయం అయిపోయిన గంటకు అతను ఎదురు చూడని యాంగిల్‌లో నుంచి వచ్చి పడనే పడింది ఆ ప్రమాదం.

అతనికేమైనా ఆపద ఎదురు పడిందేమోనన్న ఆత్రుతతో వెతుక్కుంటూ పాదల్లోకి వచ్చేసింది సిగరెట్స్ పావ.

"రాజా మియా... రాజా మియా..." అని పెద్దగా పిలుస్తూ కొండరాయి ముందు ప్రత్యక్షం అయింది.

తలను నేలకేసి కొట్టుకోవాలన్నంత బాధతో తపించి పోతూ పాదచాటు నుంచి పైకి లేచాడు పాడో.

అప్పటికే అలస్యం అయిపోయింది. లేగదూడను చూసిన

తోడేళ్ళ మాదిరి ఆ పిల్లను చుట్టుముట్టారు అక్కడ వున్న వ్యక్తులు. పెద్ద కంఠంతో తమ నాయకుడిని పిలిచారు.

* * * * *

ఫక్రీ రెస్టారెంట్‌లో తనకు జరిగిన అవమానం ప్రైమ్‌గా గుర్తుకు రావటంతో రాక్షసుడి మాదిరి హుంకరిస్తూ ఆ పిల్ల ధరించి వున్న గౌనుని చింపేశాడు కజూరీఖాన్.

"ఎవడిని పిలుస్తావో పిలుచుకో... నిన్ను ఆదుకునే వాడిని కేక వేసుకో..." అంటూ జుట్టుపట్టుకుని కొండరాయి చాటుకు లాగాడు.

అడుగుముందుకు వేయటం అంటూ జరిగితే ఎస్సైన్‌మెంట్ అట్టర్‌ఫ్లాప్ అవటం గ్యారంటీ అని అర్థమయింది షాడోకి.

తనకేమీ పట్టనట్లు వెనుదిరగబోతుండగా, గుండెల్ని పిండి వేసేటట్లు వినవచ్చింది సిగరెట్స్ పావ గొంతుక.

దారుణమైన భయంతో వణికిపోతూ, అతనిని వుద్దేశించి అరుస్తోంది ఆమె.

"రక్షించు రాజా మియా.. రక్షించు..." అంటూ.

వెనుదిరిగే ఆలోచనను విరమించుకుని కొండరాయికేసి చూడబోతున్న షాడో కనుల ముందు వెంటనే ప్రత్యక్షమైంది ప్రధానమంత్రి వదనం.

"బందిపోటు బంధోకి, మనకి ఎటువంటి సంబంధమూ లేదని ఎంతగా చెప్పినా వినిపించుకోవటానికి సిద్ధంగా లేని పాకిస్తాన్ పాలకుల మనసుల్ని మార్చటానికి ఒకే ఒక మార్గం వుంది మనకి. ఏ శక్తి యుక్తులన్నింటినీ వుపయోగించి బంధోని

గ్యాంగ్‌లో చేరాలి... అతన్ని పాకిస్తాన్ పోలీసులకి కానీ, మిలటరీ కమాండోలకి గాని అప్పగించాలి..."

ధంకా దెబ్బల మాదిరి ప్రధానమంత్రి గారి మాటలు చెవుల్లో మారుమ్రోగటంతో ఇంకోసారి తల దించేసుకున్నాడు షాడో.

అదే సమయంలో--

రివ్వుమంటూ అతని తల మీంచి పోయింది ఒక చిన్న చెట్టు కొమ్మ. కొండరాయి ముందు నిలుచుని వున్న కజూరీఖాన్ అనుచరుల మధ్యలో పడింది.

"పట్టుకోండి పట్టుకోండి" అని అరుస్తూ ఒకేసారి కదిలారు వాళ్ళు.

ఆ చెట్టు కొమ్మను విసిరింది ఎవరో, ఎందుకు విసిరారో, అలా చేయటం వల్ల వారికి వచ్చే లాభం ఏమున్నదో అర్థం కాలేదు షాడోకి.

తెలిసిందల్లా ఒకే ఒక విషయం...

ఇందాకటి మాదిరి కాస్తంత దూరం తరిమిన తరువాత అలుపు వచ్చినట్లు వెనక్కితిరిగే లక్షణాలు ఈసారి అగుపించటం లేదు ఆ వ్యక్తుల ముఖాలలో.

గ్రామంలోకి పారిపోయినా వెన్నంటి వచ్చేసేటట్లుంది వారి పాలకం. అనవసరంగా హైరానాపడి టైమ్ వేస్టు చేసుకోవడం దేనికి ?

దగ్గిర్లో వున్న బకోబీ పాదమీది నించి లావుపాటి ముళ్ళ మండనొకదాన్ని విరిచి గిరగిరా తిప్పుతూ వెనుతిరిగాడతను.

చీరుకుపోయాయి కజూరీఖాన్ అనుచరుల అవయవాలు... పెరకత్తులతో గీరినట్లు చెక్కులు లేచిపోయాయి వారి ముఖాలు.

పూర్తిగా చించి పారేశాడు కజూరీభాన్ -- సిగరెట్స్ పా
గొనుని... జీప్ వెనుక భాగానికేసి అదిమివట్టి ముఖం మీదికి
వంగుతున్నాడు.

గిర్రుగిర్రున గాలిలోకి తిప్పి బలమంతా ఉపయోగించి
కజూరీభాన్ వెన్ను మీద బకోబీ కొమ్మను ప్రయోగించాడు షాదో

సిగరెట్స్ పాపకంటె నాలుగు రెట్లు అధికమైన శక్తిని
అరిచాడు కజూరీభాన్. ఆ పిల్లను వదిలి వెనక్కి దూకాడు.

"పారిపో బేబీ... గ్రామంలోకి పారిపో..." ఖంగుమంటున్న
కంఠంతో సిగరెట్స్ పాపను హెచ్చరిస్తూ, కజూరీభాన్ మీదే త
దృష్టిని కేంద్రీకరించాడు షాడో.

రెండోసారి చెప్పించుకునే అలవాటు తనకు ఎప్పుడూ లేన
నగ్నంగానే పరుగులు మొదలు పెట్టింది సిగరెట్స్ పాప.

తన అనుచరుల్ని హెచ్చరించే అవకాశాన్ని కజూరీభాన్
ఇవ్వదలుచుకోలేదు షాడో... ముళ్ళకొమ్మను క్రింది నుంచి పై
దూసి అతని ముఖాన్ని గాయపరచబోతుండగా--

వెనుక నుంచి అతని మెడ మీద పడిందొక బలమైన దె
ముళ్ళకొమ్మను వదిలేసి ముందుకు పడిపోయాడు షాడో
క్రింద వున్న గులకరాళ్ళకు పొదుచుకుని ఖంగుమని శ
చేసింది అతని తల...

స్పృహ తప్పబోతున్న సెన్సేషన్ మెదడును చేరుకోబోతుం
అతని దృష్టిపథంలోకి వచ్చాడు ఆరు అడుగుల ఎత్తు, య
నాలుగు అంగుళాల ఛాతీని కలిగివున్న ఘటోత్కచుడి వం
భారీ మనిషి ఒకతను.

ఎవరిని కలుసుకోవటానికి తాను మిటువా గ్రామం

మకాం పెట్టాడో, ఎవరిని కలుసుకుంటే బంధో గ్యాంగ్‌లో
చేరటం సాధ్యపడుతుందని అమ్మీదాదా ఎరుకపర్చాడో ఆ కాఫియా
పహిల్వాన్ తన ఎదుట ప్రత్యక్షం అవనే అయ్యాడు.

అమ్మీదాదా పేరు చెప్పి, అతను అతి రహస్యంగా బోధించిన
కోడ్ వర్డ్‌ని ఉపయోగిస్తే ఎంతో సులువుగా నెరవేరవలసిన తన
పని -- వంద జన్మలు ఎత్తి, మరో రెండు వందల సార్లు
ప్రయత్నించినా ఫలితమేదీ వుండనంతగా కాంప్లికేట్
అయిపోయింది.

ఆపదలో చిక్కుకున్న సిగరెట్స్ పాపను రక్షించే ప్రయత్నం
చేసినందువల్ల ఎదురుకాలేదు తనకా పరిస్థితి....

కర్రముక్కను విసిరి కజూరీభాన్ అనుచరుల్ని రెచ్చగొట్టారు
ఎవరో... కావాలనే తన్ను ఆ సిచ్యుయేషన్‌లో ఇరికించారు....

అంతవరకే సాగాయి షాడో ఆలోచనలు.

"మన చర్యల్ని పసికట్టటం కోసం వచ్చిన పోలీసుల మనిషి
వీడు. సందేహం లేదు.....!"

జుట్టును పట్టుకుని పైకి లాగుతూ తన అభిప్రాయాన్ని
తెలియచేశాడు కజూరీభాన్.

అంత బాధలోను ఎగిరి గంతులు వేసి తన వీపును తనే
చరుచుకోవాలన్నంత ఆనందం వెంటనే కలిగింది షాడోకి.

బీడీ ఆకుల కోసం పాదల్లో తిరిగే గ్రామీణుడిలా నటిస్తున్న
పోలీస్ మనిషే అనుకుంటున్నాడు అతను... ఆలీబందర్
పట్టణంలో తన మక్కెలు విరగదీసిన మనిషిగా అనుకోవటం
లేదు...

కర్ర ముక్కను విసిరి తన గుట్టును రట్టు చేయబోయినది

ఎవరోగాని ఆ మాటల్ని వినటం జరిగితే ఎలా వుంటాయి వారి ఫేషియల్ ఎక్స్‌ప్రెషన్స్??

"ఆలోచించటం అనవసరం భాయీ.... వీడి మూలకంగా తప్పించుకుపోయిన ఆ పిల్ల -- గ్రామస్థులందర్నీ రెచ్చగొట్టి ఇక్కడికి తీసుకువచ్చేలోగా మనం వెళ్ళిపోవాలి... వీది తలను నరికి పాదాల్లో పారేసి వెళ్ళిపోదాం..." కాఫియా పహిల్వాన్ ముఖంలోకి చూస్తూ మరోసారి తన అభిప్రాయాన్ని తెలియచేశాడు కజూరీఖాన్.

ఆలస్యం అమృతం విషమనే పురాతన కాలపు నీతి వాక్యాన్ని వెంటనే ఆచరణలో పెట్టేశాడు షాదీ.

"అమ్మీదాదా పంపించాడు నన్ను. సెంట్రల్ పోలీస్ స్టేషన్ నుంచి పారిపోయే సమయంలో నన్ను ఇక్కడికి వెళ్ళమని సలహా ఇచ్చాడు..." గబగబా అన్నాడు.

"మిటువా గ్రామం మనందరికి ఎంతో ఉపయోగకరంగా వుందని నీకు చెప్పమనిఅన్నాడు. మిటువా కొండమీది నయీమ్ బాబా దయ వుంటే బంధీ జోలికి రాగల దమ్ము ఎవరికీ వుండదట..."

అమ్మీదాదా చెప్పిన కోడ్ వర్డ్‌ని కూడా ఒకే గుక్కలో చెప్పి ఊపిరి బిగపట్టేశాడు.

"అబద్ధం చెపుతున్నావ్ నువ్వు.... మమ్మల్ని ఏమార్చటానికి కథలు వినిపిస్తున్నావు. లాకప్‌లో వుండగా అమ్మీదాదాని హింసించి మా రహస్యాలు తెలుసుకున్న పోలీస్ మనిషివి నువ్వు..." నిప్పు ముద్దల్లా వున్న కనులతో క్రూరాతిక్రూరంగా చూస్తూ అన్నాడు కఫియా పహిల్వాన్.

అటువంటి మాటలు వినబడితే చెప్పవలసిన సమాధానాన్ని ఎప్పుడో సిద్ధం చేసుకుని వుండడం వల్ల తడుముకోలేదు షాదీ.

"బంధీ చేరవేసిన వాళ్ళందరూ నిప్పల్లాంటి వాళ్ళు... నాలుగు దెబ్బలు వంటి మీద పడినంత మాత్రాన బెదిరిపోయి పెదవులు విప్పే బలహీనులు కారు. అమ్మీదాదా ఎటువంటివాడో నీ కంటె బంధీకి బాగా తెలుసు...."

"అమ్మీదాదాని గురించి నాకేమీ తెలియదని నీ ఉద్దేశ్యమా? అలని కంటే నేను తెలిపిన తక్కువ వాడినని నీ అభిప్రాయమా?" నడుస్తూ అడిగాడు కాఫియా పహిల్వాన్.

"కొట్టేయ్ భాయీ... నీ గురించి హీనాతిహీనంగా మాట్లాడిన వీది ముఖాన్ని పగలగొట్టేయ్..." క్షణం కూడా ఆలస్యం చేయకుండా అగ్నిలో పోశాడు అజ్యాన్ని కజూరీ ఖాన్.

"వయసులో వున్న వారి మీద తన ప్రతాపం చూపించటం వీరత్వం అన్పించుకోదు. ఎరుగని చిన్న పిల్లల్ని పీడించే ఈ కజూరీఖాన్ మాటల్ని వింటే నాశనమైపోతావ్ నువ్వు.." అన్నాడు షాదీ. అతని మాటలు పూర్తికావటం-- కఫియా పహిల్వాన్ రెచ్చిపోయి మీదికి ఎగబడటం ఒకేసారి జరిగింది.

* * * * *

కాళ్ళు చేతుల్ని కదలకుండా బంధించి బకోలీ పాదలమధ్యగా తనను ఈడుస్తున్న సెన్సేషన్ కలిగి కనులు తెరిచాడు షాదీ. పాదెత్తిపోతున్న అవయవాల్ని కదిలించి చూసుకున్నాడు షాదీ.

స్నేహ కోల్పోయే ముందు తను ఉపయోగించిన మాటలు

ఆలోచనలో పడవేసి వుంటాయి కాఫియా పహిల్వాన్‌ని.... ఆహార పదార్థాలతో పాటు పార్శిల్ చేసి పట్టుకుపోతున్నాడు తనని.

బియ్యం మూటను పడవేసినట్లు షాడోని ఒక అశ్వం మీద పడవేశారు అతని అనుచరులు. పడమటి దిశకు మరలిపోతున్న చంద్రుడి వెలుగులో దారిని జాగ్రత్తగా చూసుకుంటూ కాఫియాను అనుసరిస్తున్నారు.

తూర్పుదిక్కు తెల్లబోతున్న సమయంలో ఫయాజీ గుట్టల్ని చేరుకున్నారు వాళ్ళు.... సన్నగా పొడవుగా వున్న ఒక లోయను అధిగమించి, సమతలంగా వున్న ప్రదేశంలో అశ్వాల్ని ఆపారు.

రెండు నిలువుల ఎత్తుండే కొండరాళ్ళు కనిపిస్తున్నాయి సమతల ప్రదేశం చివరి భాగంలో.

అధునాతనమైన మిషన్ గన్స్‌ని పట్టుకుని ఆ రాళ్ళ వెనుక నుంచి ఇవతలికి వస్తున్నారు అరడజను మంది దృఢకాయులు.

"అతనెవరు??" అర్థదిగ్భ్రాంతంగా అశ్వంమీద పడివున్న షాడోకేసి తన గన్‌ని ఊపుతూ అడుగు తున్నాడు వారిలో ఒకతను.

కాఫియా పహిల్వాన్ ఇచ్చే సమాధానం వినటం కోసం చెవులు రిక్కించాడు షాడో. అదే సమయంలో అక్కడ వీస్తున్న గాలి తన దిశను మార్చుకోవటంతో వెరవేరలేదు అతని కోరిక.

పది క్షణాల తరువాత వెనక్కి వచ్చారు కాఫియా పహిల్వాన్ పిండి మూటను లాగినట్లు షాడోని లాగి క్రింద పడవేశాడు. తన అనుచరులను హెచ్చరించి అశ్వాలతో సహా సమతల ప్రదేశాన్ని దాటి అవతలకి వెళ్ళిపోయారు.

తూర్పుదిక్కున సూర్యుడు ఉదయించిన మరుక్షణం నుంచీ సమ్మది నెమ్మదిగా వీడెక్కటం మొదలుపెట్టాయి ఫయాజీ గుట్టలు.

పది గంటల సమయం అయ్యేసరికి సెగలు పొగల్ని వెలువరించడం ప్రారంభించాయి షాడో చుట్టూవున్న కొండరాళ్ళు.

మరో అరగంట సేపు అక్కడే వుంటే ఆ వేడిమిలో పడి మాడిపోవడం తప్పనిసరి అనే భావన అతని మనసును కెలుకుతూ వుండగా --

పెద్ద పెద్ద అడుగులు వేస్తూ అక్కడికి వచ్చాడు కాఫియా పహిల్వాన్.

"దాహం... దాహం..." అంటూ అస్పష్టమైన శబ్దాలు చేశాడు షాడో.

"అడిగిన వెంటనే నీళ్ళు తెచ్చి ఇవ్వటానికి నీ సేవకులు ఎవరూ లేరిక్కడ..." అతని జుట్టుపట్టుకొని బలవంతంగా పైకి లేపుతూ హెచ్చరించాడు కాఫియా పహిల్వాన్.

సరిక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు షాడో. గబగబా పైకి లేచి సమతల ప్రదేశం అవతలకి బయలుదేరాడు కుంటుకుంటూ.

రెండు మూడు నిలువుల ఎత్తున్న కొండరాళ్ళ మధ్య పాము మెలికలు తిరిగినట్లు వంకర టింకరగా వున్న కాలిబాట ఒకటి కనిపించింది అతనికి.

ఆ బాటను అనుసరించి రెండు వందల గజాల దూరం పోయేసరికి, గలగలమని మృదుమధుర ధ్వనులు చేస్తూ ఎదురయిందొక చిన్న కొండవాగు.

అడవి జంతువు మాదిరి ఆదరాబాదరాగా నీళ్ళు త్రాగాడతను. రెండు దోసిళ్ళను ఎత్తి నెత్తి మీద పోసుకుంటూ, వాగు ఆవలివైపుకు నడిచాడు.

ఎండ వేడిమికి వల్లగా కమిలిపోయిన బండరాళ్ళు తప్ప జానెడు పొదుగు వుండే పచ్చిక సైతం కనిపించదని అందరూ అనుకునే ఆ ఫయాజి గుట్టల్లో -- షాడో ఎదుట ప్రత్యక్షం అయింది పెద్ద దెట్ల గుంపు.

రకరకాల ఆయుధాల్ని ధరించి, ఆ దెట్ల వీరన విక్రాంతి తీసుకుంటూ కనిపించారు అనేకమంది రఫ్ కారెక్టర్లు.

దెబ్బలతో నిండివున్న అవయవాలను అతి జాగ్రత్తగా కదిలిస్తూ తమ ముందుకు వచ్చిన షాడో వంక విచిత్రంగా చూశారు వారందరూ.

మరో వందగజాల దూరం తీసుకుపోయి మట్టి తోను, పెద్ద పెద్ద వాపరాళ్ళ పలకలతోను కట్టబడిన పెద్ద హాలు వంటి కట్టడంలో ప్రవేశపెట్టారు అతన్ని కఫియా పహిల్వాన్.

* * * * *

కేగురు రంగు రాళ్ళతో, వెలిసిపోయిన కాషాయ వస్త్రాలు కప్పినట్లు వెలాతెలా పోతూ కనిపిస్తూ వుంటాయి ఫయాజి గుట్టలు.

ఆ రాళ్ళ రంగులో కలిసిపోయే రంగుగల దుస్తుల్ని ధరించి, నన్నగా క్రిందికి వాలిపోయేటంత పొదుగు పెరిగి వున్న మీసాల్ని దువ్వుకుంటూ షాడో వంక చూశాడు వాపరాళ్ళ కట్టడం మధ్యలో కూర్చుని వున్న ఒక వ్యక్తి.

"నీపేరేమిటి?" చూసి చూసి సడన్‌గా అడిగాడా వ్యక్తి.

"నేనెవరివో, నా పేరేమిటో, ఎందుకు ఇక్కడికి తీసుకురా బడ్డానో మీకు తెలుసు. తెలిసిన వాటినే తిరిగి తిరిగి అడగడం

వ్యర్థం కాదు..." కాస్తంత నిర్లక్ష్యంగానే సమాధానం ఇచ్చాడు షాడో.

"ఎన్ని దెబ్బలు తిన్నా వీడి పొగరు కొంచెం కూడా తగ్గడం లేదు... కాళ్ళకు తాళ్ళు కట్టి తల్లకిందులుగా చెట్లకు వ్రేలాడదీస్తే ఏమైనా ప్రయోజనం వుంటుందేమో చూడాలి..." మీసాల వ్యక్తితో అన్నాడు కాఫియా పహిల్వాన్.

"బంధో గాంగ్‌లో చేరడం కోసం భారతదేశం నుంచి పారిపోయి వచ్చావని మాకు తెలిసింది. ఆ మాట నిజమేనా?" కాఫియా పహిల్వాన్ మాటల్ని వినిపించుకోనట్టు నటిస్తూ షాడోని అడిగాడు ఆ మీసాల వ్యక్తి.

"బంధో గాంగ్‌లో చేరడం కోసం పారిపోయి రాలేదు నేను... ప్రాణాలు కాపాడుకోవటానికి పారిపోయి వచ్చాను. సెంట్రల్ పోలీస్‌స్టేషన్‌లో అమ్మిదాదా పరిచయం అవడం వల్ల మీ గాంగ్‌ని గురించి తెలిసింది"... నజావుగానే సమాధానం ఇచ్చాడు షాడో.

"నువ్వు పోలీస్ మనిషివని ఏమాత్రం ఆధారం మాకు లభించినా నీకు ఏ గతి పడుతుందో ప్రత్యేకంగాచెప్పవలసిన అవసరం లేదనే అనుకుంటున్నాను" అన్నాడు మీసాల వ్యక్తి.

తలవూపాడు షాడో.

ఆతన్ని అవతలకు తీసుకుపొమ్మని కాఫియా పహిల్వాన్‌కి సైగ చేశాడా వ్యక్తి.

అలవాటు ప్రకారం షాడో మెడమీద చేయి వేయబోయి, ఆఖరి క్షణంలో తమాయించుకున్నాడు కాఫియా పహిల్వాన్. తనతో రమ్మనమని సైగచేసి బయటికి తీసుకుపోయాడు.

పది నిముషాలు ఆగి, ఆ నావరాళ్ళ కట్టడం వెనుక భాగంలోని ఒక తలుపు దగ్గరికి పోయాడు మీసాల వ్యక్తి. అరచేతితో రెండుసార్లు తట్టి -- గట్టిగా గొంతును సవరించుకున్నాడు.

"లోపలికి రావచ్చు..." రెండు క్షణాల తరువాత వినవచ్చిందొక కంఠం.

లోపలికి పోయాడు మీసాల వ్యక్తి. హంస తూలికా తల్పం వంటి పెద్ద పట్టెమంచం మీద బాసిపట్టు వేసుకు కూర్చున్న బందిపోటు బంధోకి తల వంది సలాం చేశాడు.

* * * * *

"నువ్వు మాట్లాడిన మాటలన్ని నాకు వినిపించాయి... నీ అభిప్రాయం ఏమిటి?" మంచం ప్రక్క వున్న ఒక బల్లమీద కూర్చోమని అతనికి సైగచేస్తూ అడిగాడు బంధో.

"అమ్మిదాదాని అతను సెంట్రల్ స్టేషన్‌లో నుంచి తప్పించటాన్ని గురించి వింటుంటే వళ్ళు జలదరిస్తోంది. కజూరీఖాన్‌తో పోట్లాటను పెంచుకోవటం వల్ల లాభం కంటె నష్టమే ఎక్కువని తెలిసికూడా తగాదాకి సిద్ధపడటం నిజంగా చాలా గొప్ప విషయం" పాడోని గురించి తను సేకరించిన వివరాల్ని మననం చేసుకుంటూ అన్నాడు మీసాల వ్యక్తి.

"పోలీసుల మనిషేమోననే అనుమానం ఒక్కటి మనసును పట్టిపీడిస్తోంది తప్ప మిగిలిన అంశాలకు సంబంధించినంతవరకు అతను మన చేతికింద వుండదగిన మనిషే..." రెండు క్షణాలు ఆగి తన అభిప్రాయాన్ని వెల్లడించాడు.

"అనుమానాలను మనసులో పెట్టుకొని బతకటం మన

పద్ధతికి విరుద్ధం. ఏదో ఒకటి వెంటనే తేల్చేయడం చాలా మంచిది" అతని ముఖంలోకి చూస్తూ సాలోచనగా అన్నాడు బంధో.

"వాలుగు రోజులు ఆగి అతనికి ఒక పరీక్ష పెడతాను... అందులో నెగ్గితే నిరభ్యంతరంగా మనలో కలుపుకుందాం...." వెంటనే చెప్పాడు మీసాల వ్యక్తి.

"పరీక్షలో నెగ్గకపోతే ఏం చేస్తావ్?" వినోదంగా చూస్తూ అడిగాడు బంధో.

"నేనేమి చేయను. మనల్ని డబుల్ క్రాస్ చేయదలుచుకున్నవారికి ఎటువంటి గతి పడుతుందో అతనే తెలుసుకుంటాడు' అంటూ బల్ల మీది నుంచి లేచాడు మీసాల వ్యక్తి.

మంచం మీదినించి దిగాడు బంధో. అతనికి సైగచేసి ఆ గది వెనుక భాగంలోకి తీసుకు పోయాడు.

రెండు మూరల పొడవు. అంతే వెడల్పుగల చిన్న కిటికీ వున్నది అక్కడ వున్న గోడలో. అందులోనుంచి తొంగి చూస్తే కైలు గది వంటి చిన్న గది ఒకటి కనిపిస్తోంది.

ఆ గది మధ్యలో కూర్చొని వున్న ఒక అందాల బొమ్మను మీసాల వ్యక్తికి చూపించి సాభిప్రాయంగా తల ఎగురవేశాడు బంధో.

"నేను పెట్టదలుచుకున్న పరీక్ష అయిపోయిన తర్వాత ప్రయోగిద్దాం ఈ ఆయుధాన్ని. అంతవరకూ ఆగటం చాలా మంచిది" అన్నాడు మీసాల వ్యక్తి.

సంతోషించినట్టుగానిశ్శబ్దంగానవ్వి, అతని భుజం తట్టాడు బంధో. తన పట్టె మంచం దగ్గరికి వచ్చి, తలగడ క్రిందనుంచి

అమూల్యమైన బంగారు గొలుసు వొకదాన్ని తీసి అతని మీదికి విసిరాడు.

గాలిలో వుండగానే దాన్ని వట్టుకొని దున్నల్లా భద్రపరచుకున్నాడు మీసాల వ్యక్తి. వంగి వంగి సలాం చేస్తూ ముందు గదిలోకి వచ్చేశారు.

* * * * *

కొండ వాగులో వెల్లకిలా వడుకుని వంటిని అంటుకొని వున్న మురికినంతా వదిలించుకున్నాడు షాడో. కాఫియా పహిల్వాన్ వక్షం మీద పడవేసిన దున్నల్లో నుంచి రహస్యంగా వున్న టవల్‌తో వళ్ళు తుడుచుకున్నాడు.

గ్రామాల మీదికి దండెత్తిన సమయంలో ఒక పేద రైతు దగ్గిర్నుంచి దోచుకు రాబడ్డాయి కాబోలు - వీరరికానికి ప్రతీకగా వున్నాయి అతనికి కేటాయించబడిన దున్నలు.

కాయకష్టంతో జీవించే వ్యక్తి కాబోలు ఆ రైతు -చాలా సాదా పీదాగా వున్నాయి అవి. ఆయుధాలు దాచుకునేందుకు అనువుగా మాత్రం లేవు.

దెబ్బలు తగిలిన అనుచరులకు ట్రీట్‌మెంట్ ఇచ్చేటందుకు వైద్యం కావ్తంత తెలిసిన వ్యక్తినొకతన్ని మెయింటైన్ చేస్తున్నాడు బంధో వాగులో నుంచి ఇవతలికి రాగానే షాడో వంటిమీది దెబ్బలకు మందు పూశాడు ఆ అనుచరుడు.

అతనికి సంబంధించిన వివరాలన్నీ తెలిసిపోయాయి కాబోలు-- ముసి ముసి నవ్వులు నవ్వుతూ ఆహ్వానించారు అక్కడ వున్న బంధో అనుచరులు కొంతమంది.

"ఏం తీసుకుంటావ్ రాజా మియా? నాటుసారా పుచ్చుకుంటావా?" పాడుగాటి బాటిల్ వొకదాన్ని ముందుకు జాపుతూ ఆప్యాయంగా అడిగాడు ఒక వ్యక్తి.

ప్రాణం లేచి వచ్చినట్లయింది షాడోకి.

* * * * *

"రాజా మియా ఎక్కడ వున్నాడు? ఎక్కడ?"

ఉరుములాంటి కంఠంతో కాఫియా పహిల్వాన్ తనను పిలిచేసరికి ఉలిక్కిపడి కనులు తెరిచాడు -- ఒక కొండరాయి చాటున మంచపాటి కంబళిని కప్పుకుని గాఢ నిద్ర పోతున్న షాడో.

"త్వరగా రావాలి... నీ కోసం తక్తూభాయ్ ఎదురుచూస్తున్నాడు" అంటూ దగ్గిరికి వచ్చి బూటుకాలితో తుజం మీద పాడిచాడు.

ఆ కాలిని అలాగే ఒడిసి పట్టుకువి క్రిందికి లాగాలనే కోరిక అధికమైపోయింది షాడోకి. తక్తూభాయ్ పేరు ఆ కోరికను వెంటనే అణిచివేసింది.

బంధో తరవున అనుచరులందరికీ ఆజ్ఞలు జారీ చేసే మీసాల వ్యక్తి పేరు తక్తూభాయ్. బంధో పేరు వినబడ్డప్పటి కంటె ఎక్కువగా భయపడతారు అతని పేరును విన్న బంధో అనుచరులు.

కంబళిలను కప్పుకుని తలా ఒక మూలా గురకలు తీస్తున్న బంధో అనుచరులందర్నీ కనుచివరల నుంచి గమనించుకుంటూ కాఫియా పహిల్వాన్‌ని అనుసరించాడు షాడో.

"పోలీస్ లాకప్‌లో వుండి కూడా నిన్ను మా దగ్గిరికి పంపించారు కాబట్టి, మా అమ్మ దాదా ఆఖరి కోరికను నెరవేర్చదలుచుకున్నాం మేము... నిన్ను మాలో చేర్చుకోవడానికి నిర్ణయించుకున్నాం." గుమ్మం దాటి దాటకముందే పాడోకి వినిపించాడు లోపల కూర్చుని వున్న తక్తూభాయ్.

"ఈ రోజు మధ్యాహ్నం ఇక్కడి నుంచి బయలుదేరతారు మావాళ్ళు కొందరు... పయాజీ గుట్టలకు కాస్తంత వెడంగా వుండే నుప్పీ గ్రామం మీద దాడి చేస్తారు..." నిద్రలేచీ లేవటంతోటే మందు పుచ్చుకోవటం అలవాటు కాబోలు - పారాసీసా నాకదాన్ని ఎత్తి పెదవులకు ఆనించుకుంటూ అన్నాడు తక్తూభాయ్.

"మొట్టమొదటిసారిగా పాల్గొంటున్నావు కాబట్టి బాధ్యత కల్గిన పనేదీ నీకు అప్పచెప్పటం తుదరదు. దాడి చేసేవారికి మన కాఫియా పహిల్వాన్ నాయకత్వం వహిస్తాడు... అతని చెప్పుచేతల్లో వుండాలి నువ్వు. అతను చెప్పిన పనులన్నీ చేయాలి..." వాలుగు గుటకలు వేసిన తరువాత షర్టు భుజానికి పెదవుల్ని తుడుచుకుంటూ చెప్పాడు తక్తూభాయ్.

పయాజీ గుట్టలకు దక్షిణ దిశలో వుంటుంది ఎర్రవాగు అనబడే ఒక కొండవాగు. దాని వర్షను వెంబడించి నాలుగు మైళ్ళు దూరం పోగలిగితే ముళ్ళ పొదలతో నిండి వుండే చిట్టడవి ఒకటి వస్తుంది. ఆ అడవికి ఆవలి వైపున వుంటుంది నుప్పీగ్రామం.

లోపలికి రాకుండా గుమ్మం బయటే నిలబడిన కాఫియా పహిల్వాన్ ముసి ముసినవ్వులు నవ్వుకోవటాన్ని గమనిస్తూ, బరువెక్కిన గుండెలతో చెట్ల క్రిందికి తిరిగి వచ్చాడు సాడో.

అప్పుడే నిద్రలేచి గాడిపొయ్యిని వెలిగిస్తున్న తుకిక్ సమీపంలో

కూర్చుని తన పొజిషన్‌ని అంచనా వేసుకున్నాడు.

నాలుగు రోజులు అయ్యింది అక్కడికి వచ్చి... తమతోపాటు బంధీ కూడా అక్కడే వుంటారని అనటం తప్ప, ఎక్కడ వుంటాడో, ఏం చేస్తూ వుంటాడో అతనికి చెప్పలేకపోయారు ఆ వాలుగురోజుల్లోను బాగా పరిచయం అయిన బందిపోట్లు.

"నీకేం కావాలన్నా తక్తూభాయ్‌ని అడుగు... వంటరితనం భరింపరానిదిగా వుంటే తోడు కావాలని నిరభ్యంతరంగా చెప్పు... వెంటనే ఏర్పాటు చేసేస్తాడతను... అంతకు మించి అధికమైన ప్రసంగం చేయవద్దు.. అది నీ ఆరోగ్యానికి ఎంతమాత్రం మంచిదికాదు..." అతని పద్ధతుల్ని క్లోజ్‌గా పరిశీలించిన మీదట, అంతకు ముందు రోజే అతి రహస్యంగా వార్నింగ్ ఇచ్చారు అక్కడివారిలో చాలా బాగా పరిచయం అయిన వంటమనిషి.

దగ్గిర దగ్గిరగా పాతికమంది ఛత్రీలు వున్నారు ఆ స్థావరంలో.. బంధీ మాదిరిగానే ఎవరికంటావడకుండా ఎక్కడో తల దాచుకుంటారు పగటి సమయాల్లో ... చీకటి పడిన వెంటనే చెట్ల క్రింద ప్రత్యక్షం అవుతారు.

వంట మనిషి నలహా ఇచ్చినట్లు వంటరితనాన్ని భరించలేకపోతున్నట్లుగా పోజు పెట్టాలనీ, తక్తూభాయ్‌ని కన్విన్స్ చేసి ఒక ఛత్రీని పట్టుకోవాలనీ, ఏదో ఒక విధంగా బంధీ ఎక్కడ వుంటాడో తెలుసుకోవాలనీ అనుకున్నాడతను.

నిద్రపోయే సమయంలో కూడా అతని కదలికల్ని వాచ్ చేస్తున్నాడు కాఫియా పహిల్వాన్. కుతూహలాన్ని రేకెత్తించే ప్రశ్నలు నిజానా అతని నోటి వెంట వెలువడిన మరుక్షణం, తక్తూభాయ్‌కి రిపోర్టు చేసేందుకు సిద్ధంగా వున్నట్లు అనిపిస్తోంది అతని వాలకం.

అనుకోని విధంగా వచ్చిపడింది ఇప్పుడు సుఫ్ఫీ గ్రామం మీదికి దండు వెడలాల్సిన పరిస్థితి...

మరో గంట తర్వాత అతన్ని ప్రక్కకు పిలిచి ప్రత్యేకంగా రెడీచేసి వుంచిన రొట్టెల్ని చేతికి అందించాడు వంటమనిషి.

"నీ ధమ్మును రుజువు చేసుకునే అవకాశం ఇది... జాగ్రత్తగా మెసులుకో..." అని కూడా హెచ్చరించాడు.

మౌనంగా తల వూపి రొట్టెల్ని ఆరగించాడు షాదో... కప్పు తరువాత కప్పుగా చాలుగు కప్పులు చాయ్‌ని తాగి, రోజూ తను విశ్రమించే కొండరాయి చాటుకు చేరుకున్నాడు.

మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చెట్లక్రింద కూర్చుని వున్న బందిపోట్లలో నుంచి పాతిక మందిని ఎంచుకున్నాడు కాఫియా పహిల్వాన్. బలిష్ఠమైన అశ్వాన్ని ఎక్కి అందరికంటే ముందుగా స్థావరంలో నుంచి బయటికి దారితీశాడు.

మంచినీటితో నింపిన తోలు తిత్తుల్ని ఒక అశ్వంమీద పాకచేసి, మరో అశ్వం మీద కూర్చున్నాడు షాదో...

ప్రతి అరగంటకు అందర్నీ ఆపి అటూ ఇటూ చూడటం మొదలు పెట్టాడు కాఫియా పహిల్వాన్. షాదోని పిలిచి మంచినీరు తీసుకురమ్మని ఆర్డర్స్ ఇవ్వసాగాడు.

కాపాలని అతను చెప్తున్న ఆ పనిని చూసి తోటి బందిపోట్లు అందరూ చిరునవ్వులు చిలకరిస్తున్నా తల ఎత్తి చూడలేదు షాదో. అనవసరమైన మాట ఒక్కటి కూడా మాట్లాడలేదు.

చీకటి పడే సమయానికి ఎర్రవాగుకు ఆరు కిలోమీటర్ల దూరంలోకి పోయి అందర్నీ ఆగమని సైగచేశాడు కాఫియా పహిల్వాన్.

"రొట్టెలు తిని బయలుదేరుదాం... తెల్లవారుఝాము సమయంలో గ్రామంమీదికి పోయి పడదాం..." సన్నపాటి గొంతుకతో అందరికీ ఆర్డర్స్ ఇచ్చాడు.

వంటమనిషి కాల్చి పెద్ద మూటగా కట్టి ఇచ్చిన రొట్టెల్ని అందరికీ అందించాడు షాదో. మంచి నీళ్ళు నప్పయి చేశాడు.

"చలిచలిగా వుంది... చిన్న చలిమంట వుంటే చాలా బాగుంటుంది..." అతనివంక ఓరగా చూస్తూ అన్నాడు కాఫియా పహిల్వాన్.

ఆ డ్యూటీ కూడా తనదేనని గ్రహించి, మారోపారి చెప్పించుకోకుండా బండల చాటున పెరిగే చిన్న చిన్న ముళ్ళ మండల్ని ఏరుకురావటానికి బయలుదేరాడు షాదో. బండల మధ్యకు పోతూ వుండగా అగుపించింది అతనికి ఆ వెలుగు.

వాళ్ళు వచ్చిన దారికి నాలుగు ఫర్లాంగులు అవతలగా వున్నది ఒక చిన్న కొండ గుట్ట. దానిమీదనుండి సవర్‌పుల్ టార్చిలైటును వృత్తాకారంలో తిప్పుతున్నారు ఎవరో... ఆ గుట్టకు ఇంకా కొంచెం అవతలగా వున్నవారికి సిగ్నల్స్ ఇస్తున్నారు.

"ఏం చేస్తున్నావ్ రాజా మియా? నిద్రపోతున్నావా ఆ బండల్లో పిలబడి??" వున్నట్టుండి కాఫియా పహిల్వాన్ కంఠం కరుకుగా వినరావరంతో, ముళ్ళ మండల్ని సేకరించే ప్రయత్నానికి స్వస్తిచెప్పి అతని దగ్గిరికి పరిగెత్తాడు షాదో. తను చూసిన దృశ్యాన్ని వివరించి, ఆ కొండగుట్టను చూపించాడు.

కనులు చిట్లిస్తూ అటుకేసి చూశాడు కాఫియా పహిల్వాన్.

ఐదు... పది... ఇరవై నిమిషాలు గడిచినా అతనికి అగుపించలేదు ఆ టార్చి వెలుగు.

"మేమందరం వట్టి చచ్చుదద్దమ్మలమనీ, నువ్వేవో పొటుగాడివనీ నిరూపించేందుకు చూస్తున్నావా రాజా మియా??" మరో రెండు నిమిషాలు చూసి, చటుక్కున షాదో తిరుగుతూ అడిగాడు.

"ఒక్కసారి అటుకేసి వెళ్ళివద్దాం... అక్కడ ఎవరైనా మాటువేసి కూర్చున్నారేమో చూసివద్దాం" తన పరిస్థితి ఇరకాటంగా పడబోతున్నదని గ్రహించి గబగబా అన్నాడు షాదో.

"రాము పోను రెండు గంటల ప్రయాణమది. నీ మాటలు చెవిన పెడితే అనుకున్న సమయానికి సుహ్నీ గ్రామం చేరుకోలేము. ఎంతో పకడ్బందీగా తక్తూభాయ్ వేసిన ప్లాను ఎందుకూ పనికిరాకుండా పోతుంది... అలా జరగాలనే టార్చి లైటు కథ కనిపెట్టావా??"

అతన్ని కన్విన్స్ చేయటం తన శక్తికి మించినపని అని వెంటనే అర్థమై తల వంచుకుంటే తప్ప నిజంగా తన మీద రుద్దబడుతుందన్న ఉద్దేశ్యంతో మరో రెండు నిమిషాల పాటు తన మాటల్ని నమ్మమని బ్రతిమాలాడతన్ని షాదో.

"నోరు మూసుకో రాజా మియా... ఇంకొక్క మాట నోటినుంచి వచ్చిందంటే టపటప రాలిపోతాయి నీ పళ్ళు..." నిర్మొహమాటంగా అతని మాటల్ని ఖండించి, అందర్నీ కదలమని ఆదేశించాడు కాఫియా పహిల్వాన్.

నీటి సంచులున్న అశ్వాన్ని అదిలిస్తూ, వారిని అనుసరించాడు షాదో.

* * * * *

ఫయాజ్ గుట్టల్లో బంధో స్థావరం ఏర్పరుచుకున్నాడని తెలిసిన మరుక్షణం నుంచీ ఎలర్ట్‌గానే వున్నాయి ఆ చుట్టుపట్ల వుండే గ్రామాలు.

పాతకాలపు రైఫిల్స్ ని పట్టుకుని, సుహ్నీ గ్రామపు పొలిమేరల్లో కాపలా నిలబడ్డారు ఇద్దరు యువకులు.

ఫర్లాంగు దూరంలో వుండగానే వారి ఉనికిని పసికట్టి, ఇద్దరు అనుచరుల్ని ముందుకు పంపించాడు కాఫియా పహిల్వాన్.

ముందుకు పోయిన పది నిముషాల్లో నన్నపాటి ఈల వేశారు ఆ అనుచరులు.

చీకటితో నిండివున్న పది నిముషాల్లో నన్నపాటి ఈల వేశారు ఆ అనుచరులు.

చీకటితో నిండివున్న పరిసరాలను చూసి బెదురు బెదురుగా తలలు విదిలిస్తున్న అశ్వాలన్నిటినీ ఒక పల్లపు ప్రదేశంలో నిలబెట్టాడు కాఫియా పహిల్వాన్.

"వంటరిగా నిలబెట్టి వెళ్ళి పోతున్నామని బాధ పడవద్దు రాజా మియా... ఏ మాత్రం వీలున్నా నీకు సైగ చేస్తాము... నీకు కూడా దోపిడీలో పాలుపంచుకునే అవకాశం కల్పిస్తాము" అంటూ, మిగిలిన వారందర్నీ వెంటబెట్టుకుని గ్రామంలోకి బయలుదేరాడు.

ఎర్రవాగు అవతల తనకు అగుపించిన టార్చి వెలుగు మరోసారి గుర్తుకు వచ్చి, వికలమైపోయింది షాదో మనస్సు... కాఫియా పహిల్వాన్ వెక్కిరించినట్లు అది తన భ్రమే అయివుండాలని కోరుకుంటూ పల్లపు ప్రదేశంలో నిలబడ్డాడు.

* * * * *

గ్రామం మధ్యలో వుండే రచ్చబండ వంటి ప్రదేశాన్ని చేరుకునేటంత వరకూ తన అనుచరులు ఎవరినీ మాట్లాడనియలేదు కాఫియా పహిల్వాన్.

ఆ తరువాత తన రివాల్వర్‌ని గాలిలోకి పేల్చి "బంధో వచ్చాడు.. బందిపోటు బంధో గ్రామంమీదికి వచ్చి పడ్డాడు.." అని కేకలు వేయించాడు.

అగ్గివుల్లల్ని గీసి అందుబాటులో వున్న ఇళ్లమీద పడవేయించాడు.

పెటపెటార్భాటాలు చేస్తూ పైకి లేచిన అగ్నిజ్వాలల వెలుగులో రాక్షసుడి మాదిరి నవ్వుతూ తన దమనకాండను ప్రారంభించాడు.

పారిపోవటానికి ప్రయత్నించిన వారందర్నీ, పశువుల మాదిరి తోలుకువచ్చి రచ్చబండ దగ్గిర బొర్లాపడుకోబెట్టారు అతని అనుచరులు. ఎదురు తిరిగేందుకు చూసినవారి ముఖాలను వగలగొట్టారు... తమ మీదికి ఆయుధాలు ఎత్తినవారిని నిరభ్యంతరంగా కాల్చిపారేశారు.

అరుపులతో, కేకలతో అదిరిపోవటం మొదలుపెట్టింది అంతకుముందు పావుగంట క్రితం వరకూ ఎంతో ప్రశాంతంగా వున్న ఆ గ్రామం...

"తీసుకురండి. మీ దగ్గిర వున్న సొత్తునంతా తీసుకువచ్చి మాకు ఇవ్వండి... మోసం చేయటానికి ప్రయత్నిస్తే మీ ప్రాణాలు మీకు దక్కవు..." ఇంటికి ఒకరినిగా ఎంపిక చేసి అవతలకు పంపుతూ హెచ్చరించాడు కాఫియా.

కాదని ఎదురు తిరిగినా, అటునుంచి అటే పారిపోవటానికి

ప్రయత్నించినా, రచ్చబండ దగ్గిరగుంపు చేయబడిన తమ కుటుంబసభ్యుల ప్రాణాలు గాలిలో కలసిపోతాయనే భయంతో ఎదురు చెప్పకుండా వెళ్ళారు వాళ్ళు. తమ ఇళ్ళల్లోని సొత్తునంతా తెచ్చి అతని పాదాల ముందు కుప్పగా పోశారు.

వెండి, బంగారు నగలు, కొన్ని నోట్లు మొదలైన రూపాల్లో వున్న ఆ సొత్తును చూసి పరవశించిపోతూ మూటలు గట్టమని తన వారికి చెప్పారు కాఫియా... గ్రామ పెద్ద ఇంటిలోనుంచి తీసుకువచ్చిన బ్రాందీ సీసాను పెదవులకు ఆనించుకుంటూ వుండగా, అతని కంట పడింది రెండు నెలల వయస్సు కూడా వుండని పసిబిడ్డను గుండెలకు అదుముకుంటున్న ఒక యువతి.

క్షణంలో ఫ్లాష్ అయింది అతని మనసులో ఒక రాక్షసాలోచన.

"రేయ్.. వెళ్ళి రాజామియాని తీసుకురండి..." ఇద్దరు అనుచరుల్ని దగ్గిరికి పిలిచి లోగొంతుకతో ఆర్డర్ ఇచ్చాడు.

పరుగు పందెంలో పాల్గొంటున్నట్లు వేగంగా పాలిమేరల్లోకి దూసుకుపోయి షాడోకి వినిపించారు వాళ్ళు ఆ ఆర్డర్‌ని.

గ్రామంలో చెలరేగుతున్న గందరగోళాన్ని, భగభగలాడుతూ పైకి లేస్తున్నమంటల్ని [illegible] చిందులు తొక్కవలసిన అశ్వాలపైన, అదుపు తప్పిన తలలు తిప్పటం లేదు.. వాగు వర్ధనే చూస్తున్నాయి.

"పేటి దృష్టిని ఆకర్షిస్తున్నదేమిటో గాని, వాగు వర్ధన మాటువేసివున్నది.. అదేమిటి తెలుసు కోవటం చాలా మంచిది..." పరుగు పరుగున వచ్చి కాఫియా ఆర్డర్స్‌ని వినిపించినవారితో అన్నాడతను.

అతని చేతిలోని బీడీని తాను తీసుకుని రెండు దమ్ములు

వేశాడు వారిలో ఒకతను. "కొత్తగా గాంగ్‌లోకి వచ్చావు కాబట్టి ఈ ఒక్కసారికి వివరంగా చెపుతాను. కాఫియా దారికి అడ్డం పోవటంగాని, అతని మాటకు ఎదురుచెప్పటంగాని ఎప్పుడూ చేయకు. నీ కంటె తెలివిగలవాళ్ళు, నిన్ను మించిన బలవంతులు ఎందరో అలా చేసి ఫయాజీ గుట్టల్లో పాతిపెట్టబడ్డారు..." బీడీని అతనికి అందిస్తూ ఓపికగా వివరించాడు.

బంధో దగ్గిర వుండే వారందర్నీ ఆ విధంగా టెర్రరైజ్ చేయగల శక్తి కాఫియాకు ఎక్కడి నించి వచ్చిందో ఊహించటానికి ప్రయత్నిస్తూ, కూర్చున్న చోటినుంచి లేచాడు షాడో. తమ అశ్వాల విచిత్రప్రవర్తనను మనసులోనే అదుముకొని గ్రామంలోకి బయలుదేరాడు.

* * * * *

"ఏది ఆ రాజామియా? ఎక్కడ??" చేతిలోని బ్రాందీ బాటిల్‌ని మూడొంతులు ఖాళీ చేసేసరికి, పడగలెత్తిన తాచులా నిషాపైపైకి చేరుకుంటూ వుండటంతో ఎనుబోతుమాదిరి రంకె వేశాడు కాఫియా.

మూడొంతులు కాలి ఆరిపోయిన బీడీని అలాగే పంటి క్రింద నొక్కివుంచుతూ అతని ఎదుటికి వచ్చాడు షాడో...

"దొంతీలో పాలుపంచుకోనీయకుండా గ్రామం బయటే నిలబెట్టానని కుళ్ళిపోయావు గదా! ఎవరికీ ఇవ్వని బ్రహ్మాండమైన అవకాశం నీకు ఇస్తున్నాను.. అదిగో చూడు..." అతని చర్యను పట్టుకుని బరబరా ప్రక్కకు లాగుతూ పెద్దగా అరిచినంత పని చేశాడు కాఫియా.

అతను చూపించిన వైపుకు తల తిప్పిన వెంటనే షాడోకి అగుపించింది నెలల బిడ్డను గుండెలకు అదుముకుంటూ కూర్చుని వున్న యువతి.

"ఆ బిడ్డను ఎత్తి అవతల పారేయ్... ఆ పిల్లను మనతోపాటు స్థావరానికి తీసుకుపోదాం. ఆ బాధ్యతను నీకు అప్పగిస్తున్నాను..." అంటూ అతన్ని ముందుకు నెట్టాడు కాఫియా.

కాఫియా ఆజ్ఞల్ని వినేసరికి బోరుబోరున ఏడుపు ప్రారంభించింది ఆ యువతి. బిడ్డను ఇంకా గట్టిగా కౌగలించుకుంటూ వెనక్కి వెనక్కి జరుగుతోంది. గుండెను రాయి చేసుకున్నాడు షాడో... నాలుగు అంగల్లో ఆ యువతిని సమీపించాడు.

"భయ్యా... నమస్కారం చేస్తాను. బిడ్డలు కలగలేదని ఆత్రమూమా ఎత్తెత్తి పాడుస్తుంటే ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నించాను. మిటువా గుట్టమీది నయీమ్ బాబా దయవల్ల ఈ సలుసుకలిగింది... లేక లేక కలిగిన ఈ బిడ్డను ఏమీచేయకు... కావాలంటే నా ప్రాణాలు తీసుకో. ... నీకు సలాం చేస్తాను..." అంటూ అతని ముందు మోకరించింది ఆ యువతి.

తల ఎత్తి చూస్తే ప్రాణాలు దక్కవనే భయంతో నేల మీద బోర్లా పడుకుని వున్నాడు ఆ పిల్ల భర్త. ఒక్క ఉదుటున పైకి లేచి షాడో మీదికి దూకాడు వెర్రిగా అరుస్తూ.

పైకి లేవలేదు షాడో చేతులు... తన ముఖం మీద పడి తీవ్రమైన బాధను కలిగిస్తున్న అతని చేతుల్ని అవతలకు నెట్టాలనే ధ్యాస కూడా కలుగలేదు.

పెదవులు తెగి ఎర్రటి రక్తపు ధారలు సన్నసన్నగా చుబుకం

మీదికి జారుతున్నప్పటికీ లెక్కచేయకుండా అలాగే బొమ్మలా నిలబడిపోయిన అతన్ని చూసి పిచ్చెక్కినట్లు నవ్వాడు కాపియా పహిల్వాన్.

"ఎందుకూ పనికిరాని ఒక గ్రామస్థుడిని కూడా ఎదిరించి నిలబడలేని నువ్వు గుండెలు తీసిన బంటుగా ఎలా పేరుతెచ్చుకున్నావో అర్థంకావటంలేదు... నువ్వు వట్టి చచ్చు దద్దమ్మవి రాజామియా... ఎందుకూ పనికిరాని చంచావి..." అంటూ నడుము చుట్టూ చుట్టుకుని వున్న పెద్ద చర్మపు కొరడాను గాలిలోకి విదిలించి, అటుకేసి వచ్చేశాడు.

తను అలాగే మరో పది క్షణాలపాటు చేతకానివాడిలా నిలబడిపోతే - తన సంతానాన్ని కాపాడుకోవడం కోసం ప్రాణాలకు తెగించి పైబడుతున్న ఆ గ్రామస్థుడు కొరడా దెబ్బలకి తల్లక్రిందులైపోవటం గ్యారెంటీ అని గ్రహించి చలనం తెచ్చుకున్నాడు పాపో. పిడికిలిని ఎత్తి బలంగా పాడిదారు గుండెల మీద.

అరివీరభయంకరుడి మాదిరి అప్పటివరకు విజృంభించిన ఆ గ్రామస్థుడు -- కెవ్వుమని అరిచేఅవకాశం కూడా లభించకపోవడంతో వెర్రిగా చూస్తూ విరుచుకుపడిపోయాడు.

ఆపైన ఆలస్యంచేస్తే తన మర్యాద దక్కదని అర్థమై రాక్షసుడి మాదిరి కదిలాడు పాపో... రయ్‌మని ఆ యువతి భుజాల్ని పట్టుకుని బలంగా వెనక్కి నెట్టాడు. ఆమె గుండెల మీద వున్న లిథ్‌ను అందుకుని వినురుగా అవతలికి విదిలించాడు.

తల్లక్రిందులుగా పల్టీలు కొడుతూ పాయి వేలను తాకుతుందని, వేలను తాకిన మరుక్షణంప్రాణాలను

పోగొట్టుకుంటుందని అనుకున్నారు ఆ దృశ్యాన్ని చూసిన కాపియా అనుచరులు కొందరు.

కదలికలు వినురుగానే వున్నా, ఎంతో జాగ్రత్తగా ఆ పని చేయబడినట్లు అర్థం కాలేదు వారెవరికీ.

చలిని భరించటం అసాధ్యమై గోనెసంచుల వంటి కంబళీలు కొంటిని కప్పుకు వచ్చింది ఒక గ్రామీణురాలు. కాపియా అరుపుల్ని చూసి భయంతో వణికిపోతూ, వాటిని ఒక చోట పడిలేసింది.

ఒక్క ఉదుటున పోయి ఆ కంబళీల మీద పడింది లిథ్. వెచ్చటి కౌగిలి నుంచి దూరం చేయబడడంతో గాపురుమని గుక్కపట్టింది - దెబ్బతగలటం వల్ల మాత్రం కాదు.

ఠెంగున లేచి అటుకేసి పరిగెత్తబోయిన యువతి జుట్టును బిగించి పట్టుకుని ప్రక్కకు లాగాడు పాపో.

"కాపియా పహిల్వాన్ ఆజ్ఞ ఇచ్చిన తర్వాత ఆగటమనే ప్రసక్తే లేదు.. మాట నిన్ను తీసుకుపోవడం తీసుకుపోవడమే... పిచ్చి వేషాలు వేస్తే నీ చళ్ళు హూనం చేయడం చేయటమే..." అంటూ బోర్లా పడుకుని వున్న గ్రామస్థుల మధ్యలోనుంచి పాలిమేరల వైపు నడిపించే ప్రయత్నం చేశాడు.

"అర్థమీ... రాజామియా... ఇదీ అసలయిన పద్ధతి... కాస్తంత ఆలస్యంగా సయినా నీ దమ్మును ప్రకటించుకుంటున్నందుకు సంతోషంగా వుంది..." కాపియాకి వినబడకుండా లోగొంతుకతో పాపోని హుషార్ చేశాడు అప్పుడప్పుడూ అతనికి సారా సీసాను అపర చేస్తూ వుంటే బందిపోటు.

పళ్ళు బిగించి ముందుకు అడుగులు వేశాడు పాపో. పాలిక

గజాల దూరం పాగానే వీధి ప్రక్కన వున్న ఒక సందులో తప్పుకున్నాడు.

"వదులు నన్ను వదులు... వదులు..." ఒక చేత్తో అతని చిక్కిన తన కురుల్ని వదిలించుకోవటానికి ప్రయత్నిస్తూ, వీలవ్వటం అరిచిందాయువతి. కంటికి కనిపించనంత వేగంతో ఎడమ చేతిని ఎత్తి బలంగా కొట్టాడు షాడో ఆమెకుడి చెవిక్రింద.

మెదడుకు రక్తాన్ని తీసుకుపోయే బ్లడ్ వెస్సెల్ మీద పడ్డ కలగటంతో నిలుచున్న పళాన నేలకు జారిపోయిందా యువతి స్పృహను కోల్పోయి తల వాల్చేసింది.

అపురూపంగా చేతుల్లోకి ఎత్తుకొని, పది అడుగులు వెనుకగా వున్న ఒక ఇంటిచాటున పడుకోబెట్టాడు షాడో.

అప్పటికిప్పుడుకవియాకి చెప్పవలసిన కథను నిర్మించేనుకోగలిగితే చాలు అనుకుంటూ వీధిలోకి పరుగు తీయబోతుండగా అయింది ఆ అలికిడి అతనికి వెనుక భాగంలో.

"కొట్టండి... ఆ చోర్ బద్మాష్‌ని పడగొట్టండి... కొట్టండి..." ఖంగుమంటూ వినవచ్చింది ఒక కరుకు కంఠం.

ఝుల్లుమన్నది షాడో శరీరం. నూడుల మాదిరి లేచి నిలబడ్డాయి మెడ మీది వెంట్రుకలు.

బంధో స్థావరం ఎక్కడ వున్నదో వెతకటానికి వచ్చి తమ కదలికల్ని కనిపెట్టేసింది పాకిస్థాన్ మిలటరీ... చిడి చప్పుడు చేయకుండా గ్రామాన్ని చుట్టుముట్టి ముందుకు వచ్చేస్తోంది.

"పారిపొండి.... పారిపోయి ప్రాణాలు దక్కించుకోండి..." గొంతు చించుకొని అరుస్తూ సందులో నుంచి వీధిలోకి వచ్చిపడ్డాడు షాడో.

మూటలుగా కట్టిన సొత్తునంతా తలల మీదికి ఎత్తుకుని పాలిమేరల వైపుకు బయలుదేరుతున్నారు బందిపోట్లు... తమను గురించి పోలీసులకు గాని, మిలటరీ వాళ్ళకుగాని రిపోర్ట్ చేస్తే జరగబోయేదేమిటో రచ్చబండ దగ్గరి గ్రామస్థులకు వివరిస్తున్నాడు కాఫియా.

"ప్రమాదం ముంచుకు వచ్చేసింది కాఫియా... పారిపో... పారిపో" అతని కంఠాన్ని మించిన కంఠంతో గొంతు పెంచుకుని అరిచాడు షాడో.

రెండోసారి హెచ్చరించాల్సిన అవసరం లేకుండానే చట్రాతి మీద కొట్టిన చిల్లపెంకుల మీదిరి చెల్లాచెదరైనారు బందిపోట్లు. తమ తలల మీద వున్న మూటల్ని వదిలేసి పిక్కబలం చూపించారు.

భారీ శరీరమైనా సరే, చలాగ్గా అంగలు వేస్తున్న కాఫియాను క్లోజ్‌గా అనుసరించాడు షాడో. అతనికి సంజాయిషీ ఇచ్చుకునే బాధ తప్పిపోయినందుకు అమితంగా సంతోషిస్తున్న సమయంలో అతనికి తగిలింది చిన్న షాక్.

అతనికి, కాఫియాకి ఆరడుగులు అవతలగా వస్తున్న బందిపోటు ఒకతను వున్నట్టుండి గాలిలోకి ఎగిరి ముందుకు పడిపోయాడు.

పరుగును ఆపి ప్రక్కకు జంప్ చేశాడు షాడో.

"వద్దు రాజా మియా... ఆగిపోవద్దు... వచ్చేయ్... ముందుకు వచ్చేయ్" భుజం మీది నించి ఆ దృశ్యాన్ని చూసి ఖంగారుగా అరిచాడు అతనికి బాగా పరిచయం అయిన సారా బాటిల్ దోస్త్.

ఆ మాటలు తనకు వినిపించనట్లు క్రిందికి వంగి, తమ సహచరుడిని భుజం మీదికి ఎత్తుకున్నాడు షాడో.

"మార్‌దాలో ఓ బద్మాష్‌కో.. మార్ డాలో" వెంటనే లారీవాడు గ్రామంలోకి వచ్చిన మిలటరీ కమాండర్.

వర్షపుచినుకుల మాదిరి వచ్చి పడుతున్న బుల్లెట్లకు అందకుండా జిగ్‌జాగ్‌గా అడుగులు వేస్తూ పాలిమేరలను చేరుకున్నారు పాడో.

పల్లపు ప్రదేశాన్ని చేరుకునేసరికి తగిలిందతనికి రెండో షాక్.

అతని కోసం కాకపోయినా, అతని భుజాల మీదవున్న బందిపోటు కోసమైనా ఆగలేదు కాపియా ఎహిల్వాస్. అక్కడ వున్న అశ్వాలన్నిటిని తీసుకుని ఎర్రవాగు కేసి వెళ్ళిపోయారు.

* * * * *

జరిగింది ఏమిటో మిలటరీవాళ్లకు కూడా అర్థం అయింది కాబోలు ఉరుకులు పరుగులమీద వచ్చేశారు వాళ్ళు — పల్లపుప్రదేశం దగ్గరికి.

ఆలోచించుకునే వ్యవధిగాని, ఆ చుట్టుపట్ల ఎక్కడయినా తల దాచుకునే అవకాశంగాని లభించలేదు పాడోకి

దారికి అడ్డుగా ప్రత్యక్షం అయిన ముళ్ళకంపలు, బ్రహ్మజెముడు మందలు తన దుస్తుల్ని చింపి పీలికలు చేస్తున్నా, చురకత్తుల వంటి ముళ్ళు చర్మాన్ని వీల్చి రకరకాల గాయాలను ఏర్పరుస్తున్నా లెక్కచేయకుండా పాయి, ఎర్రవాగును చేరుకున్నాడు.

సుడులు తిరుగుతోంది నీరు ... అలలు అలలుగా ఎగిరిపడుతోంది. ఏ మాత్రం అజాగ్రత్తగా వున్నా వేగంగా వెనక్కిలెట్టి ఒడ్డునే వున్న కొండరాళ్ళకేసి బాదేటట్లు అగుపిస్తోంది.

భుజాల మీది బందిపోటును క్రిందికి దించాడు పాడో.

"పారిపో భాయీ ... మంచి బందరాయితో నా తలపగిలిపోయేటట్లు కొట్టి నువ్వు వాగులోకి దూకేయ్ ..." హీన స్వరంతో అతన్ని హెచ్చరించాడా పెద్దమనిషి.

వేగంగా వచ్చేస్తున్న కమాండోల అడుగుల చప్పుళ్ళను ఆలకిస్తూ తల అడ్డం తిప్పాడు పాడో.

"పాగలిగితే ఇద్దరం పారిపోదాం ... పట్టుబడటం అంటూ తప్పనిసరి అయితే కలసికట్టుగా పట్టుబడిపోదాం ... అనవసరమైన సలహాలుయిచ్చి నా ఆలోచనలకు అడ్డురాకు." అంటూ దగ్గిరలో వున్న పెద్ద బందరాయి నొకదాన్ని నీటిలోకి విసిరాడు పాడో.

బరువైన మనిషి ఎవరో ఎగిరి దూకినంత శబ్దం చేసింది అతను విసిరిన బందరాయి. పెద్ద పెద్ద అలల్ని సృష్టించింది.

అదవి గుర్రాల సమూహం మాదిరి అక్కడికి వచ్చేసిన కమాండోలందరికీ కనిపించింది ఆ దృశ్యం.

"వాగులోకి దూకండి ... వాడు అపలలివొయ్యకు పెరుకోకముందే పట్టుకోండి..." వాగులోని నీటి వేగాన్ని అంచనా వేస్తూ బిగ్గరగా అరిచాడు కమాండర్.

తమ చేతుల్లో వున్న ఆయుధాల్ని తమ సహచరులు కొందరికి అందించి, నీటిలోకి డైవ్‌చేశారు కొందరు కమాండోలు.

పాతిక గజాల దూరం పోనిచ్చాడు పాడో వారందరినీ.. తన పెందలని తిరిగి భుజంమీదికి ఎత్తుకొని నీటిపాములా నిశ్శబ్దంగా ప్రవాహంలోకి జారాడు.

పది నిముషాలు పట్టింది అతనికి ఆవతలి వడ్డుకు చేరుకోవటానికి.

"కాఫియా పహిల్వాన్ మాటల్ని విని నువ్వంటే కాస్త తక్కువగానే అంచనా వేసుకున్నాను భాయీ ... చుట్టుముట్టిన మిలటరీ నాయాళ్ళను చూసి కూడా నిబ్బరం కోల్పోని ఆ గొన్నదనాన్ని ఎలా వెచ్చుకోవాలో నాకు అర్థం కావటం లేదు."దుస్తులన్నీ తడిసిపోవటంవల్ల వివరీతమైన చలితో గజగజా వణుకుతూ కూడా, తన మనసులోని మాటను అతనికి చెప్పకుండా వుండలేకపోయారు అతని భుజాలమీది దోస్త్.

సూర్యుడు రెండు బారల ఎత్తుకు వచ్చేదాకా ఎక్కడా ఆగకుండా అడుగులు వేసి, ఒక్క అరగంట రెస్ట్ తీసుకున్నారు షాడో.

"నేను బతికి బట్టకట్టటం అంటూ జరిగితే నీకు బానిసనై అవుతాను దోస్త్ ... నీకు సేవచేస్తూ కాలం గడిపేస్తాను ..." నీరు నిండిన కనులతో చూస్తూ గద్గదంగా అన్నాడు ఆ బందిపోటు.

అధికంగా 'మాట్లాడవద్దని అతనికి సైగచేసి ప్రయాణం ప్రారంభించారు షాడో ... చీకట్లు చుట్టుముట్టే సమయానికి పయాజీ గుట్టల్ని చేరుకున్నాడు. ఒక కొండరాయి చాటున కాంప్ వేద్దామని అనుకుంటూ వుండగా, పాతిక మంది బందిపోట్లను వెంటబెట్టుకుని అతని ఎదుట ప్రత్యక్షం అయ్యాడు తక్తూభాయ్.

* * * * *

"ఈ రాజు మియా మన గాంగ్‌లో చేరేటంత వరకూ మన జాడల్ని మిలిటరీ వాళ్ళు గమనించడం జరగలేదు..."

భోజీ అయిన సాతా సీసాని అవతలికి విసిరేసి, మరో ప్రపోజల్‌ని అందుకుంటూ పెద్ద కంఠంతో అన్నాడు కాసియా పహిల్వాన్.

వంట మనిషి వడ్డిస్తున్న రొట్టెల కోసం గాడిపొయ్యి దగ్గరగుమికూడుతున్నారు బందిపోట్లు... మాటల్ని ఆపేసి ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు.

"మందు ఎక్కువ అయింది మనవాడికి దెబ్బ తిన్న దోస్తని వెంట బెట్టుకు రాకుండా వాడి ఖర్మానికి వాడిని వదిలి వేసినందుకు బంధీ దగ్గిర మాట పడాల్సి వస్తుందని భయపడుతున్నాడు. నువ్వు పెదవులు విప్పకు రాజుమియా... వాడినోట్లో నోరు పెట్టకు..." పెదవుల కదలిక కనిపించకుండా షాడోని హెచ్చరించాడు రొట్టెలు ఇచ్చే నెపం మీద దగ్గరకి వచ్చిన వంట మనిషి.

తక్తూభాయ్ ఎదురు వచ్చి తనను, తను తీసుకు వచ్చిన బందిపోటును రక్షించిన క్షణం నుంచి ఎదురు చూస్తూనే వున్నాడు షాడో అటువంటి పరిణామం కోసం. అతను ఎదురు చూసినట్టే చీకటి పడబోతున్న సమయంలో తన కడుపు మంటను అదుముకోలేక పోయాడు కాసియా... నోటిని అదుపులో పెట్టుకోలేక పోయాడు.

కృతకృత్యానికి లొంగిపోతున్న అతని వెంపర్లని చివరల నుంచి గమనిస్తూ, రెండు గుక్కలు సారా పుచ్చుకుని రొట్టెల్ని అరగించటంలో మునిగిపోయాడు షాడో.

"స్థావరానికి తిరిగి వచ్చిన దగ్గర్నించి ఆలోచించి చూస్తున్నాను నేను. కాలి నడకన మిలిటరీ నాయాళ్ళ నుంచి తప్పించుకోవటం ఎవరికీ సాధ్యపడదు--వాళ్ళు మనుషులకి తప్ప," తను అనదలుచుకున్న మాటను ఛట్‌మని అనేసే అనేశాడు కాసియా.

చేతిలో వున్న రొట్టెల పళ్ళాన్ని అవతలకు విసిరి రెండు అంగల్లో కాసియా దగ్గరికి పోయాడు.

"ఇంకొక్కసారి అను భాయీ--ఇందాక అన్న మాటని ఇంకొక్కసారి అను" అంటూ ప్రోత్సహించాడు.

"ఒకసారి కాదు బే వందసార్లు అంటాను. నాకేమన్నా భయమని అనుకుంటున్నావా?" అంటూ లేచాడు కాఫియా కూర్చున్న చోటునుంచి.

చేతిలోనే వున్న సారా బాటిలని గిర్రున తిప్పి అతని ముఖంమీద మోదాడు షాదో.

తగిలినట్లయితే వదనైన కత్తితో కొట్టినట్లు చీరుకుపోయుండేది కాఫియా ముఖం. షాదో ఊహించనంత వేగంగా వెనక్కి దూకి, అక్కడ వున్నవారి గుండెలు అవిసిపోయేలా పెదబొబ్బ పెట్టాడతను.

నడుముకు బిగించివున్న హంటింగ్ నైఫ్‌ని చర్రున బయటికి లాగుతూ షాదో మీద కలబడ్డారు.

అతని చేతిలోని కత్తి మీదనే దృష్టినంతా కేంద్రీకరించి అరుగు అరుగు చొప్పున వెనక్కి జరిగాడు షాదో.

తనంటే విపరీతమైన భయం కలగటం వలనే అతనలా వెనుకంజ వేస్తున్నాడని భావించి మరింతగా పెట్రేగి పోయాడు కాఫియా. ఉన్నట్టుండి గాలిలోకి ఎగిరి అతని గుండెల మీద తన్నటానికి ప్రయత్నించాడు.

చటుక్కున చేతులు చాచి మీదికి వచ్చిన అతని కుడిపాదాన్ని పట్టుకున్నాడు షాదో.

బాలెన్స్ నిలబెట్టుకోవటం చేతకాలేదు కాఫియా పహిల్వాన్‌కి. వెల్లకిలా పడిపోయాడతను.

ఎడమ పాదాన్ని వెనక్కి లాగి బలమంతా ఉపయోగించి తన్నాడు షాదో.

ఫట్‌మని శబ్దం చేస్తూ విరిగిపోయింది కాఫియా పహిల్వాన్ పక్కటెముక ఒకటి.

భరించరాని బాధతో చెవులు చిల్లులు పడిపోయేలా అరిచి, అతి వేగంగా పైకి లేచాడు అతను.

ఒకరి దెబ్బల్నే మరొకరు తప్పించుకునే ప్రయత్నాలను గాలికి వదిలేశారు వారిద్దరు. మదించిన ఏనుగులు కలబడినట్లు దుమ్ము రేపుతూ చిందులు తొక్కటం మొదలుపెట్టారు.

అటో ఇటో తేల్చుకోనిదే వెనక్కి తగ్గరని అర్థమయిన మరుక్షణం, ముందుకు వచ్చి విడదీయటానికి ప్రయత్నించారు కొందరు బందిపోట్లు.

"తక్తూబాయ్‌ని కేకేయండి... తక్తూబాయ్‌ని పిలిపించండి." ఆందోళన నిండిన కంఠాలతో అరిచారు మిగిలిన వాళ్ళు.

పరుగు పరుగున నాపేరాళ్ళ కట్టడంవైపు బయలుదేరిన బందిపోట్లకు ద్వారం దగ్గరే ఎదురయినాడు తక్తూబాయ్.

"తలా ఒక పక్క నుంచి గట్టిగా వాటేసుకొండి. నా చర్మపు కొరడాను తీసుకు రండి" అని ఆజ్ఞలు ఇస్తూ పరుగులాంటి నడకతో వచ్చాడతను చెట్ల క్రిందకి.

కనుచివరలనుంచి అతన్ని చూశాడు షాదో. అయినాసరే వెనక్కి తగ్గకుండా కంటిన్యూచేసాడు పోరాటాన్ని.

పూర్తిగా మూసుకు పోయింది అతని ఎడమ కన్ను కఫియా పిడికిటిపోటు పడటంవల్ల. మిలటరీ కమాండోలకు అందకుండా పారిపోయి రావటంలో ముళ్ళ పొదలు చేసిన గాయాలన్నీ పెరిగి పెద్దవై పోయాయి. ధారలు ధారలుగా కారి దుస్తులన్నిటినీ మలిన పరుస్తోంది రక్తం.

"ఆపండి...తగాదాని వెంటనే ఆపండి" వారి సమీపంలోకి

ఆర్థం కాలేదు తక్తూభాయ్‌కి... అయోమయంగా చూశారు

"ఒకే వరలో రెండు కత్తుల్ని ఇమడ్చడం అసాధ్యం ... ఇవాళ్టికి ఆగిపోయినా, ఎప్పుడో ఒకప్పుడు తిరిగి రాజుకుంటుంది వారి తగాదా... స్థావరంలో వుండగా జరిగితే మనకు బాధ వుండదు... బయటికి పోయిన సమయంలో జరిగితే ఇబ్బందులు ఎదురవుతాయి."

సాలోచనగా అన్న బంధో మాటలు ఈసారి అర్థమై గబగబా తల వూపాడు తక్తూభాయ్. "అటో ఇటో తేల్చుకోనీయకుండా వారి తగాదాని ఆపటం తప్పని నాకు అర్థం అయింది. ఇప్పుడు నన్ను ఏం చేయమంటావ్?" బంధో ముఖంలోకి చూస్తూ అడిగాడు.

"నువ్వు చేయవల్సింది ఏమీ లేదు..." అంటూ మంచం మీదినించి దిగాడు బంధో. ఆ గదికి ఇంకా కొంచెం వెనుకగా వున్న గుమ్మం దగ్గరికి పోయి చేయి వూపాడు.

తల వరచుకుని ఇవతలికి వచ్చింది ఒక అందాల బొమ్మ. భుజం మీద చేయి వేసి తక్తూభాయ్ దగ్గరికి నెట్టాడు బంధో.

"తీసుకుపోయి రాజా మియాకి ప్రెజెంట్ చేయి..." అంటూ ఆ యువతికి కనిపించకుండా కన్నుగీటాడు.

వెనక్కాటి ఈతాకుల చాపమీద పడుకుని, తనకు పట్టబోయే గతిని గురించి ఆలోచించుకుంటున్నాడు షాడో.

"కాఫియాతో కలబడి నువ్వు పెద్ద తప్పు చేసినా, తోటి మనిషి కోసం రిస్క్ తీసుకున్నందుకు సంతోషించాడు బంధో..." అంటూ ఆ యువతిని లోపలికి నెట్టి తలుపుల్ని దగ్గరికి లాగాడు తక్తూభాయ్.

దుస్తుల్లో వున్న లీడీ నాకదాన్ని బయటికి తీస్తూ చాపమీద బాసింపట్టు వేసుకు కూర్చున్నాడు షాడో.

అడుగులో అడుగు వేసుకుంటూ అతని దగ్గిరికి పోయింది అందాల బొమ్మ. వెనుకవైపున కూర్చుని, అతని షర్టును సరిచేయడం మొదలుపెట్టింది.

"నీ పేరేమిటి బుల్ బుల్?" తనొక గజదొంగ వేషంలో వున్న సంగతిని మర్చిపోకుండా హుందాగా అడిగాడు షాడో.

"మార్టినా..." అతని భుజాల చుట్టూ చేతులు చుడుతూ గుసగుసగా అన్నదామె.

"చాలా రోజులు అయింది నేను ఇక్కడికి వచ్చి... నిన్ను ఇంతవరకూ చూడలేదు..." పాముల మాదిరి కదులుతున్న ఆ చేతుల్ని ఓరకంట జాగ్రత్తగా గమనిస్తూ అన్నాడు షాడో.

"బంధో దగ్గిరే వుంటున్నాను... ఇప్పుడే మొదటిసారిగా బయటికి రావటం...." పెదవులతో అతని మెడ వెనుక భాగాన్ని తడి చేస్తూ చెప్పిందామె.

ఉన్నట్టుండి కాఫియా సహిల్వాన్ పిడికిట్లు పడిన ప్రదేశంలోకి వెళ్ళాయి ఆమె చేతులు.

"దెబ్బలు బాగా తగిలాయా?" ఓదార్పుగా అడుగుతూ అతన్ని చాపమీద పడుకోబెట్టిందామె.

షర్టును తీసి అవతల పడేసింది. .. తన పమిలె చెంగుతో సంటిమీది రక్తపు మరకల్ని తుడవడం మొదలుపెట్టింది.

బంధోని గురించి, అతని కదలికలను గురించి ప్రశ్నలు వేస్తే ఆమె ఎలా రియాక్ట్ అవుతుందో వూహించడానికి ప్రయత్నిస్తూ కనులు మూసుకున్నాడు షాడో.

వస్తూ హెచ్చరించాడు తక్తూభాయ్.

ఆ మాటల్ని లక్ష్య పెట్టని కాఫియా మెడను దొరక బుచ్చుకున్నాడు షాడో. ఎడమ పాదాన్ని ఎత్తి అతని పొత్తికడుపుకేసి నొక్కుతూ వెల్లికిలా పడ్డాడు.

స్ప్రింగ్ బోర్డు మీద నుంచి లేచినట్లు గాలిలోకి లేచి తల్లక్రిందులుగా పల్టీ కొట్టాడు కాఫియా. ఇనుక మూటపడినట్లు తక్తూభాయ్ పాదాల ముందు పడ్డాడు దబ్‌మనే శబ్దంతో.

తక్తూభాయ్ చేతిలోకి వచ్చిన చర్మపు కొరడా తన వంటి మీద వాలకముందే వెనక్కి జరిగాడు షాడో.

పెదవులు భయంకరంగా వాచిపోవడంవల్ల మాటలు సరిగ్గా రాక విచిత్రమైన శబ్దాలు చేస్తూ పైకి లేవబోయిన కాఫియా భుజాలను అనుకున్నది చర్మపు కొరడా చివరి భాగం.

"నా సహనాన్ని పరీక్షించే ప్రయత్నం చేయవద్దు. పొట్టూటని సాగదీసి కొరడా దెబ్బలు తినవద్దు" ఇంగుమంటున్న కంఠంతో హెచ్చరించాడతన్ని తక్తూభాయ్.

"వాడే... తగాదాని మొదలుపెట్టింది వాడే..." వాచిపోయిన పెదవుల్ని ఎంతో ప్రయత్నంమీద అదిలిస్తూ బిగ్గరగా అరిచాడు కాఫియా.

కమలు చిట్టిస్తూ షాడోకేసి చూశాడు తక్తూభాయ్. తల తిప్పి కొందరు బందిపోట్లకు సైగ చేశాడు.

మీట నొక్కిన ఆటోమేటిక్ యంత్రపు బొమ్మల మాదిరి కదిలి షాడోని చుట్టుముట్టారు వాళ్ళు. చేతుల్ని విరిచి పట్టుకుని నాపరాయి కట్టడంవైపు తీసుకు పోయారు.

* * * * *

కాఫియా పహిల్వాన్ మీద తిరగబడినందుకు శిక్ష విధించడం కోసమే తీసుకుపోతున్నారని భావించాడు షాడో.

తక్తూభాయ్ కూర్చునే గదికి కొంచెం అవతలగా వున్న ఇంకో చిన్న గదిలోకి నెట్టి, తలుపులు మూశారు బందిపోట్లు.

"మీరు వెళ్ళండి... కాఫియా పహిల్వాన్‌కి తగిలిన దెబ్బలకు వైద్యం చేయించండి..." తన గది ముందు నిలబడుతూ వారితో అన్నాడు తక్తూ భాయ్. వెనుక భాగంలో వున్న తలుపుల్ని తెరిచి తెరవగానే అతని చెవులకు చేరింది గంభీరమైన నవ్వు.

"ఏ మాత్రం అజాగత్తగా వున్నా ఒకరినొకరు చంపుకోవటానికి మాసే ఈ తోడేళ్ళగుంపును కంట్రోల్‌లో పెట్టలేక నేను సతమతమవటం నీకు నవ్వును తెప్పిస్తోందా?" హంసతూలికా తల్పం వంటి పట్టెమంచం ప్రక్కనే వున్న బల్లమీద కూర్చుంటూ అడిగాడు తక్తూభాయ్.

నాటు సారాకుతో తయారుచేయబడిన చుట్టనొకదాన్ని వెలిగించుకుని గుప్పుగుప్పున పొగను వదులుతూ మరింత విద్వేషంగా నవ్వాడు బందిపోటు నాయకుడు బంధా.

"దెబ్బ తగిలి పడిపోయిన తోటి మనిషి కోసం ప్రాణాలకు తెగించడం చాలా గొప్ప విషయం..." చుట్టను నోటిలోనుంచి తీసి తుపుక్కున పక్కకు ఉమ్మేస్తూ అన్నాడతను.

"పడిపోయిన మనిషి కోసం ప్రాణాలకు తెగించడం ఒక్కటే కాదు... కాఫియా పహిల్వాన్ దుమ్మును కూడా దులిపేశాడు... నేను కలగచేసుకోకపోతే ఖతం అయిపోయి వుండేవాడు కాఫియా... కళ్ళు తేలవేసి వుండేవాడు..."

"మధ్యలో కలుగచేసుకొని నువ్వు పొరపాటు చేశావ్..." వున్నట్టుండి కామెంట్ చేశాడు బంధా.

"నువ్వు... నువ్వు... భారతదేశం నుంచి వచ్చావుటకదా" ఉన్నట్లుండి సడన్‌గా వినవచ్చిందా ప్రశ్న ఆ అందాల బొమ్మ నోటినుంచి.

ఉలికిపాటును నేర్పుగా కప్పి పెట్టుకుంటూ తల వూపాడు షాడో కనులు తెరవకుండానే.

"నేను కూడా భారతదేశం నుంచే వచ్చాను... " అతన్ని ఎదరుచూడని పద్ధతిలో బంధుత్వాన్ని కలిపింది.

అందుకు కూడా తల వూపాడు షాడో.

"ఎనుబోతులాంటి కాఫియాని చితకకొట్టావని తెలిసే సరికి ఎంతోగానో సంతోషించాను నేను.. నా అదృష్టం కొద్దీ నీ దగ్గిరికి వంపబడ్డాను..." పూర్తిగా మీదికి వాలి అతనిముఖంలోకి ముఖం పెడుతూ అన్నదామె.

బంధోని గురించి మరిచిపోయాడు షాడో.... తనకు తగిలిన దెబ్బల్ని కూడా విస్మరించాడు. ఊపిరి సలపనంత గాఢంగా కౌగిలించుకుని చాపమీదికి దొర్లించాడు.

* * * * *

"నీ మీద యుద్ధం ప్రకటించిన కాఫియాని బయట తిరుగనిస్తున్నారు. నిన్ను మాత్రం తప్పు చేసినవాడి మాదిరిగా ఈ గదిలో నిర్భంధిస్తున్నారు.... అవమానం అనిపించటంలా?" రెండోరోజు ఉదయం పదిగంటలకు సారా సీసా నొకదాన్ని తెచ్చి షాడో అందించి ఆడిగింది మార్జినా.

సామాధానం చెప్పలేదు షాడో....

"ఎవరికీ తెలియకుండా కాఫియాని కొండరాళ్ళల్లో

పిల్చుకునివచ్చే బాధ్యత నాది. అప్పుడయినా అతన్ని మట్టు పెట్టగలవా?" కాజువల్‌గా- అతి కాజువల్‌గా వున్నట్లుండి అన్నదామె.

ముఖంమీద ఎవరో లాగిపెట్టి కొట్టినట్లయింది షాడోకి. అతడికి తెలియకుండానే ముడిపడ్డాయి కనుబొమలు.

"అనవసరమైన ఆగ్రహాన్ని మనసులో పెట్టుకుని నిన్నేదో రెచ్చగొడుతున్నానని అనుకోబోకు... నీకు జరుగుతున్న అవమానాన్ని చూసేసరికి నాకు వళ్ళు మండి పోతుంది...." వెంటనే తన మాటల్ని సమర్థించుకున్నది ఆమె.

సమాధానం ఇవ్వలేదు షాడో... సారా బాటిల్‌ని క్రిందికి దించలేదు.

"ఈ రాత్రి రొట్టెలు తినటం పూర్తయిన తర్వాత అందరూ కునికిపాట్లు పడుతూ వున్న సమయంలో కాఫియా దగ్గిరికి పోయి మాయ మాటలతో అతన్ని ఏమారుస్తాను. ఏమంటావ్?" అంతటితో వదిలిపెట్టడం ఇష్టం లేనట్లు రెట్టించింది ఆమె.

తల వూపేశాడు షాడో... సారా బాటిల్‌ని ఖాళీ చేసి చాపమీద మేనువాల్చాడు.

* * * * *

"నీ తెలివి అమోఘం. నీ ఆలోచన అత్యద్భుతం..." అధికంగా మాట్లాడితే బంధోకి ఆగ్రహం వస్తుందని తెలిసి కూడా మెచ్చుకోకుండా వుండలేకపోయాడు తక్తూభాయ్.

"ఎప్పుడూ లేనిది పొగడ్తలమీద పొగడ్తలు ప్రారంభించావ్. ఏమిటి విశేషం?" చుట్ట పొగను అతని మీదికి వదులుతూ అడిగాడు బంధో.

పాడ్‌తో మార్టినా మాట్లాడిన మాటల్ని యథాతథంగా అతనికి వినిపించాడు తక్తూబాయ్.

"నువ్వు చెప్పినట్లే నిన్నటినుంచి వాళ్ళమీద ఒక కన్నేసి వుంచాను ... ఏదో ఒకవిధంగా రాజుమియాని రెచ్చగొట్టటానికి చూస్తోంది..."

"మన జాడల్ని తెలుసుకుని మనల్ని పోలీసులకు పట్టించటానికి వచ్చిన ఇండియన్ స్పెషల్‌బ్రాంచి ఏజెంట్ తను. మనల్ని పోలీసులకు పట్టించలేకపోయినా, మనలో మనకి కలతల్ని సృష్టించే మన సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయటంలో తప్పేముంది??" సీలింగ్ మీదికి పాకుతున్న చుట్టపాగ వంక చూస్తూ సాలోచనగా అన్నాడు బంధో.

"అశ్రద్ధ చేస్తే అనవసరమైన చిక్కుల్లో పడతాం... కొండరాళ్ళలోకి తీసుకుపోయి ఖతం చేసేయటం చాలా మంచిది..." రెండు క్షణాలు ఆగి తన అభిప్రాయాన్ని వెల్లడించాడు తక్తూబాయ్.

"మార్టినా మాటలకి రాజుమియా ఏమని సమాధానం చెప్పాడు? కాఫియాని హతమార్చటానికి అంగీకరించాడా?" ఉన్నట్టుండి అడిగాడు బంధో.

గదిగోడలకు ఏర్పాటుచేసిన ఒక రంధ్రంలోనుంచి చూసినప్పుడు తనకు అగుపించిన దృశ్యాల్ని గుర్తుకుతెచ్చుకుంటూ భుజాలు ఎగురవేశాడు తక్తూబాయ్. తనకేమీ అర్థంకాలేదని చెప్పాడు.

"మార్టినా మీద ఒక కన్నువేసి ఉంచు ... తన పథకాన్ని ఎలా ఆచరణలో పెడుతుందో జాగ్రత్తగా గమనించు ..." ఫైనల్ ఆర్డర్‌ని జారీ చేసి, చేతిలోని చుట్టను అవతలికి విసిరేశాడు బంధో.

ఆ విధంగా చేయడం తనకు ఇష్టంలేదని అనలేకపోయాడు తక్తుబాయ్. అయినా ఆ మాటను బయటికి చెప్పే ధైర్యం లేక వెనుతిరిగాడు.

* * * * *

అందరితో కలిసి రొట్టెల్ని తినటానికి మనసొప్పక తను పడుకున్నచోటికే తెప్పించుకున్నాడు కాఫియా పహిల్వాన్.

రెండింటిని ఆరగించి, మూడో రొట్టెను మధ్యకు విరవబోతుండగా అక్కడికి చేరుకున్నది మార్టినా.

అందరూ చూస్తుండగా తన దగ్గరికి వచ్చే ధైర్యం ఆమెకు ఎక్కడినించి వచ్చిందో అర్థంకాక అయోమయంగా చూశాడు కాఫియా.

"అందరూ రొట్టెల్ని తినేశారు....తలా ఒక ముూలకీ పాయికునికిపాట్లు పడుతున్నారు..." అతనికి కాస్తంత చేరువ అవుతూ అన్నదామె.

"నిన్ను రాజుమియా దగ్గరికి పంపించాడు తక్తూబాయ్... నా దగ్గరికి రావటాన్ని చూస్తే నరుములు విరిచేస్తాడు..." పసనతొనవంటి ఆమె శరీరాన్ని చూసి అదోలా అయిపోతూ అన్నాడు కాఫియా.

"రాజుమియా మాట నా దగ్గిర ఎత్తకు...చూపులకి అందగాడే... చేతల్లోకి వచ్చేసరికి ఎలుగ్గొడ్డు మాదిరిగా ప్రవర్తిస్తాడు...ఎప్పటినించో నీతో మాట్లాడాలని నీ దగ్గిర

కూర్చోవాలని మనసుపడుతున్నాను...." ఇంకా కొంచెం దగ్గిరికి జరుగుతూ అన్నదామె.

"రాజుమియాకి తెలిస్తే గోలచేస్తాడు... బంధోదాకా వెళ్ళిపోతుంది ఈ విషయం...." చేయి జాచి ఆమెను దగ్గిరికి లాక్కోవాలన్న కోరికను ఎంతో ప్రయత్నంమీద అదుము కుంటూ అన్నాడు కాఫియా.

అసహ్యంగా ముఖంపెట్టి ఖాండ్రించి ఒక ప్రక్కకు ఉమ్మేసింది మార్టినా.

"పళ్ళు తెలియనంతగా తాగి కొండరాళ్ళ మధ్య పడుకున్నాడు... నెత్తిమీద నీళ్ళు కుమ్మరించినా మెలకువ రాలేదు.... నాలాంటి మనిషి ప్రక్కన వుండగా మొద్దు నిద్రపోయేవాడిని చూడటం ఇదే ప్రథమం...."

ఆపైన ఆగలేకపోయాడు కాఫియా... బలంగా దగ్గిరికి లాక్కున్నాడు. ముఖమంతా ముద్దులతో నింపేశాడు.

చిన్నగా నవ్వుతూ అతని వట్టులోనుంచి బైటపడింది మార్టినా.

"ఇక్కడకాదు.... కొండరాళ్ళలోకి వచ్చేయ్.... అక్కడయితే ఎవరూ చూడరు... ఎవరికీ అనుమానం రాదు...." అంటూ ఆమె వెనుతిరిగి అర్జంటుగా వెళ్ళిపోయింది అపలలకి.

తమకం ఎక్కువైపోయింది కాఫియా పహిల్వాన్‌కి. మద్యకు విరిచిన రొట్టెను పళ్ళెంతో సహా అవతలికి విసిరేసి చేతుల్ని దుస్తులకు తుడుచుకున్నాడు. ప్రక్కనేవున్న సారాసీసాలో నుంచి నాలుగు గుటకల్ని మింగి, చాపమీది నుంచి లేచాడు.

మార్టినా కంటే ముందుగా కనిపించాడతనికి రాజుమియా

ఆమె చెప్పినట్లు సారామత్తులో కొట్టు మిట్టాడటం లేదు... నాలుగుమూరల పొడుగుండే లావుపాటి చెట్టు కొమ్మని పట్టుకుని అతనికోసమే ఎదురుచూస్తున్నాడు.

"తప్పుకో కాఫియా... ప్రక్కకి తప్పుకో..." పెద్ద కంఠంతో హెచ్చరిస్తూ బలంగా విసిరాడు షాడో తన చేతిలో వున్న చెట్టుకొమ్మని.

వంటి మీది దెబ్బలు వేగంగా కదిలేందుకు ఆటంకాలు కలిగిస్తున్నా లెక్కచేయకుండా ఎగిరి అవతలికి దూకాడు కాఫియా.

కందిరీగల మాదిరి ఝంకారం చేస్తూ ముందుకు విచ్చేసింది షాడో విసిరిన చెట్టుకొమ్మ.

చీకటిపడగానే చల్లగాలిని ఆస్వాదించడం కోసం రాళ్ళ మధ్యలో నుంచి బయటికి వచ్చి ఒకచోట చుట్టలు చుట్టుకుంటోంది నాలుగు అడుగులు పొడవుండే పొడల పాము.

సూటిగా పోయి దాని నడుము మీద పడింది.

మూరెడు ఎత్తుకు తలను లేపి భీకరమైన బుసను వెలువ రించిందా పాము. కోరలు కనిపించేలా నోటిని తెరిచి ఎదా పెదా వేసింది చెట్టుకొమ్మని రెండు కొట్లు.

రాజుమియాని చూసీచూడగానే కోపాన్ని ఆపుకోలేక గుడ్డిగా అడుగులు వేసివుంటే తన గతి ఏమయివుండేదో ఊహించుకునేసరికి చెమటలు పట్టేశాయి కాఫియా కరచరణాలకి.

"నీ గురించి ఏవేవో వూహించుకుని పగ పెంచుకున్నాను.. నన్ను మన్నించు మేరా దోస్త్... ఈ క్షణం నుంచీ నాకు ఆప్తుడివి నువ్వు..." షాడోతో అన్నాడు.

"సరయిన కారణం లేకుండా నీతో కలబడ్డాను నేను...

అందుకు నువ్వు కూడా నన్ను క్షమించాలి..." తను కూడా రెండు అడుగులు ముందుకు వేసి అతని భుజాల్ని పట్టుకుంటూ అన్నారు పాడో.

పెదవులు బిగించి ఎడమ పాదంతో నేలను బలంగా తన్నింది పది అడుగుల దూరంలో ఒక కొండరాయి చాటున వున్న మార్టినా.

ఒకరి నొకరు చూసుకోగానే మదగజాల మాదిరి కుమ్ములాటకు దిగుతారని, ఒకరినొకరు హతమార్చుకుంటారని ఆశించిన ఆమెకు నిరాశ మాత్రమే మిగిలింది.

ఏడేడు జన్మల క్రితం నుంచి ఎంతో అప్యులుగా వున్నట్లు ఒకరినొకరు కౌగిలించుకుంటున్నారు వాళ్ళిద్దరూ...భుజాల మీద చేతులు వేసుకుని చెట్ల తోపు వైపు బయలుదేరుతున్నారు.

పదునైన ఆయుధం ఏదైనా దగ్గిర వుండి వుంటే వెనుకగా వెళ్ళి వారిద్దరి వెన్నుల మీదా ఎడాపెడా నాలుగు పోట్లు పొడవాలన్నంత కోపంతో ఊగిపోయింది మార్టినా.

'కాపీయా కనిపించగానే చెట్టుకొమ్మతో తలబ్రద్దలు చేస్తానని చెప్పి, ఆఖరి క్షణంలో ప్లేటు ఫిరాయిస్తావుగా! నీ అంతు చూడకపోతే పేరు మార్చుకుంటాను...' పాడోని తలుచుకుని అనుకుంటూ వావరాతి కట్టడం వైపు వెళ్ళిపోయింది.

* * * * *

"... నా కళ్ళను నేనే నమ్మలేకపోతున్నాను... వాళ్ళిద్దరూ కలిసి ఒకేచోట కూర్చుంటారని, ఒకే సీసాలో నుంచి సారా తాగుతారని ఊహించలేదు..." పరుగులాంటి నడకతో బంధో ముందుకు పోయి విన్నవించుకున్నాడు తత్తూ భాయ్.

తన మంచం మీది ముద్దుగుమ్మలిద్దరిని అవతలికి పొమ్మని సైగచేసి బాసింపట్టు వేసుకూర్చున్నాడు బంధో.

"వేడిగా వున్నప్పుడు దెబ్బలు వేయగలిగినప్పుడే మనకు కావలసిన ఆకారంలోకి ఇనుమును మలుచుకోగలం...వార్నియా గ్రామం మీదికి దండును పంపించే ఏర్పాట్లు చేయి.. బాధ్యతను ఇద్దరికీ సమానంగా పంచు.." నాటు పొగాకు చుట్టను వెలిగించుకుంటూ చెప్పాడు.

"ఈ పిల్ల సంగతి ఏమిటి? మనలో మనకి తగాదాలు పెట్టే మనిషిని ఊరికే వదిలిపెట్టడం చాలా ప్రమాదం.." పాడోకి కేటాయించబడిన గదిలో కూర్చుని మిన్నాగు మాదిరి ఉడికి పోతున్న మార్టినాను తలుచుకుంటూ అన్నాడు తత్తూభాయ్.

"మన అంతు చూడడానికి వచ్చిన పోలీసుల మనిషే గనుక అయివుంటే రాజామియా గుట్టును రట్టుచేయగల ఏకైక ఆయుధం ఆ పిల్ల. అందుకే ఆమె విషయంలో వేచి చూసే పద్ధతిని అవలంబించమంటున్నాను నేను...అర్థం అయిందా?" చుట్ట పొగను సీలింగ్ మీదికి వదులుతూ అడిగాడు బంధో.

అంత దూరం ఆలోచించలేకపోయిన తన తెలివితక్కువతనానికి సిగ్గుపడుతూ వెనుతిరిగి తన గదిలోకి వచ్చేశాడు తత్తూభాయ్.

* * * * *

ఉదయం ఎనిమిది గంటల సమయంలో రొట్టెల కోసం వచ్చి వంటమనిషితో కబుర్లు చెబుతుండగా వచ్చింది పాడోకి కబురు.

అశ్వాల్ని ఒకచోట గుంపుగా నిలబెట్టి ఎండు చితుకులు ఏరుకువచ్చే పనిలో నిమగ్నమవుతున్న బందిపోట్లను చూస్తూ పాతిక గజాల దూరం పోయి ఒక బండ మీద చతికిల పడ్డాడు పాడో.

వది నిముషాలకొకసారి చుట్టూ వున్న కొండల్ని పరిశీలించసాగాయి అతని కనులు. అంతకు ముందు అగుపించిన టార్చి వెలుగువంటి వెలుతురు ఏదయినా అగుపిస్తే ఈసారి ఇన్వెస్టిగేషన్ చేసితీరాలన్న నిర్ణయం అతని మనస్సులో రూపుదిద్దుకుంటుండగా, చితుకుల మంటవేసి అతన్ని పిలిచాడు బందిపోట్లు.

"హాయిగా వడుకుని ఆదమరిచి నిద్రపోండి...వంతులవారీగా కాపలా వుంటుంది. బయలుదేరటానికి ఒక అరగంట ముందు అందర్నీ లేపడం జరుగుతుంది" రొట్టెలు తినడం పూర్తికాగానే ఎనౌన్స్ చేశాడు కాఫియా.

ఆ గుంపును నడిపించే బాధ్యతలో తనకు కూడా పని వాటా వున్న విషయం మర్చిపోలేదు పాడో...అయినా సరే ఆ మాటల్ని అర్థంకోలేదు. చితుకుల మంటకు సమీపంలో తన కంబళిని పరిచి మేనువాల్చాడు.

చుట్టూవున్న కొండల మీదే వున్నది పాడో దృష్టి. మిణుగురు పురుగులు వెలువరించేటటువంటి వెలుగు ఒక్కసారి కనిపించి వెనుతిరగడం కోసమే సిద్ధంగా వున్నాడతను.

"అడుగడుక్కి అనుమానాలు పెట్టుకునేవాళ్ళు ఇటువంటి పనుల మీద బయలుదేరకూడదు భాయీ..మన జాగ్రత్త పనికట్టడం నువ్వు అనుకునేటంత తేలిక కాదు" అంటూ బందిపోట్లను రెండు జట్లుగా విడదీశాడు కాఫియా.

"నేను తూర్పు దిశగా గ్రామంలోకి వస్తాను. నువ్వు ఉత్తర దిశలో నుంచి వచ్చి నన్ను కలుసుకో...క్షణాల మీద పని పూర్తి చేసుకుని మాయమైపోదాం" అతని సమాధానం కోసం ఎదురుచూడకుండా అశ్వాన్ని ముందుకు దూకించాడు.

పాలిమేరల్లో వున్న రెండు మర్రిచెట్లు దగ్గిర నిలబడి వున్నారు గ్రామానికి కాపలా కాసే యువకులు. కాఫియా పంపించిన బందిపోట్లు ఇద్దరూ వారిని అద్దుతొలగించుకుని చేతులు చూపుతున్నారు.

తనను అనుసరించడానికి నిర్దేశించబడ్డ బందిపోట్లను వెంటబెట్టుకుని ఉత్తర దిశగా బయలుదేరాడు పాడో...పది అడుగులు కూడా వేయకముందే అతని కనులకు అగుపించింది రెండు ఫర్లాంగుల దూరంలో వున్న గుట్ట మీది టార్చి వెలుగు.

క్షణాల మీద ఒక నిర్ణయాన్ని తీసుకున్నాడు పాడో.

"కాఫియాని హెచ్చరించాలి... గుర్తిగా ముందుకుపోయి ప్రమాదంలో చిక్కుబడవద్దని వార్నింగ్ ఇవ్వాలి..." అందరిలోకి వాస్తంత చురుకుగా కదిలే బందిపోటును పిలిచి కాఫియా వెళ్ళిన వైపుకు పరుగుతీయమని చెప్పాడు. ఆమమేఘాల మీద బయలు దేరవలసిన ఆ హీరో ఒక్క అడుగుకూడా అవతలకి వేయలేదు.

"నువ్వు చెప్పమనే మాటను కాఫియాకి తెలియచేసే ధైర్యం నాకు లేదు. మీ ఇద్దరి మధ్యా రాజుకుంటున్న కక్షకు బలికావటం నాకు ఇష్టం లేదు..." సూటిగా అతని ముఖంలోకి చూసే ధైర్యం లేకపోవటం వల్ల కాబోలు, ప్రక్కకు చూస్తూ అన్నాడతను.

అటువంటి అభిప్రాయమే మిగిలిన వారందరి ముఖాల్లోనూ తొణికిసలాడుతూ వుండటాన్ని గమనించి క్షణాల మీద తీసుకున్నాడు పాడో మరో నిర్ణయాన్ని.

"తక్తూభాయ్ రమ్మంటున్నాడు... కాఫియాని కూడా పిలుచుకురమ్మని చెప్పాడు" అంటూ పరిగెత్తుకు వచ్చాడు ఒక బందిపోటు.

వంటమనిషికి హుషారుగా చేయి వూపి నావరాతి కట్టడంకేసి అడుగులు వేశాడు షాడో.

రాత్రంతా కాఫియాతో సారా తాగుతూ చెట్లతోపులోనే కాలక్షేపం చేశాడతను. తన గదికి పోలేదు.

నిద్ర చాలకపోవడంవల్ల ఎర్రబడిన కనులతో గుర్రుగా చూసింది గది గుమ్మం ప్రక్కన నిలబడిన మార్టినా. భ్రూంద్రించి ఉమ్మేసి తులుపుల్ని మూసింది.

కాఫియా పహిల్వాన్ కూడా వచ్చేవరకూ ఆగి బంధో నిర్ణయాన్ని వారిద్దరికీ వినిపించాడు తక్తూభాయ్.

"మధ్యాహ్న సమయంలో బయలుదేరాలి మీరు... మీకు కావల్సినవారిని మీరే ఎన్నిక చేసుకోవాలి..." అని వెళ్లిపో చాడు.

షాడో కంటే ఎక్కువగా సంతోషించినట్లు తల వూపి వెనుతిరిగాడు కాఫియా.

"ఆగిపోయా వేం రాజూమియా? నువ్వు చెప్పుకోవల్సిందేమైనా వుందా?" ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడు తక్తూభాయ్.

"సరైన ఆయుధాలు లేకుండా దండును కంట్రోల్ చేయడం కుదురుతుందా?" నిర్మొహమాటంగా అడిగాడు షాడో.

పెద్దగా నవ్వి తన ముందున్న బల్లక్రిందినించి పెద్ద రివాల్వర్‌ని బయటికి తీశాడు తక్తూభాయ్... తొమ్మిది అంగుళాల పొడవుండే కత్తినొకదాన్ని అందించాడు.

కత్తిని దుస్తుల్లో దాచుకుని, రివాల్వర్ మెకానిజంని జాగ్రత్తగా

పరీక్షించి చూసుకుంటూ బయలుదేరాడతను.

"ఒక్కమాట..." లోగొంతుకతో పిలిచింది మార్టినా.

గుమ్మందాకా వెళ్ళి ప్రశ్నార్థకంగా ముఖం పెట్టాడు షాడో.

"రాత్రంతా నీకోసం ఎదురుచూశాను... నువ్వు వస్తావని నిద్ర కూడా పోకుండా గుమ్మంలోనే కూర్చున్నాను..." మాతి ముడుచుకుంటూ కంప్లయింట్ చేసిందామె.

తల వూపాడు షాడో. సమాధానం మాత్రం ఇవ్వలేదు.

"నాతో రెండు మాటలు కూడా మాట్లాడడానికి తీరుబడి కైనంత బిజీ అయిపోయావా? ఎక్కడికి బయలుదేరావ్?"

"వంట చేసేటందుకు కట్టెలు అయిపోయాయని చెపితే కాఫియాతో కలిసి కొండల్లోకి పోతున్నాను. సాయంత్రం లోపుగా కనీసం నాలుగు బళ్ళ కట్టెల్ని తీసుకురావాలి..." అంటూ వెనుదిరిగాడు.

గుమ్మంక్రింద కనిపించిన ఒక పలుగు రాయిని అందుకుని అతని తలకి గురి చూసింది మార్టినా. అంతలోకే తక్తూభాయ్ ఆఫీస్ తలుపులు తెరుచుకుంటున్న శబ్దం వినిపించేసరికి చేతిని క్రిందికి దించేసింది.

* * * * *

"ఈ పూటకి ఇక్కడి అగిపోదాం.... రొట్టెలు తిని తాఫీగా బయలుదేరదాం..." అలవాటు ప్రకారం సూర్యుడు పడమటి వీశకు మరలగానే ఒక ప్రదేశాన్ని ఎంచుకుని తన వాహనం మీదినించి క్రిందికి దూకుతూ అన్నాడు కాఫియా. మూడు గంటల ప్రయాణంలో వుంటుంది అక్కడికి చార్మియాగ్రామం.

ఎప్పటి మాదిరిగానే తెల్లవారుఝామున గ్రామంలోకి ప్రవేశించాలని తక్తూభాయ్ ఆర్డర్స్.

"మీరందరూ వెనక్కి పోయి తలదాచుకునేటందుకు మ
ప్రదేశాన్ని వెతుక్కోండి. మన జాడలు మిలటరీకి తెలిసి పోయా
గ్రామంలోకి అడుగుపెట్టటం అంటే చేచేతూలారా ప్రా
తీసుకోవటమే..." అంటూ ఆర్డర్ ఇచ్చి కాఫియా వెళ్లిన ది
పరుగులు తీయించాడు తన అశ్వాన్ని.

గ్రామానికి తూర్పుదిశలో వున్న మరో మర్రిచెట్టు క్రి
అశ్వాల్ని పదిలిపెట్టి ఎప్పటి మాదిరిగా కాలినడకన లో
పోయేటందుకు రెడీ అవుతున్నాడు కాఫియా. జాగ్రత్తలన్ని
గాలికి వదిలేసి దూసుకువచ్చిన షాడోని గమనించి కను బొ
ముడి వేశాడు.

తన అనుచరులకు ఇచ్చిన సలహానే అతనికి కూడా ఇచ్చా
షాడో... గ్రామంలోకి పోవద్దని బ్రతిమాలుకున్నాడు.

"నీకు భయంగా వుంటే వెనక్కి పారిపో... ముసలమ్మ మా
ముసుగు వేసుకుని మేము చేసే పనుల్ని చూస్తూ వుండు... నీవ
వీరాధివీరుడిని వెంటబెట్టుకురాపటం నా ధర్మ" అంటూ ముం
నడవమని అనుచరులకు సైగచే శాడు కాఫియా.

షాడోని అక్కడే వదిలేసి ముందుకు వెళ్ళిపోయారు కాఫి
అనుచరులు. గ్రామంలో అడుగుపెట్టి తమ దహనకాండను స్
చేశారు.

కొండలమీద కనిపించిన టార్చి వెలుగు విషయంలో శ
పొరపాటు పడడం జరిగిందేమోనన్న ఆలోచన మనసు
అడుగుపెట్టేసరికి వెగటుగా తయారయింది షాడో నోరు.

దోపిడీలో పాలు పంచుకోనీయకుండా దూరంగా నిల
నందుకు తన అనుచరులు మాట్లాడే మాటల్ని భరించటం కా
అసాధ్యమేనని అనిపించింది అతనికి.

తన వినాశనాన్ని కనులారా చూడాలనే కోరుకునే కాఫియా
పొరపాటునకూడా వదులుకోడు ఈ అవకాశాన్ని. ఒకటికి పది
కల్పించి తక్కూభాయ్‌ని రెచ్చగొడతాడు.... తద్వారా బంధో ముందు
తన పరువుతీసే కార్యక్రమాన్ని చేపడతాడు.

పదినిముషాలు కూడా గడవకముందే అతని చెవికి చేరింది
గుండెలు జలదరించే శబ్దం ఒకటి.

అంతటి శబ్దాన్ని క్రియేట్ చేయగల ఆయుధాలు ఏమీ
బందిపోట్ల దగ్గిరలేవు. ఒకవేళ వున్నా ఎంతో అవసరం అయితే
తప్ప వాటిని ఉపయోగించటం జరుగదు. ఎందుకంటే
చీకటివేళల్లో చాలాదూరం వ్యాపిస్తుంది అటువంటి శబ్దం..
దూరంలో వుండే ఇతర గ్రామాల వారిని కూడా ఎలర్ట్ చేసేస్తుంది.

బందిపోట్లు ఉపయోగించకపోతే- మరి ఎవరు
ఉపయోగించినట్లు అటువంటి ఆయుధాన్ని??

సమాధానం దొరకని ఆ ప్రశ్నతో తలబ్రద్దలు కొట్టుకో వాల్సిన
అవసరం లేకుండానే అతని చెవికి చేరింది కాఫియా అరిచిన
అరుపు.

"పారిపోండి.... మిలటరీ నాయాళ్ళు గ్రామంలోనే మాటువేసి
కూర్చున్నారు.... పారిపోండి...." వెనక్కి వచ్చేస్తున్నాడతను.

తన అంచనా కరెక్ట్ అయినందుకు ఆనందపడాలో,
గుడ్డిగాపోయి ప్రమాదంలో చిక్కుబడిన బందిపోట్లను చూసి
బాధపడాలో తెలియని విచిత్రమైన పరిస్థితిలో చిక్కుబడ్డాడు షాడో.

కాఫియా వచ్చాడు అందరికంటే ముందుగా.... మర్రిచెట్టు

క్రింద వదిలిన తన అశ్వాన్ని అధిరోహించి షాడో ప్రక్కనుంచి చీకట్లలోకి దూసుకుపోయాడు.

"రండి... త్వరగా రండి...రండి..." గ్రామంలో వుండిపోయిన బందిపోట్లను ఉద్దేశించి అరిచాడు షాడో.

ఆ అరుపు తనవారికి వినిపించిందో లేదో అతనికి తెలియదుగాని, అక్కడ వున్న మిలటరీ వారి చెవులకు ఖచ్చితంగా చేరింది.

బరువైన మిషన్ గన్‌ని పట్టుకుని అటుకేసి పరిగెత్తుకు వచ్చారు పదిమంది సైనికులు.

గ్రామంలోకి పోయిన బందిపోట్లు ఇక తిరిగి రావటం ఈ జన్మలో జరగదని క్లియర్ కట్‌గా తెలిసి వచ్చింది షాడోకి.

అందరికంటే ఆఖర్న వెళ్ళాడు కాబట్టి ఆఖరి క్షణంలో ప్రాణాలు దక్కించుకోగలిగాడు కాఫియా...దందు వెదలిన ప్రతిసారి అందరికంటే ముందుగానే వెళ్ళే అలవాటు తన మూలకంగా తప్పిపోయింది. తన వల్లనే రక్షింపబడ్డారతను.

మిలటరీ వాళ్ళ బుల్లెట్స్‌కి ఆహారమైపోయిన బందిపోట్లను తలచుకుని బాధగా నిట్టూరుస్తూ, మరిచెట్టు క్రింది వాహనాల్ని చెల్లాచెదురుగా అవతలికి తోలాడు షాడో. మిషన్‌గన్ బుల్లెట్లు తనకు తగలకుండా జాగ్రత్తపడుతూ వచ్చిన దారినే వేగంగా పరుగులు తీయించాడు తన వాహనాన్ని.

* * * * *

"మన ముఠాలో ఈ రాజా మియా అడుగుపెట్టిన తరువాత రెండంటే రెండు దోపిడీలు జరిగాయి. రెండు దోపిడీలలోను మిలటరీ నాయాళ్ళు వచ్చి మా మీద దాడి చేశారు."

భగభగలాడుతున్న నెగడు ముందు నిలబడి బిగ్గరగా అన్నాడు కాఫియా పహిల్వాన్.

మిలటరీవాళ్ళు వచ్చిపడతారని ముందుగానే తెలుసు అతనికి. వాళ్ళు వచ్చి మా మీద పడడానికి కొద్దిపాటి వ్యవధి వున్నదనగా తనకి పెద్ద తెలివిగల వాడి మాదిరిగా నటిస్తూ వార్నింగ్‌లు ఇస్తున్నాడు. ప్రమాదాల్ని ముందుగానే పసికట్టగల నేర్పు తనకి వున్నట్లు విరూపించి మన ముఠాలో పరపతి పెంచుకోవాలని అనుకుంటున్నాడు..."

"ఇంతకీ నువ్వు చెప్పదలచుకున్నది ఏమిటి కాఫియా? నీ ఆరోపణలోని అంశం ఏమిటి?" సూటిగా అడిగాడు తక్తూభాయ్.

"ఈ రాజు మియా పోలీసుల మనిషి. జట్టు విశ్వాసాన్ని పొందిన తరువాత ఒకే దెబ్బకు జట్టునంతా సర్వనాశనం చేయటానికి వచ్చిన సైతాన్ ఇతను..." చూపుడు వ్రేలిని షాడోకేసి తిప్పుతూ ఇంకా పెద్దగా అరిచాడు కాఫియా.

సారా సీసాని బిగించి పట్టుకుని షాడో గనుక పైకి లేవటం జరిగితే వెంటనే అడ్డుకోవటానికి రెడీ అవుతూ తల విదిలించాడు తక్తూబాయ్. వార్నియా గ్రామం దగ్గర్నించి తిరిగి వచ్చిన రెండో జట్టు వారితో మాట్లాడాడు అతను. అక్కడ జరిగింది ఏమిటో ఖచ్చితంగా తెలుసుకున్నాడు.

అనవసరమైన మొండితనాన్ని ప్రదర్శించి తన జట్టువారిని మిలటరీకి బలి ఇచ్చి రావటమే కాకుండా, ఆ తప్పును రాజామియా నెత్తిమీద రుద్దటానికి ప్రయత్నిస్తున్నాడు కాఫియా పహిల్వాన్.

ఈ జటిల సమస్యను ఎలా పరిష్కరించాలి??

వాలుగు నిమిషాల్లు ఆలోచించినా అందుకు మార్గం గోచరించకపోవడంతో.

"బంధో దగ్గిరికి తీసుకుపోతున్నాను...ఈ సమస్యను బంధో ద్వారానే పరిష్కరించే ప్రయత్నం చేస్తాను..."అంటూ నాపరాళ్ళ కట్టడం వైపు బయలుదేరాడు తక్తూభాయ్.

కట్టడం ప్రక్కనే వున్న ఒక బండరాయి మీద కూర్చుని, లావుగా వుండే చిలగడ దుంపల్ని కరకరా నములుతోంది మార్టినా.

కాఫియా పహిల్వాన్‌కి తనకు జరుగుతున్న కోల్డ్‌వార్‌లో మరోసారి తనదే పైచేయి అయినట్లు తెలిసినా, సంతోషించకుండా అమె ముఖం ముడుచుకు కూర్చున్నట్లు వెంటనే అవగతమైంది షాడోకి.

అయితే ఆ విషయాన్ని గురించి సీరియస్‌గా ఆలోచించే పరిస్థితిలో అతను లేడు. వార్షియా గ్రామం దగ్గిర్నించి స్థావరానికి బయలుదేరిన క్షణం నుంచీ అతని మెదడును పట్టి మెలిపేస్తున్నదొక ప్రశ్న. తాము వార్షియా గ్రామం మీదికి వచ్చి పడుతున్నట్లు మిలటరీకి ఎలా తెలిసింది??

బంధోని పట్టుకోవటానికీ, అతని గాంగ్ రాకపోకల్ని గమనించటానికి ఎంతో కాలంగా ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నారు పాకిస్తాన్ మిలటరీ అధికారులు. తమ గాంగ్‌లో చేరనంతవరకూ విజయం లభించలేదు వారికి. తాను చేరిన తర్వాతనే వారి పంట పండటం ప్రారంభమయింది...కో-ఇన్సిడెన్సా? కావాలని ఇంకెవరయినా గాంగ్ గుట్టును రట్టు చేస్తున్నారా??

మొదటిసారిగా అవతలి గదిలోకి షాడోని తీసుకుపోయాడు తక్తూభాయ్. పదిక్షణాల్లో ఆ గది తలుపుల్ని బార్లా తెరిచి అతనికి సైగ చేశాడు.

పట్టెమంచంమీద బాసిపట్టు వేసుకున్న బంధోని అప్పుడు చూడగలిగాడు షాడో...

"కాఫియాగాడు వట్టి పశువు...గాంగ్‌లో తన స్థానం బలహీనమైపోతున్నదనే బాధతో వోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడు. వాడి మాటల్ని నేను పట్టించుకోను. నువ్వు కూడా పట్టించుకోవద్దు.." అంటూ తలగడలక్రిందినించి పెద్దపెద్ద నోట్ల కట్టల్ని రెండింటిని తీసి అతని మీదికి విసిరాడు బంధో.

దగ్గిర దగ్గిర లక్ష రూపాయిలు విలువున్న ఆ పాకిస్తాన్ కరెన్సీని చూసి అమితంగా ఆనందిస్తున్నట్లు ముఖం పెట్టేశాడు షాడో.

"కాఫియా పహిల్వాన్ ఏడుపును గురించి కాకుండా కాస్తంత విచారంగా ఆలోచిస్తే మనకు ఒక విషయం చాలా స్పష్టంగా బోధపడుతోంది...." నాటు పాగాకు చుట్టను వెలిగించుకుంటూ, షాడోని కూర్చోమని సైగ చేసి నడస్గా అన్నారు బంధో.

"ఇంతకు ముందు ఎన్నడూ లేనిది మన కదలికల్ని చాలా తేలికగా కనిపెట్టగలుగుతున్నారు మిలటరీవాళ్ళు. చూస్తూ కూర్చుంటే ఈ స్థావరం ఎక్కడ వున్నదో తెలుసుకోగలుగుతారు. ఒక చీకటి వేళ వచ్చి మనందర్నీ ఖతమ్ చేసి చేతులు దులుపుకుంటారు...."

పరిస్థితి విశ్లేషించటంతో బంధో మాటలు ఆగిపోలేదు.

"చూడగా చూడగా గాంగ్‌లో వుంటున్న వారిలోనే వెన్నుపోటు పొడిచే బద్మాషులు వున్నట్లుగా అర్థం అవుతోంది. ఆ బద్మాషులు ఎవరో వెంటనే కనిపెట్టి ఏరిపారేయాలి..." ఈసారి తక్తూభాయ్ వైపు తిరుగుతూ అన్నాడు.

"ఏం చేయమంటావ్?" వినయంగా తలవూపుతూ అడిగారు తక్తుభాయ్.

"ఏం చేయాలో రెండు రోజుల్లో చెప్పమను. రేపు మధ్యాహ్నం మరోసారి దండు బయలుదేరుతుందని అందరికీ చెప్పు ఈసారి నేనే స్వయంగా దండుకు నాయకత్వం వహిస్తానని కూడా వెల్లడించు..." చుట్ట పొగను సీలింగ్ కేసి వదులుతూ చెప్పారు బంధో.

విపరీతమైన ఆందోళనతో కంపించిపోయాడు తక్తుభాయ్.

"నువ్వు స్వయంగా బయలుదేరటం ప్రమాదం. నా అభిప్రాయం ఏమిటంటే" అనబోతుండగా మధ్యలోనే కట్ చేసేశాడు బంధో ఆ మాటల్ని.

"నా నిర్ణయానికి తిరుగులేదు. నేను చెప్పినట్లు అందరికీ వెల్లడించు..అంతే" అక్కడితో ఆ సమావేశం క్లోజ్ అయినట్లు తలగడల మీదికి వాలాడు.

పాంటు బెల్టులోనే వున్న రివాల్వర్‌ని తీసి రెండే రెండు బుల్లెట్స్‌తో అతన్ని, తక్తుభాయ్‌ని ఖతం చేసేస్తే తను వచ్చిన పని పూర్తి అయిపోతుందనే ఆలోచన ఒకటి కొత్తగా అడుగుపెట్టింది షాడో మనస్సులోకి.

అంతలోనే వెన్నుతట్టి హెచ్చరించింది వివేకం.

బంధోని ఖతమ్ చేస్తే ఎలా తొలగిపోతుంది భారతదేశం మీద పడిన నింద? అతను మరణించిన తరువాత కూడా నిర్మొహమాటంగా తమ ప్రచారాన్ని కొనసాగించుకుంటూనే వుంటారు పాకిస్తాన్ పాలకులు.

నో...బంధోని తను చంపకూడదు...ప్రాణాలతో మిలటరీకి పట్టించాలి...

'అందుకు ఇంత ఆలోచన ఎందుకు మిస్టర్ షాడో? నువ్వు దండు వెడలినప్పుడల్లా టార్చిలైటుతో సిగ్నల్స్ పంపిస్తున్నది ఎవరో తెలుసుకో...స్థావరాన్ని గురించి అతనికి తెలియజేయి.. ఇటీజ్ వేరీ సింపుల్...' చటుక్కున సలహా ఇచ్చింది అతని అంతరాత్మ.

అంతు పొంతు లేని ఆలోచనల్ని అదిమిపెట్టుకుంటూ తక్తుభాయ్‌తో కలిసి బంధో గదిలోనుంచి బయటికి వచ్చాడు షాడో.

"నువ్వు వట్టి మోసగాడివి...చీకటి చాటున గ్రామంలో మాటువేసిన మిలటరీ వాళ్ళు నిన్ను కాల్చిపారేసి వున్నట్లయితే ఎంత పంతోషించి వుండేదాన్ని...." అతన్ని చూడగానే మూతిని మూరెడు పొడుగున సాగదీస్తూ కక్ష నిండిన కంఠంతో కంప్లెయింట్ చేసింది అతనికోసమే వెయిట్ చేస్తున్న మార్టినా.

ఆమె కోరిక ప్రకారం తను కాఫియాతో తగాదా పెట్టుకుని అతన్ని చితకకొట్టనందుకు అలా అలుక వహిస్తోందని షాడోకి తెలుసు.

వంటి మీద షర్టును విడిచి అవతలికి విసిరేశాడతను.

"నావంటిమీద చేయి వేస్తే ఊరుకోను....నా జోలికి వస్తే నీ కళ్ళు పొడిచి పారేస్తాను...." మూపురు వేలిని గాలిలోకి వూపుతూ హెచ్చరించింది మార్టినా.

వంటిమీద చేయి వేయకుండా దానిమీద మేనువాల్చి గురకలు తీయటానికి ఉద్యుక్తుడవుతాడన్న అనుమానంతో రెచ్చగొట్టడం అది...

ఆమెతో ఆర్గ్యుమెంట్స్ పెట్టుకుని అనవసరమైన బాధల్ని నెత్తిమీదికి తెచ్చుకోవడం ఇష్టంలేక చేయి వేయనే వేశాడు వంటిమీద.

వద్దు వద్దన్నది మార్టినా. కళ్ళు పొడిచి పారేసేటందుకు ప్రయత్నం చేస్తున్నట్లు నటించింది...రెండు నిమిషాల తరువాత అతని కౌగిలిలో వదిగిపోయి హాయిగా నిట్టూర్చింది.

* * * * *

చీకటిపడేసరికి గుప్పుమని స్థావరమంతా వ్యాపించిపోయింది బంధీ తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన వార్త...

"ఆరునెలలనుంచీ ఈ గాంగ్‌లో వుంటున్నాను...తనంతట తానుగా దండుకు బయలుదేరడం ఇదే మొదటిసారి...." రొట్టెల్ని తినటానికి బయలుదేరిన సమయంలో షాడో చెవికి చేరింది ఒక బందిపోటు అంటున్న మాట...

నాపరాళ్ళ కట్టడం ప్రక్కనే వున్న బండరాయి మీద కూర్చుని తనలో తను మాట్లాడుకుంటున్నట్లు తల వూపుతోంది మార్టినా. రెండు క్షణాలకొకసారి చేతుల్ని కదిలిస్తోంది.

ఆలీబందర్ పట్టణంలో దేవధరని కలుసుకునేటందుకు, రెండో కంటివాడికి అర్థంకాకుండా అతనితో సంభాషించేటందుకు మూగవారు ఉపయోగించే చేతి సైగల్ని ఐడెంటిఫికేషన్ కోడ్‌గా నిర్ణయించారు స్పెషల్ బ్రాంచి అధికారులు.

అవే సైగల్ని ఇప్పుడు ఉపయోగిస్తోంది మార్టినా. ఇంటియన్ స్పెషల్ బ్రాంచికి చెందిన ఏజెంట్స్ ఎవరైనా స్థావరంలోకి వచ్చి వుంటే అర్ధరాత్రి దాటిన తరువాత నాపరాళ్ళ కట్టడం వెనుక భాగంలోని కొండరాళ్ళలో తనను చూసుకోమని సూచిస్తోంది.

చేతుల్లో వున్న రొట్టెల పళ్ళేన్ని అవతలికి విసిరి ఆమె దగ్గరికి పరిగెత్తాలనే కోరికను బలవంతంగా అదుముకున్నారు షాడో.

ఆమె స్పెషల్ బ్రాంచి ఏజెంట్ అని ముందుగానే కనిపెట్టలేకపోయిన తన తెలివితక్కువ తనాన్ని నిందించుకుంటూ రెట్ల తోపులో వున్న బందిపోట్లనందర్నీ జాగ్రత్తగా పరిశీలించాడతను.

తన మాదిరిగానే ఇంకా ఎవరయినా అక్కడికి వచ్చి, అవకాశం కోసం ఎదురుచూస్తూ వుండి వుండవచ్చు...అటువంటివారిని కలుసుకోవడం కోసమే మార్టినా అలా సైగలు చేస్తూ వుండి వుండవచ్చు...

ఐదు...పది నిమిషాలు గడిచినా మార్టినా చేతి కదలికల్ని అర్థం చేసుకున్న వారెవరూ అగుపించలేదు షాడో కనులకి. తన కార్యక్రమాన్ని మరో పదినిమిషాలపాటు కంటిన్యూ చేసి, మెల్లగా వెనుతిరిగిందామె...స్థావరంలో వుంటే ఆరవారందరూ రొట్టెలు తినడానికి వుపయోగించే ఒక తాటాకుల పాక దగ్గిరికి వెళ్ళిపోయింది.

రొట్టెల్ని తినడం పూర్తిచేసి, ఒక నాటుసారా బాటిల్‌ని తీసుకున్నాడు షాడో. తన గదిముందు కొద్దిసేపు తచ్చట్లాడి మెల్లిగా కొండరాళ్ళ మధ్యలోకి బయలుదేరాడు. ఒక బండరాయి చాటున కూర్చుని వెయిటింగ్ ప్రారంభించాడు.

పన్నెండు గంటలు కావడానికి మరో పది నిమిషాల వ్యవధి వున్నదనగా అడుగుల్ని ఎత్తి ఎత్తి వేస్తూ అతనికి ఆరు గజాల దూరం నుంచి అవతలికి పోయాయి రెండు ఆకారాలు.

మార్టినా ఒక్కతే వంటరిగా అక్కడికి వస్తుందని అనుకుంటున్న షాడోకి మతిపోయింది ఆ ఆకారాలు ఎవరివో అర్థం అయ్యేసరికి.

స్థావరంలో వున్నంతసేపు ఒక్క క్షణం కూడా వదిలిపెట్టకుండా నీడమాదిరి వెంట తిరిగే తన స్నేహితుడితో కలిసి ఇంకా కాస్త ముందుకు పోతున్నాడు కాఫీయా!!

వాటుసారా బాటిల్‌ని ముందు పెట్టుకుని చెట్లకింద కాలక్షేపం చేస్తూ వుండాల్సిన ఆ పెద్దమనిషి అటుగా రావటం దేవికి - ఆ సమయంలో??

మార్టినాను గురించి మరచిపోయాడు షాడో. బండరాళ్ళను ఛాటుచేసుకుని మెల్లిగా ముందుకు జరిగాడు.

* * * * *

"ఈ రాజామియా నెత్తి మీద ఏదో దేవత కూర్చుని వున్నది. అణగదొక్కాలని ఎంతగా ప్రయత్నిస్తే అంతగా పైకి వచ్చేస్తున్నాడు...నాకంటె ఎక్కువగా బంధోకి దగ్గిర అవుతున్నాడు." ఒక కొండరాయికి ఆనుకుని నిలబడుతూ తన బాధను కాఫియా వహిల్యావ్ వెల్లడించుకోవడం మొదలుపెట్టడంతో, చెవులు రిక్కించాడు షాడో.

"రాజామియా మనతోపాటు ఇక్కడ వుండకూడదు...వాడిని అడ్డు తొలగించుకునే మార్గం ఏమిటో బాగా ఆలోచించి చెప్పు. వాడు తప్పించుకోవడం జరిగితే నీ అంతు చూస్తాను." ఉన్నట్టుండి సీరియస్ అవుతూ అన్నాడు కాఫియా.

చిన్నగా నవ్వి అతని చెవి దగ్గిరికి వంగారు అతని స్నేహితుడు.

"రేపు బంధో స్వయంగా దండు బయలుదేరుతున్నాడు కదా...అందరితోపాటు నేను కూడా వస్తాను. దారి మధ్యలో కాలు మెలికపడి కుంటిది అయిపోతుంది నా అశ్వం...బంధో అనుమతి తీసుకుని వెనక్కి మరలుతాను...వెనక్కి మరలినట్లే మరలి ఎత్తైన ప్రదేశంలో ఒక సాధనాన్ని పెడతాను..." అంటూ తన దుస్తుల్లో నుంచి చిన్న గాజు పెంకును బయటికి తీశాడతను.

ముఖం చూసుకునే అద్దంలో నుంచి ప్రత్యేకంగా పగలగొట్టి తీయబడిన ఆ గాజు పెంకును చూసేసరికి అతని తెలివితేటలకు జోహార్ చేయకుండా వుండలేకపోయాడు షాడో.

ఎత్తైన ప్రదేశంలో సూర్యుడి కిరణాలు తగిలేటట్లు అమర్చగలిగితే ఎంత దూరంలో వున్నవారికైనా చిటికెలో సిగ్నల్స్ పంపించగల సాధనం అది...

బంధోని పట్టుకోవడం కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా తిరుగుతున్న మిలటరీవారికి ఆ కాస్త ఆధారం చక్కగా సరిపోతుంది...ఆఘమేఘాల మీద వచ్చి పడతారువాళ్ళు.

తన శత్రువును సాధించడం కోసం, తమతో వున్న తమ నాయకుడి ప్రమాదం కలుగుతుందనే మాటను మరిచిపోతున్నాడు కాఫియా...బంధో పట్టుబడడం అంటూ జరిగితే తను దిక్కులేని పక్షిగా మారిపోవాల్సి వస్తుందని తెలిసికూడా, తెలియనట్లే మాట్లాడుతున్నాడు.

"బాగుంది బే నీ ప్లాను...ఎవరికీ అనుమానం రాకుండా పని పూర్తిచేయాలి..." స్నేహితుడి భుజం తట్టి మెచ్చుకుంటున్నాడు.

ఉన్నట్టుండి ప్రక్కకు చూసి కనులు చిట్లించాడు కాఫియా స్నేహితుడు.

"ఎవరో వస్తున్నారు..." అంటూ కాఫియా చేయి పట్టుకున్నాడు.

అక్కడే నిలబడి అనవసరమైన ఊహలకి తావు కల్పించే ఉద్దేశ్యంలేదు కాబోలు - అటునుంచి అటే చెట్లతోపు వైపు బయలుదేరారు కాఫియా...

ఆ సమయంలో అటుగా వచ్చేది ఎవరో తెలుసుకోవడం కోసం తలబద్దలు కొట్టుకోవాల్సిన అవసరం షాడోకి లేదు.

అడుగులో అడుగువేస్తూ, అటూ, ఇటూ దొంగ చూపులు చూస్తూ పిల్లిలా వస్తూ వుంటుంది మార్టినా...తనకు తెలియకుండా బందో గాంగ్‌లో ఎవరైనా స్పెషల్ బ్రాంచి ఏజెంట్ చేరివుంటే - - కలుసుకోవడానికి.

రెండు నిమిషాల తరువాత అక్కడికి వచ్చింది మార్టినా. ఒక బందరాయి ప్రక్కనే నిలబడి చిన్నగా విజిల్ వేసింది.

రాత్రివేళల్లో తిరిగే పురుగుల్ని పట్టుకోవడం కోసం తీతువు పిట్ట అలాగే శబ్దం చేస్తుంది...వీకటి సమయంలో దేవధరని పలుకరించడం కోసం అటువంటి ఈలల్నే ఉపయోగించమని స్పెషల్ బ్రాంచి ఆర్డర్స్..

అప్పటికీ కదలలేదు షాడో... బండ చాటునుంచి లేచి తన ఐడెంటిటీని బహిర్గతం చేయలేదు.

ఫది నిమిషాల పాటు వెయిట్ చేసి, గాఢంగా నిట్టూర్చింది మార్టినా. తన దుస్తుల్లో దాచి తెచ్చిన ఒక ఖాళీ సారా సీసాని క్రింద పెట్టింది.

తను ధరించే దుస్తులలో నుంచి జానెడు వెడల్పు వుండే పీలికను చింపింది. ముడుతలు లేకుండా సరిచేసి తొడ మీద పెట్టుకుంది. పమిటిచెంగులో మూటకట్టుకు వచ్చిన ఆకుపచ్చటి ఆకుల్ని నోటిలో వేసుకుని కిళ్లీని నమిలివట్లు నమిలింది...ఆ ద్రవాన్ని అరచేతిలోకి వంపుకొని, పార్కర్ పెన్ను మాదిరి నన్నగా వరిచిన ఒక చీపురు పుల్లను అందులో ముంచింది.

కాఫియా స్నేహితుడు తనను అడ్డు తొలగించుకోవడానికి వేసిన ప్లానును విని ఆశ్చర్యపోయాడు షాడో అంతకు ముందు...ఇప్పుడు మార్టినా చేస్తున్న పనిని గమనించేసరికి కళ్ళు తిరిగిపోయాయి అతనికి.

చెట్లతోపులోని ఆకుల రసంలో చీపురు పుల్లను ముంచి, గుర్ర ముక్క మీద లెటర్ ఏదో వ్రాస్తోంది.

కనులు ఎంతగా చిట్లించినా ఆమె ఏం వ్రాస్తోందో కనిపెట్టడం వీలుకాలేదు షాడోకి.

నాలుగే నాలుగు మాటల్ని వ్రాసిందామె...గుర్ర ముక్క మీది అక్షరాలు తడిని కోల్పోయేదాకా ఆగి, చక్కగా చుట్టలు చుట్టింది. ఖాళీ బాటిల్‌లోకి ఆ లెటర్‌ని పోనిచ్చి గాలి కూడా లోపలికి పోలేని విధంగా మరో గుర్ర ముక్కతో మూతిని సీల్ చేసేసింది.

రాత్రి పగలు అనే బేధం లేకుండా ఇరవై నాలుగు గంటలు స్థావరాన్ని కావలా కాస్తూ వుంటే బందిపోట్లకు కనిపించకుండా ఆ సీసాని బయటికి ఎలా స్మగుల్ చేయగలదో అంతుబట్టలేదు షాడోకి.

ఆ పని చేయాలంటే ముందుగా చెట్లతోపులోకి పోవాలి... అక్కడ వున్న వాగును దాటాలి... ఆ తరువాత అగుపించే బందిపోట్లను దాటి సమతల ప్రదేశాన్ని చేరుకోవాలి.

సాధారణమైన ఆడమనిషి కాదు మార్టినా...కాకలు తీరిన స్పెషల్ బ్రాంచి ఏజెంట్...

బండలచాటున దాగుని వున్న షాడోని కనిపెట్టలేకపోయింది మార్టినా...సీసాని సీల్ చేయడం పూర్తికాగానే బండరాళ్ళ మధ్యగా మరి కొంచెం ముందుకు పాయింది.

స్థావరానికి ఉత్తర దిశలో తాటిచెట్ల మాదిరి ఎత్తుగా అగుపిస్తున్న కొన్ని కొండరాళ్ళున్నాయి. వాటికి కాస్తంత ఆవలగా, బ్రహ్మాండమైన రాక్షస ఖడ్గంతో నరికినట్లు రెండుగా చీలివుంది మార్టినా అనుసరిస్తున్న మార్గంలోని రాతి ప్రదేశం. చీలిక దగ్గిరే

ఆగిపోయింది మార్టినా. చేతిలోని సీసాని అతి నెమ్మదిగా జారవిడిచింది ఆ చీలికలోకి.

చిమచిటుక్కుమన్నా పెద్దగా వినిపించేటంత నిశ్శబ్దం అలుముకుని వున్న ఆ ప్రదేశంలో స్పష్టంగా షాడో చెవులకు చేరింది టప్‌మనే శబ్దం.

నిట్టనిలువుగా దాదాపు వంద గజాల లోతు వుంటుంది. ఆ చీలిక..... స్థావరంలో నుంచి ప్రవహిస్తూవుండే వాగు, అటు తిరిగి ఇటు తిరిగి ఆ చీలికలోకే ప్రవేశిస్తుంది. అక్కడి నించి సాము మెలికలు తిరిగినట్లు వంకర్లు తిరుగుతూ స్థావరానికి దూరంగా పోయి, ఎర్రవాగులో కలుస్తుంది.

మార్టినాకు సంబంధించినవారు ఎవరయినా అక్కడ మాటువేసుకుని కూర్చోగలిగితే, కొరియర్ సర్వీస్‌లో ప్రయాణం చేసిన పాకెట్ మాదిరి సురక్షితంగా, సులభంగా చేతికి అందుతుంది ఆమె వదిలిన సీసా....

ఎర్రవాగు దగ్గిర మాటువేసి కూర్చునే మనిషి ఎవరైవుంటారనే విషయాన్ని గురించి ఎంతోసేపు ఆలోచించవలసిన అవసరం షాడోకి లేకపోయింది.

ఎవరినైన కలుసుకోవటానికి తాను ఆలీ బందర్ పట్టణం వచ్చి, అనవసరమైన తగలాటాల మూలకంగా అపాయింట్‌మెంట్‌ని మిస్ అయ్యాడో, ఆ స్పెషల్ బ్రాంచి ఏజెంట్ దేవధరే అయివుంటాడతను.....

ఆ మాట అనుకున్న మరుక్షణం షాడోని తికమక పెట్టింది మరో ప్రశ్న....

సీసాల్లో పెట్టిన సంకేతాల ద్వారా బందిపోట్ల కదలికల్ని గురించి బయటికి వార్తల్ని సంపిస్తోంది మార్టినా... ఆ వార్తల్ని

అందుకున్న దేవధర్ మిలటరీ కమాండోల సహాయంతో ముందుకు వచ్చి స్థావరం మీద దాడిచేసి వుండవచ్చు...ఆ పని అంతవరకూ జరగకపోవడానికి కారణం ఏమిటి??

ఆ విషయాన్ని గురించి లోతుగా ఆలోచించే వ్యవధి షాడోకి లేకపోయింది. సీసాని చీలికలో వదిలిన పదిక్షణాల తరువాత మెల్లిగా వెనుతిరిగి స్థావరంలోకి బయలు దేరింది మార్టినా. తన ఆలోచనల్ని తనలోనే అదుముకుని, తాను కూడా వెనుతిరిగాడు షాడో. పది నిముషాల తరువాత నాపరాళ్ళ కట్టడం దగ్గిరికి వచ్చి బండరాయి మీద కూర్చున్నాడు.

* * * * *

ఒక రోజు ముందుగా ఎనౌన్స్ చేసిన ప్రకారం తనే స్వయంగా పండు వెడలడానికి సిద్ధం అయ్యారు బందిపోటు బంధో.

"ముందు ఎన్నడూ లేని విధంగా మనం దోపిడీలకు బయలుదేరుతున్న సంగతి మిలటరీ వాళ్ళకు తెలిసిపోతోంది... చీకటిమాటున దాడిచేసి మనకి విపరీతమైన నష్టం కలిగిస్తున్నారు వాళ్ళు...ఆ రహస్యం ఏమిటో తెలుసుకోవడానికి బయలు దేరుతున్నాను నేను... మన ముఠాకి ఎవరైనా ద్రోహం చేస్తున్నట్టు తెలిస్తే కత్తికో కండగా నరికిపారేస్తాను..." తాను స్వయంగా ఎందుకు బయలు దేరుతున్నాడో దాపరికం లేకుండా పెద్ద కంఠంతో అందరికీ తెలియజేశాడు.

రొట్టెల్ని ఆరగించిన ప్లేటును శుభ్రం చేయడానికి వాగుదగ్గిరికి పోయాడు షాడో... మోకాలి లోతు నీళ్ళలో నిలబడి, తనతోపాటు వచ్చిన ఒక బందిపోటును పిలుకరించాడు.

"ఈ వాగును అనుసరించి రాగలిగితే మనం వుంటున్న ఈ పోటును చేరుకోవడం సాధ్యపడుతుందా, లేదా??"

పెద్దగా నవ్వి అతని భుజంమీద అరచేత్తో అదిమాడు ఆ బందిపోటు.

"నిట్టనిలువుగా, లోతుగా వుండే కొండలోయల్లో నుంచి మెలికలు మెలికలు తిరుగుతూ ప్రయాణం చేసే ఈ వాగును అనుసరించి రాపడానికి ఒక జన్మ చాలదు భాయీ... వంద జన్మలు ఎత్తినా ఇంకా కొంచెం సమయం పడుతుంది..."

మార్టినా పంపే సంకేతాలను ఆధారంగా చేసుకుని స్పెషల్ బ్రాంచి ఏజెంట్ దేవధర్ - బంధో స్థావరం మీదికి దండెత్తి రాలేకపోవడానికి కారణం అటువంటిదే ఏదో వుండివుంటుందని అనుకుంటూనే వున్నాడు షాడో ... ఆ మాట నిజమని ఖచ్చితంగా తెలిసివచ్చేసరికి, మరో యాంగిల్‌లో ప్రయాణం ప్రారంభించాయి అతని ఆలోచనలు.

బందిపోట్ల దండు వెడలే సమయాల్ని దేవధర్‌కి తెలియచేసి వుంటుంది మార్టినా... ఏ గ్రామం మీద పడదలుచుకున్నారో వివరించి వుంటుంది... ఆ వివరాల ఆధారంగా కొండగుట్టల మీద కూర్చుని టార్చిలైట్‌తో మిలటరీ వారికి సిగ్నల్స్ పంపించేది దేవధరేనా??

ఈసారి బంధో బయలుదేరుతున్న విషయాన్ని అర్థంచేసుకుని అతను సర్వశక్తుల్నీ సమీకరించుకుని సిద్ధంగా వుండివుంటే-- ఆపైన జరిగేది ఏమిటో ఊహించుకోవడానికి కూడా మనస్కరించక వాగులో నుంచి ఇవతికి వచ్చేశాడతను.

మిట్టమధ్యాహ్న సమయంలో అందరికంటె ముందుగా స్థావరంలో నుంచి బయటికి వచ్చాడు బంధో.. హుషారయిన మాటలతో అందర్నీ ఉత్సాహపరుస్తూ, సూర్యుడు పడమటి దిశకు మరలే టైమ్‌కి కొండగుట్టల్ని దాటి ఒక చిట్టడవి ప్రదేశాన్ని చేరుకున్నారు.

"మనం ఏ గ్రామం మీద దాడి చేయాలో తెల్లవారు ఝామున చెపుతాను... అంతవరకూ హాయిగా విశ్రాంతి తీసుకోండి..." అని హెచ్చరిస్తూ, రెండు బండరాళ్ళచాటున చిన్న చితుకుల మంటను వేయించి దాని ముందు బైఠాయించాడు.

అందరితోపాటు తను కూడా ఒక ముళ్ళ పొద దగ్గిర కూర్చున్నాడు షాడో. మోకాళ్ళ మీద తల పెట్టుకుని, చిన్న కునుకు తీద్దామని అనుకుంటుండగా, దూరంలో వున్న ఒక చెట్లతోపు వెనుక భాగంలో నుంచి నిట్టనిలువుగా గాలిలోకి లేస్తూ అగుపించిందతనికి దట్టమైన పొగ.

"లేవండి... లేచి నిలబడండి అందరూ... వాహనాల దగ్గిరికి పరిగెత్తండి..." తాను కూడా అటువంటి సిగ్నల్స్ కొనమే ఎదురుచూస్తున్నట్లున్నాడు - ఖంగుమంటున్న కంఠంతో ఆర్డర్స్ ఇచ్చాడు బంధో.

క్షణాల మీద వాహనాల్ని అధిరోహించారు బందిపోట్లు... ధూమస్తంభానికి ఆపోజిట్ దిశలో వాటిని పరుగులు తీయించారు.

చెట్ల తోపు వెనుక భాగంలో నుంచి స్మోక్ సిగ్నల్స్‌ని పంపటం మొదలు పెట్టిన వారిని నోటికి వచ్చిన ఘాటయిన పదాలతో ఇష్టం వచ్చినట్లు నిందిస్తూ తాను కూడా వారిని అనుసరించాడు షాడో.

చిట్టడివిలోకి దొరబడి రకరకాల మార్గాల్ని అనుసరించాడు బంధో. చీకటి పడిన తరువాత కూడా ప్రయాణాన్ని ఆపలేదు.

పది గంటలు దాటిన పదిహేను నిముషాలకు ఒక నీటి గుంట దగ్గిర ఆగి, అందర్నీ ఆగమని సైగ చేశాడు.

"ఇక్కడికి పది మైళ్ళ దూరంలో వుంది పీలూ పట్టణం. ఈసారి పట్టణం మీద పడదాం. పాలిమేరల్లో వుండే భవనాల్ని కొల్లగొట్టుకు వద్దాం..." తన వాహనం మీది నుంచి దిగుతూ ఎనౌన్స్ చేశాడు తమ డెస్టినేషనని.

గ్రామాల మీద పడి గోల చేస్తున్నారన్న ఉద్దేశ్యంతో పోలీసు బలగాలన్నీ పట్టణాల్ని వదిలి అతని కోసం పల్లెపట్టులకు తరలి

వస్తుంటే, అశ్వదారుల వెంట పట్టణాల మీద పడేందుకు సిద్ధం అవుతున్న ఆ బందిపోటు తెలివిని మెచ్చుకోకుండా వుండలేకపోయారు షాడో.

తన అశ్వాన్ని ఒక పాద దగ్గిర వదిలి, వీటి గుంటలోకి దిగాడు బంధో తన ముఖానికి పట్టిన ధూళిని వదిలించుకోవటానికి. అతనితో పాటు కదలబోయిన షాడోకి ఎందుకో వచ్చింది అనుమానం.

వెంటనే వెనక్కి తిరిగితే బంధో దృష్టిలో పడటం జరుగుతుందన్న భయంతో మెల్లి మెల్లిగా ప్రక్కగా జరిగాడతను. పాతిక అడుగుల దూరంలో వున్న ఒక ముళ్ళ పొదను సమీపించబోతుండగా - దద్దరిల్లి పోయింది ప్రదేశం తుపాకీ శబ్దాలతో.

చెట్లతోవ వెనుక భాగంలో నుంచి పైకి లేచిన స్మోక్ సిగ్నల్స్‌ని గమనించి బంధో చిట్టడివిలోకి పారిపోతాడని ముందుగానే ఊహించగలిగిన మిలటరీ అధికారుల ముందు చూపును మెచ్చుకుంటూ తల్ల క్రిందులుగా డైవ్ చేశారు షాడో ముళ్ళ పొద వెనుక భాగంలోకి.

"చంపండి.... అందర్నీ కాల్చి చంపండి" వినవచ్చింది ఖంగుమంటున్న మిలటరీ అధికారి కంఠం. చెవులు చిల్లులు పడే స్థాయికి చేరుకున్నాయి కాల్పుల శబ్దాలు.

పొదల చాటున వదిలిన తమ వాహనాల దగ్గిరికి పరిగెత్తబోయి రివ్వు రివ్వుమంటూ వస్తున్న రైఫిల్ బుల్లెట్లకు ఆహుతి అయిపోయారు పదిమంది బందిపోట్లు.

నిలుచున్న ప్రదేశంలోనే నేలకు కరచుకుపోయి తమ ఆయుధాలను అందుకోక ముందే హతమారి పోయారు మరో అరడజను మంది.

అంత వరకే చూశాడు షాడో.

బంధో పడిపోయేటంత వరకూ అక్కడే వుండి, ఆ దృశ్యాన్ని

కూడా చూసిన తరువాత అవతలకి పోవాలని అనిపించింది అతడికి.

చీకటి మాటున బందిపోట్ల దుమ్ము దులపటానికి రెడీ అయిన మిలటరీ వారికి తనెవరో తెలిపే అవకాశం లేదు.

ఒకవేళ తెలిసినా తన కోసం కాల్చుల్ని ఆపరు వాళ్ళు. అందరితోపాటు తన దుమ్ము కూడా దులిపి తీరతారు.

ముర్లపాద చాటునుంచి లేచి పీలూ పట్టణం వైపు పారిపోవటం ఒక్కటే ఆ సమయంలో తను చేయవలసిన పనిగా నిర్ణయించుకుంటూ పైకి లేచిన అతనికి రైఫిల్‌ని గురిపెట్టి ఎదురయ్యాడు ఒక మిలటరీ జవాన్.

లేచి నిలబడబోతున్న వాడు కాస్తా తిరిగి నేలను కరుచుకుపోయారు షాడో.

ధన్‌మని శబ్దం చేసింది ఆ జవాన్ చేతుల్లోని రైఫిల్.

నిప్పుల్ని వర్షిస్తూ షాడో తల మీది నుంచి పోయింది బుల్లెట్.

ఆలస్యం చేస్తే అనామకుడి మాదిరి అక్కడికక్కడే ప్రాణాలు వదిలి పెట్టాల్సి వస్తుందన్న భయంతో దుస్తుల్లో వున్న రివాల్వర్‌ని బయటికి లాగి చటుక్కున ట్రిగ్గర్‌ని ప్రెస్ చేశాడు షాడో.

మొదటి బుల్లెట్ గురి తప్పటంతో, కాస్తంత జాగ్రత్తగా ఎయిమ్ తీసుకోబోతున్నాడా సైనికుడు. కన్నుమూసి కన్ను తెరిచేటంతలో పోయి అతని కుడి భుజం మీద దిగబడింది రివాల్వర్ బుల్లెట్.

బాధగా అరిచి రైఫిల్‌ని వదిలేశాడతను. భుజాన్ని అదుముకుంటూ వెల్లకిలా పడిపోయాడు.

అతని శరీరం మీదినుంచి జంప్ చేసి పిక్కబలం చూపించాడు షాడో.

కనిపించిన కాలిబాటల్ని అనుసరించి, తూర్పుదిక్కు తెల్లబడే సమయానికి పీలూ పట్టణపు పొలిమేరల్ని చేరుకున్నాడు.

ఎంతోసేపు గాలించవలసిన అవసరం లేకుండానే పొలిమేరల్ని

అనుకుని నిర్మించబడ్డ ఇళ్ళమధ్య అతనికి అగుపించింది ఒక చౌకబారు లాడ్జీ.

నిద్రనిండిన కనులతో కుర్చీలో నుంచి లేచి, అసహ్యకరమైన వాసనలు వెదజల్లుతున్న స్టోర్ రూమ్ వంటి గది నొకదాన్ని అతనికి చూపించాడు రిసెప్షనిస్టుగా, వైట్‌వాచ్‌మన్‌గా, క్యాషియర్‌గా అన్ని పనులూ తానే చూసుకుంటున్న లాడ్జీ యజమాని.

ఎక్కడా ఆగకుండా పరిగెత్తుకు రావటంవల్ల అలిసిపోయిన అతని శరీరం మంచం మీద పడుకున్న మరుక్షణం నిద్రాదేవతకు వశమై పోయింది.

మధ్యాహ్నం పన్నెండు గంటల సమయంలో వచ్చింది మెలకువ.

"చాయ్ తెప్పించు భాయి. వేడి వేడి చాయ్ ఒకటి వెంటనే తెప్పించు." అంటూ కనులు తెరిచిన అతనికి ఎదురుగా బ్రహ్మరాక్షసుడి మాదిరిగా అగుపించాడు బందిపోటు బంధో.

చుట్టు ముట్టిన మిలటరీ చాళుకు తప్పించుకుని అతను అక్కడికి ఎలా రాగలిగాడో అర్థం కాలేదు షాడోకి.

బంధోని చూసి అమితంగా సంతోషిస్తున్నట్లు ముఖం పెట్టి ముందుకు అడుగు వేయబోతుండగా, మెరుపులా పైకి లేచింది బంధో చేయి.

కనులముందు బెక్కికలర్ నక్షత్రాలు ప్రత్యక్షం అయిన సెన్సేషన్ షాడోని ఆవరించుకున్నది. పెదవులు చీరుకుపోయి ఎర్రని రక్తం చుబుకంమీదికి జాలువారసాగింది.

ఉన్నట్టుండి ముందుకువంగి రైఫిల్ స్టాకుతో అతని తలమీద మోదాడు బంధోతో పాటు వచ్చిన కాఫియా.

ఫటమని శబ్దం చేస్తూ పగిలింది షాడో తల.

ఇనుక మూటను ఎత్తినట్లు ఎత్తి భుజం మీద వేసుకున్నాడు కాఫియా అతన్ని.

చేతులు నులుముకుంటూ నిలబడి వున్నాడు లాడ్జీ యజమాని.

"మేము ఇక్కడికి వచ్చినట్లు ఎవరికైనా చెప్పావంటే నీ అంతు చూస్తాను... ఖబడ్దార్..." కరుకు కంఠంతో బంధో హెచ్చరించేసరికి కన్నీళ్ళ పర్యంతమై, వంగి వంగి సలాంలు చేశాడు.

అతను చూస్తూవుండగానే లాడ్జి వెనుక భాగంలో నిలబెట్టివున్న ఒక జీప్‌లోకి షాడోని దొర్లించి అతని ప్రక్కనే కూర్చున్నాడు కాఫియా. స్టీరింగ్ తీసుకుని యాక్సిలేటరుని బలంగా అదిమాడు బంధో.

* * * * *

రెండుగంటలు గడిచిన తరువాత తెలివి వచ్చింది షాడోకి. పీలూ పట్టణం నుంచి ప్రత్యేకంగా వెలువడిన ఈవెనింగ్ ఎడిషన్ ఒకదానిని తెప్పించినట్లున్నాడు బంధో... చుట్ట కాలుస్తూ వింటున్నాడు అందులోని వార్తల్ని.

"పట్టుబడిన బంధో అనుచరుల మూలంగా దారి తెలుసుకుని అతని స్థావరం మీద దాడి చేశారు మిలటరీ కమాండోలు. అక్కడ వున్న మరో పాతికమంది బందిపోట్లను హతమార్చారు. బంధో అపహరించుకుపోయిన అనేకమంది స్త్రీలను రక్షించారు. అతను కొల్లగొట్టిన సొత్తు పెద్ద మొత్తంలో పట్టుబడినట్లు తెలుస్తోంది. బంధో మాత్రం తప్పించుకుపోవటం నిరాశను కలిగిస్తోంది..."

కాఫియా పహిల్వాన్ చదువుతున్నాడు ఆ వార్తల్ని - తనలాగా తీవ్రంగా గాయపడి, చావుచుట్టలా పడివున్న మిలటరీ కమాండో శవాన్ని కనిపించాడు షాడోకి.

తల దగ్గర్నించి పాదాల దాకా కత్తులతో చీరినట్లు కనిపిస్తోంది అతని శరీరం. చుట్టతో కాల్చినట్లు వాతలు కూడా వంటిమీద వున్నాయి.

బంధో పెట్టిన చిత్రహింసల్ని తట్టుకోలేక తమకు బంధో జాడలు ఎలా తెలిసాయో వివరంగా చెప్పి వుంటాడతను. కొండవాగులో నుంచి వచ్చే పీసల్ని, వాటిలోని మెస్సేజిల్ని అందుకునే దేవధరని గురించి ఎక్స్‌ప్లెయిన్ చేసి వుంటాడు.

అన్నెం వున్నెం ఎరుగని అమాయకురాలి మాదిరిగా నటించే మార్టినాకి బదులు తన మీదికి నెట్టబడి వుంటుంది ఆ నింద.

తనకు అపకారం చేసినవారిని వదిలిపెట్టే అలవాటు బంధోకి లేదు. తను తప్పించుకున్నట్లు గ్రహించి పగబట్టిన పాములా పీలూ పట్టణంలోకి వచ్చేశాడు.

పేపర్లోని వార్తలు వినటం పూర్తి అయింది కాబోలు, పట్టరాని కోపంతో పళ్ళు పటపటమని కొరుకుతూ షాడో దగ్గిరికి వచ్చారు బంధో.

కనుల్ని గట్టిగా మూసుకుని తనకింకా తెలివిరానట్లే నటించారు షాడో. అయినానేరే లేకపోయింది ఉపయోగం ...

"వద్దు వద్దని అంటున్న కాఫియా మాటల్ని వినకుండా నిమ్మ ప్రాణాలతో వుంచటంవల్ల సర్వనాశనమైపోయాను నేను. అందుకు తగిన శిక్షను నువ్వు అనుభవించి తీరాలి..." అంటూ ముళ్ళ కంపను ఊడ్చినట్టుగా ఊడ్చుకుపోయాడు దగ్గిర్లో వున్న కొన్ని పాదల దగ్గిరికి.

పాదల మధ్య వున్న ఎత్తయిన ప్రదేశంలో షాడో కాళ్ళ దగ్గిర చేతుల దగ్గిరా నాలుగు కొమ్మల్ని టెంట్ పెగ్స్ మాదిరి పాతించాడు బంధో... బలమైన త్రాళ్ళతో అతని అవయవాల్ని వాటికేసి బంధించారు.

దుస్తుల్లో నుంచి పాంటు బెల్టు మాదిరిగా కనిపించే పొడవాటి తోలుముక్క నొకదాన్ని బయటికి తీశాడు బంధో. జీప్‌లోనుంచి మంచినీటి కాన్ నొకదాన్ని తెప్పించి ఆ నీటితో తడిపాడు దాన్ని.

పూర్తిగా నానేసరికి వ్యాకోచం చెందింది ఆ తోలుముక్క. స్టిఫ్‌గా వుండకుండా ప్లాస్టిక్ బెల్టు మాదిరి మెత్తగా వంగటం మొదలు పెట్టింది.

షాడో తల దగ్గిర కూర్చుని స్వహస్తాలతో అతని తలకు చుట్టారు బంధో ఆ తోలు బెల్టును. టైట్‌గా వున్నదీ లేనిది చూసి, బలమైన ముడివేశాడు.

జీప్ దగ్గిరికి పోయి, అచేతనంగా పడివున్న మిలటరీ కమాండోని అక్కడికి తీసుకువచ్చాడు కాఫియా పహిల్వాన్. పాడుగాటి కత్తిని బంధోకి అందించాడు.

దెబ్బ మీద దెబ్బగా నాలుగు దెబ్బలు వేశాడు బంధో... ఎదోసారి అతని తలను శరీరం నుంచి వేరుచేసి నిటారుగా నిలబడ్డాడు.

ప్రాణాలు కోల్పోయిన మిలటరీ కమాండో శరీరాన్ని చూడటం కష్టమై కనుల్ని గట్టిగా మూసుకున్నాడు షాడో. తిరిగి కనులు తెరిచేసరికి ఆ ప్రదేశాన్ని వదిలిపెట్టారు బంధో, కాఫియా పహిల్వాన్లు.

* * * * *

సూర్యుడు ఇంకో గంటకు అస్తమిస్తాడనగా కాళ్ళు, చేతుల్ని కదిలించి చూసుకున్నాడు షాడో. అంగుళంలో పదిహేనోవంతు కూడా కదలలేదవి.

చికటపడిన పది నిముషాల తరువాత అతని దృష్టి పథంలోకి వచ్చింది అరంగుళం పొడవున వున్న ఎర్రటి చీమ ఒకటి.

ఒక్కటి కాదు ... వరుసల్లో వచ్చేస్తున్నాయి ఆటువంటివి ... బంధో కత్తి దెబ్బలకు ప్రాణాలు కోల్పోయిన మిలటరీ కమాండో శరీరంమీద పది ఆబగా ఆరగించటం మొదలెడుతున్నాయి.

రక్తపు వాసన తగిలితే చాలు గుట్టలు గుట్టలుగా వచ్చిపడే ప్రమాదకరమైన చీమలు అవి ... ఫయాజీ గుట్టల్లో తరుచుగా ఎదురయ్యే మాంసాహారులు.

కమాండో శరీరాన్ని ఖతమ్ చేసిన తరువాత తన కేసి చూస్తాయి ... ప్రాణాలతో వుండగానే కొంచెం కొంచెంగా కొరుక్కుతింటాయి ...

తను బంధవిముక్తుడయ్యేటంత వరకూ అవి కమాంతో శరీరంమీదే కాన్సన్‌ట్రేట్ చేయాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, కాళ్ళు చేతుల్ని వదిలించుకునే ప్రయత్నాల్ని మరింత ముమ్మరం చేశాడు షాడో.

రాత్రి పది గంటల పది నిముషాలకు అతని పాట్ట మీదికి వచ్చి, మెల్లిగా కొరికింది ఒక చీమ...

విగ్గరగా అరవాలనే కోరికను బలవంతంగా అదుముకుంటూ నీటి నుంచి బయటికి వచ్చిన చేప మాదిరి నడుమును కదిలించాడు షాడో.

పొట్ట మీది చీమ పారిపోలేదు సరికదా, ఆ కదలికల్ని గమనించి అటుగా వచ్చేకాయి మరికొన్ని చీమలు.

పదునైన నూదులు చర్మంలోకి దింపబడుతున్నట్లు బాధ మొదలయ్యేసరికి, నోటిని తెరిచి చుట్టుపట్ల వున్న పాదలు దద్దరిల్లిపోయేలా అరిచాడు షాడో ...

చీకటి వేళల్లో ఆ చుట్టుపట్ల నరమానవులెవరూ సంచరించరని అతనికి తెలుసు. అరిచి అరిచి గొంతు నెప్పిపుట్టటం తప్ప, ఏ విధమైన ఉపయోగం వుండదని కూడా తెలుసు.

అయినా సరే తన అరుపుల్ని విని ఎవరో ఒకరు అటుగా వస్తారని ఆశించటంలో తప్పేముంది??

పన్నెండు గంటలు దాటుతున్న సమయంలో వున్నట్లుండి అతని మీదుగా పీచింది చల్లటి గాలి తెర ఒకటి.

చెమటలు పట్టి జిడ్డుతున్న శరీరానికి తగిలి, ఎంతో కొంత రిలీఫ్ కనిపించాల్సిందిపోయి, సన్నగా హెడేక్ ప్రారంభం అయ్యేసరికి ఝల్లుమన్నాయి షాడో గుండెలు.

మొట్టమొదటిసారిగా తన తలకు బంధ చుట్టిన తాలుపట్టిని గురించి ఆలోచించటం ప్రారంభించాడతను.

నీళ్ళల్లో తడపటంవల్ల వ్యాకోచం చెందింది అది ...

చల్లటిగాలి కాన్‌స్టంట్‌గా తగిలినా, ఎండపొడకు తడి ఆరిపోయినా, తిరిగి యథాప్రకారం సంకోచిస్తుంది.

ఇనుపపట్టీ మాదిరి తలను ప్రెస్ చేసి భరించలేని శిరోవేదనను క్రియేట్ చేస్తుంది.

చీకటి సమయంలోనే తన నత్తా ఎలాంటిదో చూపించటం మొదలుపెట్టిన ఆ సాధనం తెల్లవారిన తరువాత రెచ్చిపోకుండా వుంటుందా??

వేగంగా కొట్టుకుంటున్న గుండెల్ని చిక్కబట్టుకుని, గట్టిగా అరిచే కార్యక్రమాన్ని ప్రెషగా ప్రారంభించబోయిన షాడో కర్ణేంద్రియాలకు సోకింది, అరగంట తరువాత - ఎవరో అటుగా వస్తున్న సవ్వడి.

గుర్తుకువచ్చిన దేవతలనందర్నీ తలుచుకుని, కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ "రక్షించండి ... రక్షించండి" అని పిలిచాడతను.

పది సెకండ్ల తరువాత అతని ముందు ప్రత్యక్షం అయ్యాయి రెండు ఆకారాలు.

"ఎటువంటి పరిస్థితుల్లోనయినా గుండె దిటవును కోల్పోకుండా అప్పగించబడిన పనిని అతిచక్కగా పూర్తిచేసే ది గ్రేట్ సీక్రెట్ ఏజెంట్ షాడో ఎందుకిలా ఆర్తనాదాలు చేస్తున్నారు??'

దగ్గరికి వచ్చి ముఖంలోకి చూస్తూ అడిగింది ఒక ఆకారం.

కనులు చిట్లించుకు చూసి కరెంట్ షాక్ కొట్టినట్లు అదిరిపడ్డాడు షాడో.

దేవదర!

స్పెషల్ భ్రాంచి తరపున బంధీ ఖాదల్ని తెలుసుకోవటానికి వచ్చిన దేవధర!!

రెండో ఆకారం ఎవరో చూడవల్సిన అవసరం లేకపోయింది.

"పేపర్లో మెస్సేజీలు పెట్టి పంపించటం నిజంగా గొప్ప ఆలోచన ... వా కట్టు విప్పు మార్గివా నీతో కరచాలనం చేసి

మెచ్చుకుంటాను..." నిష్కల్మషంగా అన్నాడు షాడో.

కట్లు విప్పటానికి కదిలినట్లు కదిలి, వెడీ వెడీ మని అతని చెంపలమీద కొట్టింది మార్టినా. పిడికిలి బిగించి గుండెలమీద పొడిచింది.

"నరరూప రాక్షసుల వంటి ఆ దుర్మార్గుల మధ్య నఖ్తరిగా నిలబడి పడరాని బాధలు పడుతుంటే - నేనెవరినో తెలుసుకుని కూడా తెలియనట్లు నటించిన నీకు సరయిన శిక్ష పడింది. బాధను భరించలేక నువ్వు గిలగిలా కొట్టుకుపోతుంటే చూడాలని వుంది" అంటూ క్రింద వున్న చీమల్ని రెండింటిని తీసి అతని గుండెల మీద పెట్టింది.

పళ్ళ బిగువున బాధను భరిస్తూ దేవధర్ ముఖంలోకి చూశాడు షాడో.

మార్టినాను వారించే ప్రయత్నం చేయలేదతను. నడుము మీద చేయి వేసుకుని చిద్విలాసంగా నవ్వాడు.

"బాల్ఖన్‌మియా దగ్గర వుండగా నన్ను పోలీసులకు పట్టించింది నువ్వే.." వున్నట్టుండి అన్నాడు షాడో.

"యు ఆర్ కరెక్ట్ మై ఫ్రెండ్ ... నీకు ఎదురుపడి నీతో సహకరించి ఈ ఎస్పైనేజ్‌మెంట్‌ని పూర్తి చేయాల్సిన ఖర్మ నాకు పట్టలేదు. పోలీసులకు నీ గురించి చెప్పడం వల్ల, వారి దృష్టిలో మంచివాడిని అయ్యాను నేను. అమ్మీదాదా ద్వారా బంధోస్థావరం ఎక్కడ వుందో నువ్వు తెలుసుకుంటావని నాకు తెలుసు. నిన్ను అనుసరించి వచ్చాను. మా మార్టినా పంపిన నీసాల్ని బేజక్కించుకున్నాను"

"బందో ఇంకా పట్టు బడలేదనే సంగతిని మరిచి పోయావా?" ఆశ్చర్యంగా అడిగాడు షాడో.

"బంధో ఛాప్టర్ క్లోజ్ అవటానికి ఎంతో వ్యవధి పట్టదు. ప్రాణాలతో మిగిలిన కొద్ది మంది అనుచరుల్ని వెంట పెట్టుకుని అతను పీలూ పట్టణంలోనే ఎక్కడో తలదాచుకున్నాడు. పట్టణాన్ని

కవర్ చేసి రేపు ఉదయం గాలింపు చర్యల్ని చేపడతారు మిలటరీ కమాండోలు... బంధో పట్టుబడిన వార్తను వినే అదృష్టం మాత్రం నీకు లేదు."

విపరీతమైన ఆత్మవిశ్వాసంతో అతను అంటున్న మాటల్ని వినే సరికి చాచి పెట్టి అతని చెంపమీద కొట్టాలనే కోరిక వెంటనే కలిగింది షాడోకి.

తలదాచుకునే అవసరమే తటస్థిస్తే పీలూ పట్టణంలో కాదు బంధో దాక్కునేది. అలిబందర్ పోతాడు.. అక్కడ కజూరీఖాన్ దగ్గర మకాం వేస్తాడు.. అతి తెలివిని ప్రదర్శిస్తూ ఆ విషయాన్ని మరచి పోయాడు దేవధర్...

తన ప్రాణాలు పోయినా సరే బంధో మాత్రం తప్పించుకుపోకూడదనే ఉద్దేశ్యంతో ఆ విషయాన్ని వారికి గుర్తు చేసేందుకు ప్రయత్నించాడు షాడో.

తాము ఆడిన నాటకం అర్థమయ్యే సరికి ఆవేశాన్ని పట్టలేక అతను తమను నిందించడం కోసం నోరు తెరుస్తున్నాడనుకున్నది మార్టినా... ఎడాపెడా రెండు దెబ్బలు వేసింది తల మీద. కాఫియా కొట్టిన దెబ్బలు తిరిగి ఓపెన్ అయ్యేసరికి స్పృహను కోల్పోయాడు షాడో. కన్ను తెరిచేసరికి ఆ చుట్టు పట్ల లేకుండా మాయం అయ్యారు దేవధర్, మార్టినా.

* * * * *

తూర్పుదిక్కున సూర్యుడు ఉదయించిన క్షణం నుంచే తదిని పూర్తిగా కోల్పోయి స్టిఫ్‌గా తయారవడం మొదలుపెట్టింది షాడో తలచుట్టూ చుట్టబడిన లెదర్ బెల్ట్.

తల పగిలి పోతున్నట్లు అనుభూతిని పొందుతూ గావు కేకలు పెట్టాడతను.

అచేతలగా వున్న కమాండో శరీరాన్ని ఆరగించడం పూర్తి చేసి అతని మీద తమ దృష్టిని కేంద్రీకరించాయి చీమలు ...

అగ్ని గుండంలో నిలబడినసెన్సేషన్ కలిగింది షాడోకి. అదే

బలవంతంగా అదుముకుని, అటునుంచి అటే పిక్కబలం చూపించాడు షాడో.

జరిగిందేమిటో తెలిస్తే, తండ్రి పెద్ద అగ్గిరాముడైపోయి ఆ పిల్లను చిత్రహింసలు పెడతాడనే మాట కలవరపరుస్తూనే వుంది అతని అంతరంగాన్ని...

అయినా చేయగలిగింది ఏముంది??

* * * * *

"నెంబర్ వన్ నాటు సారాకుతో తయారు చేయబడిన చుట్టలున్నాయి. కావాలా సార్?" చేతిలో వున్న ఉడెన్ ట్రేని జాగ్రత్తగా క్రింద పెడుతూ వినయాతి వినయంగా అడిగాడు షాడో.

ఆలీబందర్ పట్టణానికి ఉత్తరదిశలో వుంటుంది చిన్న బంగ్లా ఒకటి. ఆ బంగ్లా ముఖద్వారం ముందు నిలబడి అతని వంక అసహ్యంగా చూశాడు కజూరీఖాన్.

ఆదవి పాదల్లో తిరిగే ఎర్ర చీమలు కొరకటం వల్ల దారుణమైన చర్మ వ్యాధితో బాధపడుతున్నట్టు తయారైవుంది షాడో శరీరం. చూసే వారికి వళ్లు జలదరించేటట్లు కనిపిస్తోంది.

ఆలీబందర్ పట్టణంలోని సెకండ్ హాండ్ మార్కెట్‌లో పర్చేజ్ చేసిన పాంటు షర్టు నవైన సైజులు కాకపోవడం వల్ల మరింత వికృతంగా కనిపిస్తున్నాడతను.

"రెండు రోజుల నుంచీ ఒక్క చుట్టను కూడా అమ్మలేక పోయాను. ఇప్పుడు మీరు కూడా కాదని అంటే ఆకలితో చచ్చిపోతాను. దయ చూపించండి సార్" దీనాతి దీనంగా అన్నాడు షాడో.

"అవతలికి పొమ్మని చెబుతుంటే అర్థం కావటం లేదా నీకు" కోపంగా అంటూ ముందుకు వచ్చాడు కజూరీఖాన్.

ట్రే క్రింద జాగ్రత్తగా పెట్టి పట్టుకున్న మూడెడు పొడుగు

ఐరన్ రాడ్‌ని చర్రున బయటికి లాగాడు షాడో. ఎగిరి ముందుకు దూకి, బలంగా కొట్టాడు అతని తల మీద.

"బాప్‌రే బాప్" అని అరుస్తూ వెల్లకిలా పడిపోయాడు కజూరీఖాన్.

అతని శరీరం మీది నుంచి అవతలికి జంప్‌చేసి బాణంలా బంగ్లాలోకి పరుగుతీశాడు షాడో.

మధ్య గదిలో మంచం మీద కనిపించాడతనికి బంధో. ప్రక్కనే వున్న కాఫియాతో మాట్లాడుతూ అరక్షణం ఆలస్యంగా గమనించాడు ముంచుకు వచ్చిన ప్రమాదాన్ని.

పెద్దపులిలా పోయి మంచం మీదికి జంప్ చేశాడు షాడో... కాఫియా తలపగిలిపోయేటట్లు తన్ని అదే వూపులో బంధోమీద కలబడ్డాడు.

తలగడలక్రింద దాచిన రివాల్వర్‌ని బయటికి లాగేందుకు ప్రయత్నించాడు బంధో..

చేయి విరిగి పోయేటట్లు కొట్టాడు షాడో... ఐరన్ పైప్‌తో ముఖం మీద పొడిచి మంచాన్ని తలక్రిందు చేశాడు.

అవతలికి దొర్లిన కాఫియా భుజాల మీదికి పడిపోయాడు బంధో... అతన్ని, కాఫియాని కలిసి ఎడాపెడా కొడుతూ, వున్నట్టుండి అందర్ హాండ్ త్రోతో ఐరన్ పైప్‌ని ఆ గది ద్వారం కేసి విసిరాడు షాడో.

గింగిరాలు తిరుగుతూ పోయి అప్పుడే అక్కడికి వచ్చిన కజూరీఖాన్ అనుచరుల్లో ఒకతనికి తగిలింది.

వెర్రిగా అరిచి ప్రక్కకు పడి పోయాడతను.. తనతో పాటు వచ్చిన రెండో అనుచరుడి పాదాలకు అర్ఘం పట్టాడు.

రెండు అంగల్లో వారిద్దరిని సమీపించి పాదాలతో మట్టగించేశాడు షాడో.. వెనుతిరిగి మళ్ళీ బంధో దగ్గరికి వచ్చాడు.

ఐరన్‌పైప్ దెబ్బకు షేపులు మారిపోయాయి... రక్తసిక్తమైన తలను చేతులతో అదుముకుంటూ లేచి కూర్చోబోయాడు కాఫియా...

పిడికిళ్ళు లిగించి మరో రెండు దెబ్బలు వేశాడు షాదో. తల్లక్రిందులైన మంచాన్ని సరిచేసి, దానికి అల్లి వున్న నులకతాడుతో వారిద్దరి కరచరణాలను గట్టిగా బంధించాడు. కజూరీఖాన్‌కీ, అతని అనుచరులకీ అదేగతి పట్టించి ఆ బంగ్లాకి నాలుగు ఫర్లాంగుల దూరంలో వున్న ఒక పబ్లిక్ ఫోన్ దగ్గరికి పోయారు.

* * * * *

"గుర్తు తెలియని వ్యక్తి అందించిన సమాచారం వల్ల పట్టుబడిపోయాడు బందిపోటు బంధో... అలీబందర్ పట్టణాన్ని స్వాధీనం చేసుకుని అతనికి సహాయ పడుతున్న కజూరీఖాన్ అనే రౌడీ కూడా బందించబడ్డారు..."

సాయంత్రం నాలుగు గంటలకల్లా వీధుల్లోకి వచ్చేసిన వార్తా పత్రిక నొకదాన్ని పర్చేజ్ చేసి, మెల్లిగా పటాన్ రైల్వే బ్రిడ్జి వైపు బయలుదేరాడు షాదో.

బంధోని పోలీసులకు అప్పగించడంతో పనిపూర్తి అయిపోయింది తన ఎన్‌గేజ్‌మెంట్. వచ్చిన దారినే ఇంటికి పోవడం ఒక్కటే మిగిలి వుంది.

బంధోతో కలిసి పూర్తిగా మిలటరీ కమాండోలు దాడి చేసినప్పుడు ఆ గదవిరలో ఎక్కడో జారి పోయాయి అంతకు ముందు బంధో తనకు బహూకరించిన నోట్ల కట్టలు... తన దగ్గర మిగిలిన డబ్బు కాస్తా నాటు సారాకు చుట్టల్ని కొనటానికి, సెకండ్ హాండ్ దుస్తులు పర్చేజ్ చేయడానికి ఖర్చు అయిపోయింది.

చేతిలో పైసా లేకుండా సరిహద్దులు దాటటం చాలా కష్టం. రైల్వే బ్రిడ్జి దగ్గర దాచి పెట్టిన సొత్తు వెలికి తీసుకోవడం

కంటే మరో మార్గం లేదు.

తనను గమనిస్తున్నవారు రైల్వే బ్రిడ్జి సమీపంలో ఎవరూ లేరని నిశ్చయ పరచుకుని, మెల్లిగా ముందుకు అడుగు వేసిన షాదో ఎదుట హఠాత్తుగా ప్రత్యక్షమయ్యాడు తండా పెద్ద.

"నా కూతుర్ని వీమార్చి, నా కళ్ళలో దుమ్ముకొడితే వూరుకుంటానా? నీ అంతు చూస్తాను" అంటూ గొంతెత్తి బిగ్గరగా అరిచాడు.

"దొంగ... దొంగ..... రండి.... రండి....."

అదిరిపడి వెనుతిరిగాడు షాదో... అలనాటి ప్రకారం అర్జంటుగా పిక్కబలం చూపించాడు.

: అయిపోయింది :